# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Twenty Eight Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 21st July, 1972.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS

### MILK SOCIETIES IN THE TELANGANA REGION

346—

*12 6 Q.—Sri M. Narayana Reddy (Bodhan):—Will the hon Minister for Agriculture be pleased to state:

(a) the total number of Milk Societies registered so far in various districts of Telangana region and the nature of facilities afforded to these societies by the Government and other Financial Institutions; and

(b) the difference in the procedure adopted in this behalf between Andhra and Telangana Regions in the matter of registration of Milk Societies, if any?

The Minister for Agriculture (Sri K. Venkataratnam):—(a) 403 Societies were registered till 26-6-72. The nature of facilities afforded are as follows:

1. Procurement of milk on behalf of Government Milk Supply Schemes.
2. Payment of extra price of 0.04 paise per litre towards managerial and milk testing expenses.
3. Where Government staff is provided for testing, and chemicals are supplied free of cost, payment of extra price of 0 01 paisa per litre.
4. Loans towards purchase of milch animals by the Commercial Banks and Co-operative Banks to the members of the Societies.

(b) There is no difference.

శ్రీ కె. వెంకటరత్నం :—ఎ. 26-6-1972 వరకు 403 సంఘములు నమోదు చేయబడినవి. వాటికి ఈ క్రింది సదుపాయములు ఇవ్వబడినవి:

1. ప్రభుత్వం తరఫున పాల సేకరణకు ఖర్చుల క్రింద లీటరుకు 4 పైసలు అధికంగా ఇచ్చుట.

2. ప్రభుత్వ సిబ్బంది ఉన్నచోట్ల రసాయనిక ద్రవ్యములు పాల పరీక్ష ఉచితముగా చేయుట.

3. అదనంగా ఒక పైసా సొసైటీకి ఇచ్చుట.

4. పాడి పశువుల కొనుగోలుకు సహకార బ్యాంకుల నుండి సభ్యులకు అప్పులు లభించుట.

బి. ఎటువంటి బేధము కూడా లేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ఈ సొసైటీలు ఉన్న గ్రామాలలో వ్యక్తిగతంగా సరఫరా చేసే పాలను కూడా కాంపిటీషన్ పెట్టడను వల్ల సొసైటీలకు నష్టము వస్తున్నదని ఏమైనా రిప్రజెంటేషన్ వచ్చిందా? సొసైటీస్ ఉన్న గ్రామాలలో వ్యక్తిగతంగా మీ డిపార్టుమెంటుని పెట్టి ఎన్ని సొసైటీలలో కలెక్షన్ చేయిస్తున్నారు.

శ్రీ కె. వెంకటరత్నం :—సొసైటీ ఉన్న గ్రామాలలో వ్యక్తిగతంగా మేము తీసుకోవడంలేదు. సొసైటీ ద్వారా వస్తేనే ఆ పాలు తీసుకుంటున్నాము. వ్యక్తులు ఎవరివీ తీసుకోవడంలేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—భువనగిరి తాలూకాలో దాదాపు 12 సొసైటీలు ఉన్నా గ్రామాలలో అక్కడ మీ డిపార్టుమెంటు ద్వారా తీసుకుంటున్నారని రిప్రజెంటేషన్ వచ్చింది ఇప్పటికి తీసుకుంటున్నారు. ఈ ఇన్‌ఫర్మేషన్ మీకు చెబుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :—అది నాకు తెలియదు. గౌ. సభ్యులు చెప్పినది విచారణ చేసి ఏదైనా సొసైటీ ఉండగా వ్యక్తుల నుంచి పాలు తీసుకోరు. సొసైటీ ద్వారా రావలసిందే. ఆ సొసైటీకి ఇచ్చే కమీషన్ మేము ఇవ్వవలసిందే.

శ్రీ డి. వెంకటేశం (కుప్పము) :—సొసైటీ రిజిస్ట్రేషన్ కో ఆపరేటివ్ సొసైటీలో చేయాలి అన్నా రిజిస్ట్రార్స్ డయిరీ ఆఫీసర్స్ పర్మిషన్ తీసుకోవాలి అంటున్నారు. డయిరీ ఆఫీసర్ పర్మిషను యివ్వనందున కొన్ని సొసైటీస్ రిజిస్టరు కాలేదు. ఇది వాస్తవమేనా?

శ్రీ కె. వెంకటరత్నం :—పాల సొసైటీకి సంబంధించిన వ్యవహారాలు, రిజిస్ట్రారు పూర్తిగా మిల్క్ కమీషనర్ కి అప్పజెప్పారు. ఈ అధికారము లోగడ రిజిస్ట్రారుకి ఉండేది. మొత్తంమీద పాల కమీషనర్ కి ఉంది ఈ అధికారము. అలా చేయాలి. చేస్తున్నారు.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఈ పాలు ఇప్పుడు సరిపోవడంలేదు కదా? అందుచేత వ్యక్తుల నుంచి తీసుకోవడానికి అభ్యంతరం ఎందుకు వచ్చింది.?

శ్రీ కె. వెంకటరత్నం :—పాలు కావలసివచ్చినా, సొసైటీగా ఉండి ఆ సొసైటీలో ఆయన పోగుడం వల్ల నష్టంలేదు. సొసైటీ ద్వారా రావాలిగాని వ్యక్తిగతంగా తీసుకుంటే బాగుండదు. అసలు సొసైటీలు పెట్టింది ఆ సొసైటీకి కొంత సక్రమమైన పద్ధతి జరుగుతుందని. పాడి పశువులు కొనుక్కోవడానికి కూడా సొసైటీకే అవకాశం ఉంది.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):— ఈ సొసైటీలలో పాలు ఫాటు పర్సంటేజి చూడకుండానే మామూలు ప్రోసెస్ జరుగుతున్నది. అది మీ దృష్టికి వచ్చిందా? అలా మీ దృష్టికి వస్తే ఏమైనా చర్య తీసుకుంటారా?

శ్రీ కె. వెంకటరత్నం :—అటువంటిది ఏదీలేదు. అటువంటిది ఏమైనా ఒక్కటి ఉంటే ఇవ్వండి. దానిమీద చర్య తీసుకుంటాను.

శ్రీ డి. వెంకటేశం :—పాడి పశువులు కొనుక్కోడానికి బ్యాంకులు అప్పు ఇస్తున్నాయిగాని మరం ఇవ్వడం లేదు అన్నారు. ఈ బ్యాంకుల అప్పు సరిగా ముట్టడం లేదు. ఈ సొసైటీ రిజిస్ట్రేషను చేసినవారిని ప్రభుత్వం తరఫున పూర్తి డబ్బు ఇచ్చే అవకాశం కల్పించడానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ కె. వెంకటరత్నం :—బ్యాంకు ఇచ్చినా ఎవరు ఇచ్చినా రైతులకు కావలసింది అదే. 23 లక్షల రూపాయలు హైదరాబాదుకి మిల్క్ కమిషనర్ ఋణాలు మంజూరు చేశారు. అట్లాగే కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు కూడ 20 లక్షలు పైచిల్లు ఇచ్చారు.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :—ఈ సొసైటీస్ రిజిస్ట్రేషన్‌కి పూర్వం రిజిస్ట్రారుకి అధికారం ఉండేది. ఇప్పుడు మిల్క్ కమిషనర్‌కి ఇచ్చారు. ఫలానా ఏరియాలోనే చేయాలి అని మీరు ఏమైనా మిల్క్ కమిషనర్ గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా? ఇస్తే అవి ఏమిటి?

శ్రీ కె. వెంకటరత్నం :—తెలంగాణా ఏరియాలో లోగడ ఉన్న అక్ట్ ప్రకారంగా ఇస్తున్నారు. ఆంధ్ర ఏరియాలో క్రొత్తగా ఒక బైలా పెట్టారు. గ్రామంలో తగాదాలు లేకుండా కలిసిమెలిసి ఉన్నప్పుడు బలహీన వర్గాలు కూడా కలిసి వస్తారనే ఉద్దేశంతో అందరికి కలిపి ఆ సొసైటీ వేరే పెట్టాము. ఏమైనప్పటికీ పర్మిషన్ లేకుండా గ్రామంలో మేము పెట్టుకుంటాము అంటే తగాదాలు పడే ఇబ్బంది కలుగుతుంది. నష్టం ఎక్కువ వస్తుంది ఆ కారణం చేత అంతా ఇష్ట ప్రకారంగానే జరుగుచున్నది.

## SCHEME TO WARN ABOUT FLOODS ETC.

317 –

*1411 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy (Gudur) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Andhra Pradesh Agriculture University had prepared a scheme to warn the agriculturists, in advance, about floods cyclones, pests and insects ;

(b) the estimated amount of expenditure for implementing the said scheme;

(c) whether the Central Government has given any financial aid for implementing the said scheme;

(d) whether special staff will be appointed to conduct survey about insects and pests and also to collect metreological data, at various places; and

(e) the places at which the centres will be located in the State?

Sri K. Venkataratnam :—(a) to (e): The scheme is still under consideration of the Andhra Pradesh Agricultural University.

(ఎ) (బి) (సి) (డి) (ఇ) ఈ పథకము యింకనూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయమువారి ఆలోచనలో వున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆలోచించడం ఎప్పటికి పూర్తవుతుందో వారే చెప్పడం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటరత్నం :— ఇప్పటికి అనుకోవడం అయినంత పంచవర్ష ప్రణాళికలో ఏమైనా వస్తుందేమోనని, ఆ విశ్వవిద్యాలయాధికారులు చెబుతున్నారు. వస్తుందనిమాత్రం మనం ఆశించాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వివరాలు తెలియజేయగలరా ?

శ్రీ కె. వెంకటరత్నం :— వివరాలు ఏమీ లేవు.

శ్రీ డి. వెంకటేశం :— స్కీము ఆలోచనలో ఉన్నది అన్నారు. స్కీము ఎలాంటిది అంటే తెలియదు అంటున్నారు. ఏమి ఆలోచిస్తున్నారు మన ప్రభుత్వం పెస్టులుగురించిగాని, వరదలు, తుఫానులు గురించిగాని ఎటువంటి ప్రతిపాదనలు చేయాలి అనుకున్నారు. టెక్నికల్ అసిస్టెన్స్ ఏమైనా తీసుకున్నారా ? ప్రతిపాదనలు ఏమిటి ?

శ్రీ కె. వెంకటరత్నం :— ఇది వ్యవసాయదారులకు సంబంధించి వరదలు తుఫానులు, క్రిమికీటకాదులు తెగుళ్లు వగైరా వాటినిగూర్చి అది వ్యవసాయ విశ్వవిద్యాలయమువారి ఆలోచనలో ఉన్నది. దానికి సంబంధించిన వివరాలు యింకా ఏమీ తేలలేదు. ఒక నిర్ణీతదశకు అవి రానప్పుడు వస్తుందా ఇదమిత్థమని చెప్పడానికి వీలులేదు. వచ్చే పంచవర్ష ప్రణాళికలో వస్తుందని ఆశమాత్రం ఉన్నది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :— ఉన్నది ఏమిటి అంటే — "whether the Andhra Pradesh Agricultural University had prepared a scheme to warn the agriculturists in advance about floods, cyclones, pests and insects" అని. దానికి కోట్ల రూపాయలు అయ్యేది లేదు. వరదలు ఎప్పుడు వస్తున్నాయి గాలివాన ఎప్పుడు వస్తుందని రైతులకు హెచ్చరిక చేసే విషయంలో దీనికి ఎంతో టైము తీసుకోవలసిన అవసరం ఏమి ఉందండి ?

శ్రీ కె. వెంకటరత్నం :— ఆలోచనలో ఉందని వారు చెబుతున్నారు. ఖర్చు ఎంత అవుతుందా అన్నది పాయింటు కాదు. ఆ స్కీము వివరాలు అంతా ఆలోచించాలి.

శ్రీ సి. వి. కె రావు :—ఆలోచనలు పూర్తి అయ్యేవరకు వరదలు, తుఫానులు అపడం, క్రిమి కీటకాదులు రాకుండా చేయడం చేయమని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :—అదీ ఆలోచించాలి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఈ వరదలు, తుఫానులు గురించి ఇప్పటికి కొంత రైతులకు హెచ్చరిక అని పేపరులో యిస్తున్నారు అనుకోండి. సైంటిఫిక్‌గా పాసిబిలిటీ ఉంది. ఈ పెస్ట్స్ ఇన్‌సెక్ట్సుకికూడా ముందుగా హెచ్చరిక చేసేవి సైంటిఫిక్‌గా ఏమైనా ఉన్నవా? అవి మంత్రిగారికి ఏమైనా తెలుసునా?

(జవాబు లేదు)

శ్రీ వి. సత్యనారాయణ :—ఈ క్రిమి కీటకాలను కంట్రోలు చేయడం కోసం మనకి ఇక్కడ ఒక కేంద్రం ఉన్నది. వారు రిసెర్చి చేస్తున్నారు. చాలా ఎక్స్‌పర్ట్సుకూడా ఉన్నారు వాళ్లకి గ్రాంట్స్ అవీ యిచ్చి అవకాశం ఇస్తే త్వరగా కంట్రోలు చేయడానికి ఉపయోగపడుతుందికదా. ఆవిషయంలో యూనివర్సిటీ ఆమోదించక పూర్వమే మన చేతిలోని డిపార్టుమెంటుద్వారా ఈ పని ఎందుకు చేయించకూడదు?

శ్రీ కె. వెంకటరత్నం :—హైదరాబాదులో గవర్నమెంటు తరఫున ఒకటి ఉన్నది. అదేనని నేను అనుకుంటున్నాను. వారు ఎట్లాగు చేస్తూనేవున్నారు. అది జరుగుతూనేవుంది. ఇక అంతకన్నా అవసరంగా ముందు రాబోయేవాటికి ఏమైనా ఈ అగ్రికల్చరల్ యూనివర్శిటీవారు చెబుతారు అనే భావంతో చేశాము.

### Unemployed Veterinary Graduates in the State

318—

* 1149 Q.—Sri Nallapareddi Sreenivasulu Reddi :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) how many veterinary graduates are unemployed in the State of Andhra Pradesh ;

(b) what steps the Government propose to take to provide them employment ; and

(c) whether there is any proposal to supply them milch cattle on loan basis to eke out their livelihood ?

Sri K. Venkataram :—(a) There are 135 unemployed Veterinary Graduates in the State of Andhra Pradesh.

(b) A scheme for cattle development under Operation Flood scheme in Krishna and Guntur Districts is being contemplated during this year to create employment potential for the unemployed Veterinary Graduates to the extent possible.

(c) No, Sir.

ఎ. ఆంధ్రప్రదేశ్‌లో 135 మంది నిరుద్యోగులుగా పశువైద్యశాస్త్ర పట్టభద్రులు ఉన్నారు.

బి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆపరేషన్ ఫ్లడ్ అనే పథకం క్రింద పశువృద్ధి చేయు పథకం ఒకటి యీ సంవత్సరం ఆలోచనలో ఉంది. ఆ స్కీములో సాశ్వతమైనంతవరకు నిరుద్యోగులైన పశువుల వైద్యులకు ఉపాధి కల్పించడానికి ఉద్దేశించబడింది.

సి. లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎప్పుడూ మంత్రిగారు చెప్పినా కృష్ణా జిల్లా తప్ప యింకొకటి యేదీ చెప్పరు. ఆ స్కీము కృష్ణా జిల్లాలోనే యెందుకు పెడుతున్నారు ?

శ్రీ కె. వెంకటరత్నం :— కృష్ణాజిల్లా అని యేదో పట్టుకు పీకుస్తున్నట్లు ఉంది గౌరవసభ్యులకు. అది యేమి కాదు. యూనిసెఫ్ వారు ఆంధ్ర ప్రాంతంలో పెట్టాలని యెక్కడ ఉన్నా ప్రజలందరికీ పాలు యివ్వాలనే ఉద్దేశ్యంతో యూనిసెఫ్ వారు యిక్కడకు వచ్చి కొన్నికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మనకు అప్పజెప్పి వెళ్లారు. దానికి యిప్పుడైనా కార్పొరేషన్ ఫ్లడ్ అనే పేరుతో కృష్ణా, గుంటూరు, గోదావరి యీ మూడు జిల్లాలలో పాలు హెచ్చుగా దొరుకుతాయి కనుక ఆనాడు యీ తెలంగాణాకు యీ జంటనగరాలకు పాలు కావాలి కనుక అక్కడ నుంచి హెచ్చుగా పాలు రావాలి కనుక అక్కడ ముందుగా కట్టించారు. ఇక్కడ కట్టించారు. అందుకని ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజక్టు అనే పేరుతో ఉంది యిక్కడ. ఇంకా అవసరంగా యిక్కడే వస్తున్నాయి కనుక యిక్కడ ఉన్నవాటినికూడా తీసుకోవచ్చును. దానికోరకు వారే డబ్బు యిస్తున్నారు. కాని కృష్ణాజిల్లాకు అని కాదు. ఈ మూడుజిల్లాలకు కలిపి ఆపరేషన్ ఫ్లడ్ అనే పేరుతో 2 కోట్ల 66 లక్షలు రూపాయలు యిస్తామని అన్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అన్ ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ యీ 135 మంది కాక 1972 లో పాస్ అయినవాళ్లను అందులో కలపలేదు. దానిలో కలుపుకొంటే 5 వందలకు పైన అవుతుంది. అందులో వాళ్లకు యిష్టం గెజిటెడ్ ఉద్యోగం కూడాను వాళ్లకు యీమీదట ఏ పరిస్థితిలోనూ ఉద్యోగాలు దొరకవు. మరి ఫ్యూచర్ ప్రోగ్రామ్స్ యేమిటి. ప్రతి సంవత్సరం మీరు ప్రొడ్యూస్ చేస్తూనే ఉన్నారుకదా. రాబోయేటటువంటి గ్రాడ్యుయేట్స్‌కు యేమి చేయదలచుకున్నారు ?

శ్రీ కె. వెంకటరత్నం :— అసలు వ్యవహారం డిసైల్స్‌నుంచి ఆంధ్రలో 676 మంది ఉత్తీర్ణులై ఉన్నారు. అట్లాగే తెలంగాణాలో 370 మంది అయ్యారు. ఒక్క తెలంగాణాలో 370 మంది యిప్పటికి యీ సంవత్సరానికి సరిపోయారు. వారందరికి కూడా ఉద్యోగాలు దొరుకుతున్నాయి. ఆంధ్రలో 135 మంది దిగబడిపోయారు. ఈ 135 మందికి కూడా యీ ఆపరేషన్ ఫ్లడ్ అనేది వస్తే దానికికూడా పోవచ్చు. ఎట్లాగైనా వరంగల్‌లో ఒకటి పెట్టినాము కనుక చాలామంది అక్కడ అబ్జార్బ్ అయ్యారు. తెలంగాణాలోవున్న ఉద్యోగాలు తెలంగాణాలో పాస్ అయినటువంటి పట్టభద్రులకే యివ్వాలి. ఆ కారణంచేత ఆంధ్రలో కొంచెం సంవత్సరానికి 60, 70 మంది పాస్ అవు

తున్నారు. తెలంగాణాలో కొంచెం తక్కువ. ఏమైనా 370 మంది వారు కూడా ఉన్నారు. ఎప్పటికప్పుడే అబ్జార్బ్ అయిపోతున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఈ స్కీములో ఇదివరకు ఏ ఒక్క గ్రాడ్యుయేట్‌కు అయినా మీరు ఉపాది కల్పించారా?

శ్రీ కె. వెంకటరత్నం :—అందరు అయిపోయారు కదా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—135 మంది నిరుద్యోగులుగా ఉన్నారు కదా.

శ్రీ కె. వెంకటరత్నం :—నిరుద్యోగులుగా ఉన్నవారు ఆంధ్రలో ఉన్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మాది మీది ఒకటే దేశం కదా.

శ్రీ కె. వెంకటరత్నం :—తెలంగాణాలో అయిపోయారు. ఆంధ్రలో యిప్పటికి ఉన్నారు. దానినికూడా అన్నిరంగాలలో కూడా తీసుకుంటూనే ఉన్నారు. కొంతమంది స్వంతంగా పెట్టుకుంటున్నారు. కొంతమంది కోళ్ళఫారమ్ పెట్టుకుంటున్నారు. కొంతమంది పశువులఫారమ్ పెట్టుకుంటున్నారు. ఇంకా కొంతమంది యితరత్రా ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయినప్పటికీ కూడా యింకా 135 మంది ఉన్నారు. వాళ్లను కూడా అబ్జార్బ్ చేయడానికి చూస్తున్నాము. లిమిటెడ్‌గానే ఉంటుందికాని ఫైనాన్స్ చేయడానికి లేదు కాబట్టి హాస్పిటల్ పెట్టడానికి లేకుండా పోయింది. ఆ కారణంచేత లిమిటెడ్‌గానే తీసుకోవలసి వస్తుంది.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, విజయవాడ పాల ప్రాజెక్టులో మిల్క్ కలెక్షన్ హెచ్చు అయినప్పుడు పౌడర్ ఫ్యాక్టరీ కెపాసిటీ సరిపోవడములేదన్నవిషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా? ఆపరేషన్ ఫ్లడ్ నుంచి దాని ఎక్స్‌టెన్షన్ కోసం యేమైనా నిధులు అందినవా, ఒకవేళ ఆపరేషన్ ఫ్లడ్ వారు నిధులు యివ్వడానికి అంగీకరించకపోతే ప్రభుత్వం తమ నిధులనుంచి యీ పౌడర్ ఫ్యాక్టరీ కెపాసిటీని పెంచడానికి యేమైనా ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ ఆపరేషన్ ఫ్లడ్ యిస్తారని ఎక్స్‌పెక్టు చేస్తున్నాము. దానికొరకు స్కీము పంపించాము. ఆ స్కీముకు 50 లక్షలు రూపాయలపైన కావాలని పంపించాము. ఇక్కడ హైదరాబాదులో పాల ఫ్యాక్టరీకి ఒకకోటి పదిలక్షలు రూపాయలు శాంక్షన్ అయింది. పని ప్రారంభించబోతున్నాము. అక్కడమాత్రం ఆపరేషన్‌ఫ్లడ్ వారు యివ్వాలి కమక యిస్తే పెట్టాలి లేకపోతే యీసంవత్సరం సాగదని నేను అనుకొంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఆపరేషన్ ఫ్లడ్ ఉద్దేశ్యం యేమిటి? ఆపరేషన్ ఫ్లడ్ మొత్తం ఎన్ని రూపాయల స్కీము. దానిలో ఆంధ్రప్రదేశ్‌కు వాటా ఎంతవస్తుంది? ఆంధ్రప్రదేశ్‌లో యీ ఆపరేషన్ ఫ్లడ్ ద్వారా మీరు ఖర్చుపెట్టబోయే స్కీము మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో యే విధంగా స్కీమ్ను తీసుకోబోతున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ ఆపరేషన్ ఫ్లడ్ యీ యూనిసెఫ్ వారు యిచ్చినటువంటి కృష్ణా, గోదావరి, గుంటూరు యీ మూడు జిల్లాలలో నే 2 కోట్ల 46 లక్షలు రూపాయలు శాంక్షను చేశాము. అదిగాక కోటిరూపాయలు

యీ పశువులు యింప్రూవ్‌మెంట్‌కోసం యిచ్చారు. అది యివ్వలేదు యింకా యిస్తామని అన్నారు. ఇంతవరకు యేదీఇవ్వలేదు. విజయవాడకు మేము ఎస్టిమేటు పంపించాము అన్నాము. ఆ కారణం చేత వారికియిచ్చింది స్పెసిఫిక్‌గా ఫలానాదానికి అనికూడా వారుచెప్పారు. ఆవిషయం యిక్కడ చెప్పినప్పుడు యీ రీజినల్ కమిటీవారు యీతీర్మానం పాస్‌చేశారు. అదికూడా గవర్నమెంటుకు పంపించాము. హైదరాబాద్‌కుకూడా యివ్వాలని వారు చెప్పారు. పంపించాము వారివద్దనుంచిమాత్రం రాలేదుజవాబు. అందుకని ఆపరేషన్ ఫ్లడ్ అనేది ప్రత్యేకంగా యీ మూడుజిల్లాలకు యిస్తామని వారు అంటూఉన్నారు. ఆకారణంచేత దానికి ఉన్నటువంటి ఆశయాలుయివి.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఇప్పుడు ఆపరేషన్ ఫ్లడ్ ఆస్కీమ్‌యొక్క మొత్తం బేలెన్స్ఎంత? మొత్తం మన భారతదేశంలో ఆపరేషన్ ఫ్లడ్ ఎస్టిమేట్ ప్లాన్‌యెంత? ఆంధ్రప్రదేశ్‌యొక్క వాటాయెంత? ఆపరేషన్‌ఫ్లడ్ ఉద్దేశ్యం యేమిటి?

శ్రీ కాకాని వెంకటరత్నం :—దీనికి వాటాలు లేవు. భాగాలు పంచుకునేదికాదు. ఆపరేషన్‌ఫ్లడ్‌అనేది సరిగా 100 రూపాయలలో ఒకదానిని స్టార్టుచేస్తున్నాము అని కార్పొరేషనువారు స్టార్టుచేశారు. మద్రాసుకుయిచ్చారు ఇతరరాష్ట్రాలకు యిచ్చారు. చాలాచోట్లకుకూడా యిచ్చారు. ఈవేళ వాటి ప్రకారంగా యివ్వడంకాదు. 3 కోట్ల 46 లక్షల రూపాయలలో ఒకకోటి రూపాయలు పశువుల అభివృద్ధికోసం ఆ మూడుజిల్లాలలో పెట్టడానికియిచ్చారు. అదికూడా ఇంతవరకూరాలేదు. ఈ మిగతాది గుంటూరులో పెట్టుకోనవలసిందని దానికి 10 లక్షలు రూపాయలు శాంక్షనుచేశారు. అంతకన్నా యేమీలేదు. ఇప్పుడు వున్నటువంటి అభివృద్ధికోసం విజయవాడకు యింకా కావాలని 50 లక్షలు ఇవ్వాలని ఎస్టిమేటు దానిని ఎక్స్‌పాన్షన్ చేయడానికి 50 లక్షలు రూపాయలు యిస్తామని అన్నారు. ఇంతవరకు యివ్వలేదు. ఈ ఆశయాలన్ని చోట్లకూడా పాలు అభివృద్ధిచేయాలనేఉంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఆంధ్రప్రాంతంలో వెటర్నరీ డాక్టర్స్ నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు. తెలంగాణాలో వారు అప్పాయింట్ అయిపోయారు అన్నారు. తెలంగాణాలో ఏమైనా యిప్పుడు ఖాళీలుఉంటే టెంపరరీ బేసిస్‌గా అయినాసరే వాళ్లను అప్పాయింట్‌చేయడానికి వీలుఉంటుందా? నిరుద్యోగులుగా ఉండేటటువంటివారిలో పోస్టు గ్రాడ్యుయేట్స్‌కూడా ఉన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఏమీ ఖాళీలులేవు. తెలంగాణాలో వేయడానికి వీలులేదు. ఇప్పటికిఉన్నది తెలంగాణాలో సరిగ్గా సరిపోయినవే. కాని యిప్పుడు రాబోయే సంవత్సరంలో మిగిలితే ఆంధ్రాది ఆంధ్రలోనే తెలంగాణాది తెలంగాణాలోనే వేయాలనే ఉద్దేశ్యంతోనే ఎవరిని యిక్కడ ఉండకుండా తీసుకువెళ్లి అవతల ఆంధ్రలో వేశాము. ఎందువల్లనంటే దానిలో చిక్కులువస్తున్నాయి, అందరికి తెలిసినదే.

ADULTERATION OF CHEMICAL FERTILIZERS

349—

* 497 Q.—Sri M. Nagi Reddy:—Will the hon. Minister for Agriculture be pleased to state;

(a) the steps being taken by the Government to check the adulteration of Chemical Fertilizers;

(b) the District-wise number of cases booked for adulteration of Chemical Fertilizers during 1971-72; and

(c) the number of cases filed so far and the number of persons convicted ?

Sri K. Venkataratnam :—(a) The following steps have been taken by the Government to check adulteration of fertilisers:

(i) Fertiliser Control Order is under implementation in this State. The Fertiliser Inspectors, appointed under this order, are empowered to take out samples and send them for analysis and to seize stocks in case spurious nature is detected.

(ii) A surprise squad was sanctioned in September. 1971 for making surprise checks and seize stocks of spurious nature.

(iii) Instructions have been issued for a quick test of fertiliser samples by the District Soil Testing Laboratories an for the detailed analysis by the Regional Laboratories within 3 days from date of receipt by them.

(iv) Vigilant watch is kept by police over the fertiliser dealers and the ryots have been asked to inform the police whenever they notice adulteration in chemical fertilisers.

(b) The number of cases booked for adulteration of fertilisers are one each in the District of Hyderabad, Warangal and Karimnagar, three in Krishna District, seven in Guntur District and two in Nizamabad.

(c) One case has filed and it ended in conviction with a fine of Rs. 50 while remaining 14 cases are under investigation.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : —కల్తీ ఎరువులు ఉన్నాయని అనుకుంటే అవి రసాయనిక డిపార్టుమెంటుకి పంపించి వాళ్లు రిపోర్టుయిచ్చినతరువాత అవి అది వచ్చేప్పటికి ఇవి అమ్మేసుకుంటారు. ఇంక అవి పట్టుకొని స్వాధీనంచేసుకునే ప్రశ్నే లేదుకదా ? మీకు 10 12 మందిమాత్రమే దొరికారు లంచం ఇవ్వడానికి పూనుకోనివారు.

శ్రీ కె. వెంకటరత్నం: — ఇది గత సంవత్సరం వ్యవహారం. ఈ సంవత్సరం ఇంకా ప్రారంభంలోవున్నాము. గతసంవత్సరందాంట్లో యింకా హెచ్చుగా చేయవలసినపని ఉందని నేను ఒప్పుకుంటాను. కాని పోలీసువారికి కేసువంపిస్తే సంవత్సరాలు పడుతుంది. వారికి కాకుండానే అగ్రికల్చర్ డిపార్టుమెంటుతరవున డిప్యూటీ డైరక్టర్ వుండి వెంటనే ఆ కేసుపెట్టినపుడు అది

వెంటనే తేలుతుంది. చేయవలసింది చురుకుగా చేయడానికి డిపార్టుమెంటుకి ఖచ్చితంగా మేము ఆర్డర్ ఇచ్చినాము.

శ్రీ వి. నాగేశ్వరరావు :—విజయవాడలో సూపర్ ఫాస్ఫేటుతో పాటిమన్ను అమోనియం సల్ఫేటులో రాళ్ళపొడి కలిపేవారు కొన్ని కర్మాగారాలు పెట్టారు. అటువంటివారిమీదికి మీరు ఆకస్మికదాడులు ఏమైనా జరిపారా? జరపకపోతే తక్షణం చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె. వెంకటరత్నం :— అటువంటిది ఏమైనాదొరికితే తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—పల్నాడు తాలూకాలో పిడుగురాళ్లదగ్గరఉండే సద్దఅంతా సూపర్ ఫాస్ఫేటులో కల్పడానికి ఎగుమతి అయిపోతుంది. అట్లాగే అమ్మోనియమ్ ఫాస్ఫేట్‌లో ఇంకొకచౌకరకం కల్పుతున్నారు. ఇవి అన్నీ చెక్ చేయడానికి తీవ్రమైనచర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె. వెంకటరత్నం: —తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ యి. అయ్యపురెడ్డి :—వాళ్లని ఏచట్టము క్రింద ప్రాసిక్యూట్ చేస్తున్నారు. దేనిక్రింద చేయగలరు ? ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ ఆడల్టరేషన్ ఏక్టా, ఇండియన్ పీనల్ కోడా, లేకపోతే డ్రగ్స్ ఏక్టా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1957 19వ క్లాజు క్రింద ఇక్కడ ఉన్న అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు, పోలీసు డిపార్టుమెంటువారు, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారు చెక్‌పోస్టు దగ్గర ఉన్న డిప్యూటీ తాసీల్‌దార్ వారందరూ చేయడానికి అధికారం ఇచ్చారు.

శ్రీ వి. సత్యనారాయణ :—పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం కల్తీకి పెట్టింది పేరు. మట్టి గుంటూరు జిల్లానుంచి వస్తుంది. సాల్టు మద్రాసునుంచి లారీలకొలది తెచ్చి ఆసల్ఫేటులో కలుపుతున్నారు. ప్రభుత్వం వారు బెజవాడలోను గుంటూరులోనూ ఈ ప్రొడక్షన్ సెంటర్స్ మీద ఎందుకు దెబ్బ కొట్టడంలేదు. ఇది ప్రభుత్వం వారికి తెలుసు. ఉప్పును తయారు చేసే ఫాక్టరీస్‌నుంచి వచ్చే సరుకును ఎందుకు ఆపుచేయడం లేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—ప్రభుత్వానికి తెలుసును అని తెలిసిన తరువాత ఊరుకున్నారని అనడం న్యాయం కాదు. విశాఖ పట్టణం నుంచి ఒక లారీ వస్తుంటే ఆ లారిని బెజవాడలో పట్టుకొని పోలీసుకు అప్పజెప్పారు. అది పోలీసువారి దగ్గర ఉన్నది. చర్యతీసుకోవడంలో కొంత ఆలస్యం అవుతున్నది.

మిస్టర్ స్పీకర్ :—ఇట్లా లారీలతో పోతోంది అని మీరు ప్రశ్నలు వేస్తారే మీరు ముందే మంత్రిగారికి ఫలానా చోట ఇట్లా జరుగుతోందని ఎందుకు వ్రాయరు. తరువాత మేము వ్రాసినా మీరు ఎందుకు చర్య తీసుకోవచ్చు అని అడగవచ్చుకదా ?

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—దీనిమీద నేను ఒక ప్రశ్న వేయాలి. ధాన్యం అనేక చోట్ల నిల్వలు ఉన్నాయని దొంగ మార్కెట్ జరుగుతోంది.

చెబుతుంటే, మీరు చెబితే మేము చేస్తామన్నారు. వ్యవసాయమంత్రిగారు ఎక్కడైనా కల్తీ ఉంటేమీరు చెబితే మేము పట్టుకుంటామంటున్నారు. ప్రతి మంత్రి మేము పట్టిస్తే చేస్తామంటారు. ఒక గ్యారంటీ ఇవ్వమనండి. మేము ఎక్కడెక్కడ ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా పట్టి మేము రిపోర్టు చేస్తాము. సరాసరివచ్చి చెక్‌చేస్తామని హామీ ఇవ్వమనండి. దానికి పూర్తిగా సహకరిస్తాము.

శ్రీ కె. వెంకటరత్నం :— నేను వస్తాను మీరు ఎవరైనా రౌడీగా ఉంటే నా డిపార్టుమెంటుని తీసుకొని వస్తాను. ఏమి లాభం. మీరు ఇక్కడ మాటలు చెబుతారు మిగతా చోట్ల మాట్లాడరు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు చెబుతాము. కావాలంటే సుద్ద గోతులు మట్టి గోతులు చక్కగా కొలతలప్రకారం ఎరువనిచెప్పి ఎన్నివేల బస్తాలమట్టి పొలములో పోశారో చూపిస్తాను. ధాన్యం కావాలన్నా ఎన్ని వేల బస్తాలున్నాయో మేము మొత్తం అంతా రెండురోజులలో చూపించగలము. మేము ఊరికే చెప్పం. చేసి చూపెడతాము. మీరు ధైర్యంగా నిలబడి ఉండండి.

శ్రీ కె. వెంకటరత్నం :—ఇప్పుడు కావాలంటే నేను మాడిఫ్యాక్టీ డైరెక్టరుని తీసుకుని వస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—పోలీసువారు ఈ కేసులను త్వరగా చేయడం లేదు పట్టుకోవడంలేదు అన్నారు. దాని అర్థం పోలీసువారున్నూ కల్తీదారు మిలాఖత్ అయినారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఏమీ కాదండి. వాళ్లకు కేసులు అనేకం ఉండి ఉంటాయి. ఈ కేసుల్లో వీటి వంక చూసినవారు లేరు. డిపార్టుమెంటు అయితే వెంటనే ఏమి చేశారు అని అడగడానికి వీలుంటుంది. పోలీసువారు దాంట్లో కుమ్మక్కు అనలేదు. వారి దగ్గర ఆలస్యం జరుగుతూ ఉంది.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—మంత్రిగారు కావాలంటే నేను వస్తానంటున్నారు. నా వెంబడి వస్తే చూపిస్తాను. తెనాలిలో 50 కిలోల ఖాళీ గోతం నలగకుండా ఉన్నది రెండు రూపాయలు. 100 కిలోల ఖాళీ గోతం 3 రూపాయలు, 3.50 లకు కొంటున్నారు.

శ్రీ కె. వెంకటరత్నం :—నేను సభాముఖమున చెప్పాను కదా. ఈ అసెంబ్లీ మీటింగు లేకపోతే నేను ఇప్పుడే వస్తాను. ఆ సందేహము మీకు అవసరం లేదు. ఎవరిని గూర్చి మొహమాట పడేది లేదు. ఖచ్చితంగా చేసేద్దాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—చట్టాన్ని సవరించి ఈ కల్తీ నేరాలకు యావజ్జీవ కారాగార శిక్ష ఉండేట్లుగా ఏర్పాటు చేస్తారా ? తరువాత మంత్రిగారు వస్తే పోలీసు బందోబస్తుతో వస్తారు. మేము ఊరికే పోతే అక్కడ తంతారు. మంత్రిగారు కూడ వస్తే రాష్ట్రం అంతా తిరిగి తప్పకుండా పట్టుకుంటాము.

శ్రీ కె. వెంకటరత్నం :—యావజ్జీవ కారాగారం వేయడానికి, దీనికే కాదు దేనికైనా ప్రభుత్వము చట్టమూ అది ఉన్నది. దాని ప్రకారం ఏది ఉంటే

అది తప్పకుండా చేస్తారు. యావజ్జీవ శిక్ష వేసేయడం అంత తేలిగ్గా మనం చెప్పలేము. ఏమైనా పోలీసువారు వస్తారనేది అవసరంలేదు. లేకుండా కూడా నేను వస్తాను. మీకెందుకు ఆ సందేహం.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాన్యం) :—మంత్రిగారు ఏదో చట్టం క్రింద ప్రాసిక్యూట్ చేస్తామని అన్నారు, ఆ చట్టం యేమిటో నాకు కూడ వినపడలేదు. ప్రతిపక్షంలో ఉన్నవారికి యేమైనా తెలుసును యేమోనాకు తెలియదు. ఏ చట్టంక్రింద సెంట్రల్ ఎనాక్టుమెంటు ఫుడ్ ఎడల్టరేషను క్రింద డ్రగ్స్ యాక్టు క్రింద అల్లయి కాదు. ఇంతమంది కలిస్తే వాళ్లను యే చట్టం క్రింద వారిని ప్రాసిక్యూట్ చేయగలరో చెప్పగలరా ? **There is a lacuna in the present position of law.** ఇప్పుడు ఉన్నటువంటి చట్టంలో కల్తీ ఫెర్టిలైజర్ కు సంబంధించి చట్టం లేదు. దానికి ప్రత్యేకంగా మీరు స్టేట్ ఎనాక్టుమెంట్ యాక్టు తెస్తే వాళ్ళను యెవరైనా కాని పట్టుకోవచ్చును. కాగ్నిజిబుల్ అఫెన్సు అయితే పోలీసు వాళ్ళు వెళ్ళి పట్టుకోవచ్చునని రిపోర్టు వస్తే పట్టుకోగలరు. లేకపోతే పోలీసువాళ్ళు ఎవరు కాని యేమి చేయలేరు. దానిని గురించి సమగ్రంగా ఆలోచన చేస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా, ఎషన్షియల్ కమొడిటీస్ యాక్టు క్రింద యివ్వబడినటువంటి ఫెర్టిలైజర్ దానికి కూడాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటులో యిది కూడా ఉన్నది. ఎషన్షియల్ కమొడిటీస్ యాక్టు ప్రకారం దానికి ఉన్న సెక్షన్ అది. ఇంకా యేమైనా ఉంటే లాయరుగారు చెప్పాలి కాని మాకు యేమి తెలుస్తాయి.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ప్రభుత్వం వారు ప్రయాసతో 10 కేసులు దాకా పట్టామని అన్నారు. దానిలో ఒకటి కోర్టుకు పంపామన్నారు. దానిలో అతనికి 50 రూపాయలు అపరాధం చేశారు. ఏ సెక్షన్ క్రింద కోర్టుకు పంపించారు ? అధికారం ఉంది ? ఏ కెమికల్ ఎనాలజిక్‌లో రిపోర్ట్‌లో వచ్చినటువంటి రిజల్ట్సు యేమిటి ? ప్రత్యేకించి పట్టినటువంటి వ్యక్తి ఎవరు ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఫెర్టిలైజర్ యాక్టు 1957 3 వ క్లాజు క్రింద యిప్పుడు మన అయ్యపురెడ్డిగారు చెప్పిన దానిలో ఎషన్షియల్ కమొడిటీస్ క్రింద కూడా దానికి అధికారం ఉన్నది. ఆ విధంగా నోటిఫై చేశారు. వాటిమీద తగిన యాక్షను తీసుకోవడం నోటిఫికేషన్ జరిగింది. దానిని అనుసరించి చేయాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పోలీసు డిపార్టుమెంటులో అనవసరంగా యీ రిక్షా వాళ్ళను, దారేపోయే లారీ వాళ్ళను తెల్లవార్లు కాపలాకాయించడం మాన్పించి పిలిచినప్పుడు యిట్లాంటి బందోబస్తు పని చేయాలి. రెండవది వాటిని ఎక్కడికి పోకుండా కావలా కూడా అవసరమైనటువంటిది రైతులే చేస్తారు. కాని తీర్ష పనిని డిస్ట్రిబ్యూట్ చేయాలి. చక్కగా వచ్చి దానిని పట్టుకొని వెంటనే ఆఫీసర్లు వచ్చి డిస్ట్రిబూట్ చేసే పని చేయాలి. ఇవన్నీ ఎలర్ట్‌గా ఉండడానికి మీరు డిపార్టుమెంటుకి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. మంత్రిగారు రావాలంటే యెన్ని చోట్లకు రాగలుగుతారు ? రాష్ట్రం అంతా వదులుకొని మా కోసం తిరగాలి. అందుకని

ఆ డిపార్టుమెంటుకు ఎక్కడ యే కంప్లయింట్ వచ్చినప్పటికి కూడా వెంటనే పోయి ఆ బ్లాకు మార్కెటు ఉన్నదో లేకపోతే కల్తీ సరుకులో యిట్లాంటివి అన్నీ బయటకు తీస్తే ఆ బ్లాకు మార్కెటులో ఉన్నవి యిట్లాంటివి డిస్ట్రిబ్యూట్ చేయడం యిటు వంటి స్కీమ్‌కు సహాకరించడానికి యాక్షన్ తీసుకుంటారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఏ విధంగా చేస్తే యీ కల్తీ వ్యవహారం పోవడానికి అన్ని రంగాలలో రైతులకు అన్ని విధాల చేయడానికి మీరు కూడా సలహాలు యివ్వండి. మీరు ముందుకు రండి, అందరం వెడదాము, ఒక దండిగా వెళ్ళి పట్టివేద్దాము అందులో సందేహం లేదు. కాని యేదైనా ఒకటి చేస్తే ఒకటి వస్తుందని అనుకోనేది కాదు. ప్రత్యేకం అందరము దానిని గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేముందు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఏమిటంటే యీ టేబిల్ మీద పెట్టినటువంటి దానిలో మినిస్టర్ గారి సంతకం లేదు. రెండవ ప్రశ్న ఫైనాన్స్ మినిస్టర్ గారు నిన్న మీరు రూలింగ్‌కు భిన్నంగా యిచ్చిన for Director of Rehabilitation, for Officio Joint Secretary to Government నా అని సంతకాలు పెట్టి పంపించినారు జవాబులు.

మిస్టర్ స్పీకర్ :—అంతకు ముందే వచ్చినవి. చాలా రోజుల నాడు ఆ ప్రశ్నలు వచ్చినప్పుడు ఆ విధంగా పంపించినారు. It is brought to my notice just before I came to the seat. I will see that it is not repeated.

FAMILY PLANNING SCHEME

360—

* 512 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) the District-wise number of Vasectomy and Tubectomy operations conducted so far under the Family Planning Scheme in our state ;

(b) the incentives being given by the Government to the persons who undergo operations ;

(c) whether it has been brought to the notice of the Government that the operations conducted on women are causing ill-healh in some cases ; and

(d) if so, the steps being taken by the Government ?

The Minister for Health and Medical (Sri M. Ibrahim Ali Ansari) :—(a) A statement is laid on the Table of the House.

(b) The following amounts are paid by the Government to persons who undergo operations :—

Rs. 15 for Tubectomy.

Rs. 12 for Vasectomy.

(c) It has been reported that no ill-health or ailment is associated with Family Planning Operations for women.

(d) Does not arise in view of the position set out above.

STATEMENT LAID ON THE TABLE

( Vide item (a) of L. A. Q. 512 (Starred) [*350] )

Sterilisation operations performed in Andhra Pradesh since inception of the programme from 1956-57 to 1964-65 (x)

| Year | Vasectomies | Tubectomies | Total |
|---|---|---|---|
| 1956-57 | 169 | — | 169 |
| 1957-58 | 245 | 86 | 331 |
| 1958-59 | 538 | 363 | 906 |
| 1959-60 | 647 | 449 | 1096 |
| 1960-61 | 737 | 532 | 1261 |
| 1961-62 | 851 | 716 | 1567 |
| 1962-63 | 1230 | 921 | 2151 |
| 1963-64 | 2434 | 1491 | 20'8 |
| 1964-65 | 5582 | 2028 | 7600 |
| Total | 12,433 | 6581 | 19,014 |

(x) District—wise breakup of figures from 1956 to 1965 are not available.

District wise Sterilizations in Andhra Pradesh since 1965-66.

| Sl. No. | Name of the District | Sterilisations since 1965-66 to 1971-72 | | Total |
|---|---|---|---|---|
| | | Vasectomy | Tubectomy | |
| 1 | Adilabad | 10,395 | 1,276 | 11,671 |
| 2 | Anantapur | 35,596 | 4,737 | 40,333 |
| 3 | Chittoor | 38,699 | 18,344 | 57,043 |
| 4 | Cuddapah | 21,540 | 16,397 | 37,987 |
| 5 | East Godavari | 92,484 | 31,440 | 1,23,924 |
| 6 | Guntur | 19,157 | 94,728 | 1,13,883 |
| 7 | Hyderabad (Rural) | 33,406 | 4,275 | 3 ,681 |
| 8 | Karimnagar | 27,884 | 7,076 | 34,96 |
| 9 | Khammam | 11,842 | 12,276 | 24,118 |
| 10 | Krishna | 32,592 | 40,992 | 79.514 |
| 11 | Kurnool | 32,170 | 17 239 | 49,4 9 |
| 12 | Mahboobnagar | 22,668 | 7,831 | 30,499 |
| 13 | Medak | 14,778 | 8,100 | 22,874 |
| 14 | Nalgonda | 29.767 | 9,963 | 30,730 |
| 15 | Nellore | 20,048 | 20,650 | 40.698 |
| 16 | Niyamabad | 30,944 | 3,845 | 34,789 |
| 17 | Srikakulam | 93,910 | 1 151 | 95,061 |
| 18 | Visakhapatnam | 91,276 | 8,388 | 99,609 |
| 19 | Warangal | 28,794 | 12,105 | 40,899 |
| 20 | West Godavari | 39,197 | 33,493 | 72,690 |
| 21 | Twin Cities | 61,863 | 19,116 | 80,404 |
| 22 | Ongol | 931 | 9,335 | 10,266 |
| | Total | 7,80,391 | 3,88,750 | 11,69,141 |

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు ముఖ్యంగా యీ ట్యూబెక్టమీ ఆపరేషన్ విషయంలో వాళ్లకు తర్వాత చేసినటువంటివి మరల వైద్య సదుపాయాలు చేయించేవరకు తీసుకువెళ్లడం తీసుకువస్తారు తప్పితే వారు ఇంజక్షన్స్ యివ్వడము కాని వారికి కావలసినటువంటి మెడికల్ ఎయిడ్ యివ్వడంలేదు. అనేకమంది బాధ పడుతూ ఉన్నారు. మరల డాక్టర్సు వారిని చూడరు. కాబట్టి వాళ్లకు తర్వాత కూడా చేయవలసినటువంటి సదుపాయాలు చేయడానికి ప్రభుత్వము యేమైనా ఆదేశాలు పంపుతుందా?

Sri Mohd. Ibrahim Ali Ansari :—After the operation, they are kept in the camp for seven days. Later on, there is follow-up.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు మినిస్టర్ గారు చెబుతున్నది వాస్తవము కాదు. రెండవది యేమిటంటే తూర్పుగోదావరి జిల్లాలోను వేసక్టమీలు చాలా యెక్కువ చేయించుకున్నారు. గుంటూరులో వేసక్టమీలు యెక్కువ చేయించుకున్నారు. కాబట్టి వాళ్లకు ప్రైజులు యివ్వడానికి ప్రభుత్వము యేమైనా ఆలోచిస్తుందా ఆ జిల్లాలలో.

(No answer)

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా! వేసెక్టమీ ఆపరేషన్సు తరువాత నపుంసకత్వము ఏర్పడుతున్నట్లు నన్ను చాలమంది స్వయముగా కలిసి చెప్పారు. దీని విషయములో ప్రత్యేక విచారణ జరిపిస్తారా? వినాయకుని బొడ్డులో వేలు పెట్టినట్లు ఎవరికివారు చెప్పుకోనకుండా జరుగుతున్న విషయాల లోతుకు వెళ్ళి పరిశీలిస్తారా?

I have been receiving many complaints from rural areas that people who had vasectomy operations were suffering from impotency. Is it true?

Sri Mohd. Ibrahim Ali Ansari :—No, Sir. No such cases are brought to our notice.

శ్రీ డి. వెంకటేశం:—ట్యూబెక్టమీ ఆపరేషన్సు విషయములో సమితులలో పనిచేస్తున్న డాక్టర్లకు కోటా పెట్టారు. These people have to bring the people to hospital. The hospital staff have been ignoring those who have been brought by the panchayat samithi people for operational purposes. Will you give instructions to the Department to see that those people who are brought by the panchayat samithi staff are properly treated?

Sri Mohd. Ibrahim Ali Ansari :— Yes, Sir.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం) :— అధ్యక్షా! అపరేషన్సు చేసిన తరువాత ఇంతింత వాచిపోతున్నవి. చాల ప్రమాదమైన పరిస్థితి ఏర్పడుతున్నది. గంగవరం, తిప్పాలం, కంతి గ్రామాల నుంచి కింగ్ జార్జి హాస్పిటల్ కి తీసుకువెళ్ళవలసి వచ్చినది. మంత్రిగారు ఈ విషయముపైన ఆలోచిస్తారా? మగవారికి అపరేట్ చేస్తే తగువు లేదు. ఆడవారికి అపరేషను చేయడము వల్ల చాల తగువు అయిపోతున్నది. బ్రోకరేజి కూడా బాగా పెరిగింది. 100 మంది చేయించు

కొన్నట్లు వారి వారిచేత సంతకాలు పెట్టించుకోనడము వాస్తవములో మాత్రము ఏ పది మందికో చేయడము జరుగుతున్నది. ఇటువంటి మాల్ప్రాక్టిసెస్‌ని కూడ అపుతారా?

Sri Mohd. Ibrahim Ali Ansari :— I could not follow the hon. member, when he says 'this big'.

Sri Syed Hasan :—I would like to know the reason why Vasectomy is performed and in the light of your reply I would like to know what purpose it serves for the prisoners.

Sri Mohd. Ibrahim Ali Ansari :—By this time I thought everyone of us knows the meaning of Vasectomy. Vasectomy is ste ilization to preuent fvrther conception .......

Sri Syed Hasan :—How does it affect the prisoners? They are performing Vasectomy even on prisoners.

Sri Mohd. Ibrahim Ali Ansari :—I do not think it is performed on life prisoners. It is only performed on prisoners who are due to be released within an year or two.

श्रीमती जे. ईश्वरीबाई :—डाक्टरों को ताल्लुकावारी कोटा दिया जाता हैं कि इतने केसेस करें। इस कोटे को पूरा करने के लिए वह लोग ६० साल के कुड्डों को और १८, १९ साल के नौजवानों को भी यह आपरेशन कर रहे हैं क्योंकि इससे डाक्टरों को हर एक आपरेशन पर दो रुपये और आपरेशन करवाने वाले को ८ रुपये मिल जाते हैं। कामरेड्डी में एक ऐसा केस हुआ कि ६० साल के कूबडे को पकड कर आपरेशन कर दिया गया और वह घर जाते ही मर गया क्या मिनिस्टर साहब इससे वाकिफ हैं।

شری محمد ابراہیم علی انصاری - میں نے آپ سے اس سے پہلے بھی عرض کیا ہے کہ ساٹھ سال کے بڑھے بھی بچے پیدا کرتے ہیں -

श्रीमती जे. ईश्वरीबाई :—मैं मिनिस्टर साहब को वारनिंग देती हूं, यह कोई मजाक की बात नहीं है ....As a Minister he should know his responsibilities and how to give answers.

Sri Mohd. Ibrahim Ali Anasari :—With full responsibility I have answered the hon. Member. If she wants I shall show the circular where we said persons 60 years old could be performed this operation.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—60 సం.లు వచ్చినవారు కంటున్నారు అంటే అది మీనింగ్‌లెస్ టాక్. జిల్లాల్లో తాలూకా వైజ్ ఆ డాక్టర్లు ఇన్ని చేయాలని కోటా పెట్టారు. ఎట్లా అయినా డబ్బు యిస్తారు కదా అని ఎవరూ దొరకకపోతే 18 సం.ల వారిని తీసుకువచ్చి చేస్తున్నారు, కామారెడ్డిలో ఒక కేసు నా దగ్గరకు ఇన్‌రైటింగ్ వచ్చినది. అపరేషను తరువాత ఆ నాడో, మరునాడో చనిపోయారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? అటువంటి వాటిని ఆపుతారా?

మిస్టర్ స్పీకర్ :—ఎంత వయస్సు పరిమితి అంటారు?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—60 సం.లు ఓల్డ్ అని చెబుతున్నాను. చాల కాషస్‌గా మంత్రులు జవాబు చెప్పాలి. లూజ్‌టాక్‌గా మంత్రులు జవాబు యిస్తే ఏమి అవుతుందో తెలియదు.

మిస్టర్ స్పీకర్ :—మీరు కూడ కాషస్‌గా మాట్లాడితే మంచిది కనుక దీనిలో వేలు పెట్టడము మంచిదికాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దీనిపైన మేల్స్ కాని లేడీస్ మాట్లాడ కూడదని లేదు కదా.

Sri V. Srikrishna :—The list shows a wide disparity in the number of persons who have been operated. It ranges between 1,000 to 90,000

Sri Mohd. Ibrahim Ali Ansari :—In some of the Circar Districts the people are much more advanced and come forward for the operation. In backward areas, especially in Telangana area, the masses are illiterate and are not coming forward.

Sri D. Venkatesham :—It has been said that persons who are not married are being operated. Does the Government give any remuneration for recanalisation also?

Sri Mohd. Ibrahim Ali Ansari :—Recanalisation is not our headache. It is the individual who comes for it.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, ముస్లిమ్స్ ఏ పర్సెంటేజీలో ఈ కుటుంబ నియంత్రణను అమలు జరుపుతున్నారు. కుటుంబ నియంత్రణ అమలు జరిపిన తరువాత టెటానస్ వచ్చి చనిపోతున్నట్లు తెలుస్తున్నది. అట్లా జరగకుండా జాగ్రత్త తీసుకొంటూరా ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—In some of the Districts I know for certain that the percentage of Muslims who get operated is much more than of other communities.

Sri M Omkar :—Are the Government aware of the fact that in the Punjab Legislative Assembly the matter was raised and the Minister concerned said that 60% of the cases of vasectomy are likely to be impotent and whether the Government are going to constitute a Committee to enquire into the matter. The method of loops was given up because it was not considered healthy. So also in this case will the Government constitute a Committee to enquire into the matter ?

Sri V. Srikrishna :—One of the reasons given by the Minister for wide disparity in the figures was backwardness of some areas. In Srikakulam District, which is also backward there were about 90,000 operations and there were only 1,000 in Adilabad District.

Sri Mohd. Ibrahim Ali Ansari :—In Srikakulam, from the neighbouring areas also they are coming forward and getting operated. In other areas also we are trying to do our best.

### "FILARIASIS" DISEASE IN GUDUR TOWN

351—

* 605 Q —Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the hon. Minister for Health & Medical be pleased to state:

(a) the percentage of people affected by "Filariasis" disease in Gudur Town of Nellore District;

(b) the preventive steps taken by the Government; and

(c) whether the Government are taking any steps for the treatment of the persons affected by the disease?

Sri Mohd. Ibrahim Ali Ansari :—(a) 13 4% of the people are affected by 'Filariasis' disease.

(b) Anti-larval measures are being carried out by the N.F.C.P. Unit, Gudur, to prevent the spread of infection.

(c) The Director of Medical and Health Services has reported that necessary treatment was given to all the persons found positive for filariasis. Night clinics are being conducted to collect blood from cases and treat them.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— గూడూరులో దోమలు చావటానికి నిరాకరించాయి. మేలు అయిన మందు స్ప్రే చేయిస్తారా?

### EXPENDITURE ON REPATRIATES FROM BURMA

352—

* 488 Q.—Sri M. Nagi Reddy :—Will the hon Minister for Finance be pleased to state:

(a) the number of Repatriates from Burma, who are in our state:

(b) the steps being taken by the Government for providing livelihood to them; and

(c) the amount of expenditure incurred so far on them?

The Minister for Home deputised the Minister for Finance and answared the question (Sri V. Krishnamurthi Naidu) :—(a) 11,253 Burma repatriates families consisting of 34,018 persons are in our state.

(b) Answer is placed on the Table of the House.

(c) An amount of Rs. 37,88 871-38 under Grants and an amount of Rs 1,89 07,455 under loans was incurred on Burma Repatriates upto 31 8-1972. The entire expenditure was met by the Government of India, Ministry of Rehabilitation.

## STATEMENT PLACED ON THE TABLE

VIDE L.A.Q. NO. 483 [*352] PUT BY SRI NAGI REDDY, M L.A.

The following are the various steps being taken by the Government for providing Livelihood to the Burma Repatriates :

1. Loans for Trade and Business upto Rs. 5,000 per family are being granted.

2. Loan for purchase of plots and construction of houses at the rate of Rs 2,050 in rural areas and Rs. 4,100 in Urban areas are being granted.

3. An Employment Liason Officer is employed at Visakhapatnam to secure employment to Burma Repartriates in Government offices and companies preference is given to Burma Repartriates in the matter of recuritment through Employment Exchanges.

4. Relaxation of Upper age limit upto 45 years for appointment to posts under the Government through the Employment Exchange.

5 Relaxation of upper age limit upto 3 years in excess of normal upper age limit for posts to be filled up on the results of competitive examinations held by the Andhra Pradesh Public Service Commission.

6 Loans to the repatriates families resettled by allotment of Agricultural land, for purchasing seeds and fertilizers etc., on the following scales.

| | |
|---|---|
| Bullocks | Rs. 550/- |
| Seeds and fertilizers | Rs. 125/- |
| Agricultural implements | Rs. 175/- |

An additional loan of Rs 155 is allowed for fertilizers where the land allotted requires additional fertilizers.
An additional loan of Rs. 500 per family for purchase of bullock carts or a milch cow or a poultry unit to enable the families to earn subsidiary income.

7. Book grants ranging from Rs. 5 to 100 for children of patriates studying in school and colleges.
A stipend ranging srom Rs. 40 to 60 to the students staying away from their families for purpose of education, provided, the income of parenta is less than Rs. 200/- per month.

8. Priority to the repatriates in the allotment of shops, stalls' and grant of licences permits where required for carrying on their occupation or trade.

9. Allotment of fishing boats to the fishermen repatriate families.

10. Payment of cash doles ranging Rs. 35 to 110 to the immates of Permanent Liability Home at Kanchanapalem. (for those who are old and decrepit)

11. Supply of rice at subsidised rates at Rs. 0.57 paise per K. G. to the inmates of P. L. catego y members.

12. The repatriates are given priority next to Scheduled caste and Scheduled Tribe candidates in the matter of assignment of lands under the General assignment policy. If there are any person belonging to the Scheduled Castes and Scheduled Tribes among the repatriates, they get priority over other repetriates.

13. Traning is given repatriates in Co-operative & Spining Mills and obsorbed in the mills permanetly as regular workers.

14. Loan are being given on a larger scale by the Repatriates Co-operativ. Bank, Madra to the repatriates for setting up business, purchase of ricksnas, 3-wheel tempos and etc.

The No. of Burma Repatriates in each district is shown below :—

| Name of the District | Population of Burma Repatriates | |
|---|---|---|
| | Families | Persons. |
| 1. Kurnool | 5 | 2- |
| 2. West Godavari | 872 | 2,421 |
| 3. Visakhapatnam | 7,033 | 21,?70 |
| 4. Srikakulam | 447 | 1,5 0 |
| 5. Krishna | 129 | 387 |
| 6. Guntur | 12 | 82 |
| 7. Mahabubnagar | 22 | 65 |
| 8. Karimnagar | 421 | 554 |
| 9. Nellor | 54 | 162 |
| 10. East Godavari | 1,017 | 5,751 |
| 11. Hyderabad | 114 | 1,?9 |
| 12. Medak | 134 | 402 |
| 13. Adilabad | 4 | 12 |
| 14. Anantpur | 1 | 1 |
| 15. Nizamabad | 1 | 1 |
| 16. Ongol | 55 | 275 |
| | 11,150 | 84 C18 |

శ్రీ ఎమ్. నాగిరెడ్డి: —జీవన సదుపాయాలు కల్గించటానికి చాలా చర్యలు తీసికొంటామని చెప్పారు. చదువుకొన్న వారికి ఉద్యోగాలు ఇవ్వటంలో ప్రైయారిటీ ఇస్తామన్నారు. వారి పిల్లలు బర్మాలో చదువుకొంటే ఆ క్వాలిఫికేషన్సులో ఇక్కడ ఉద్యోగాలు ఇస్తున్నారా?

Sri V. Krishnamurthy Naidu:—That information is not available with me, sir.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—బర్మా నుండి వచ్చినవారు తమ ఆస్తులను, డబ్బును తీసుకువచ్చే అవకాశం కలుగజేశారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అటువంటి అవకాశం ఇవ్వలేదు. పెండింగ్‌గా వున్నవి. ఎలా చేశారు కాని మిగిలిన ఆస్తులు ఎలా చేయలేదు.

శ్రీ మల్లికార్జునరావు (రాజమండ్రి):— రాజమండ్రిలో స్పిన్నింగ్ మిల్లు వున్నది. అందులో బర్మా కాందిశీకులు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వటం లేదు. స్థానికులకు ఇవ్వకపోతే ఎలా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— ఆ సమాచారం నాదగ్గర లేదు.

శ్రీ యం. ఆర్. డీన్:— బర్మా కాందిశీకులకు కొందరికి రిక్షాలు, ఆటో రిక్షాలు ఇచ్చి మళ్లీ గవర్నమెంటు వారినుండి ఆటో రిక్షాలను లాక్కున్నది. ఏ కారణం వల్ల లాక్కున్నారో తెలియదు. వారికి ఫిషింగ్ బోట్స్ ఇస్తామని వాగ్దానం చేసి ఇవ్వలేదు. దానికి కారణం ఏమిటి?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఫిషింగ్ బోట్స్ ఇవ్వాలనే ప్రతిపాదన వుంది. మిగిలిన విషయాలకు ప్రత్యేక ప్రశ్న వేయండి.

Mr. Speaker:— For the other questions, the main questioner will get two supplementaries if he so desires. I will go to the next question.

LICENCING SYSTEM FOR REGULATING MONEY LENDING

353—

* 096 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether there is any proposal to introduce licencing system for regulating the private money lending business in the State; and

(b if not, whether the Government will take steps to introduce the same now ?

Sri V. Krishnamurthy Naidu :—(a) and (b) In Telangana area a licencing system regulating private money lending business is already in force under the Andhra Pradesh (Telangana Area) Money Lenders Act, 1349 Fasli. In the Andhra area, the Andhra Pradesh (Andhra area) Pawn Brokers Act, 1943 is in force. The question of undertaking a comprehensive legislation to regulate and control the business of money lenders in the entire State is under consideration of the Government.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఆంధ్రప్రాంతములో 100 రూపాయలిచ్చి 200 రూపాయలకు నోటు వ్రాయించుకోవడం, నూటికి, నెలకు 10 రూపాయలచొప్పున వడ్డీ వసూలు చేయడం జరుగుతున్నది. కాబట్టి కాంప్రెహెన్సివ్ యాక్టులో లైసెన్సింగ్ సిస్టంతో పాటు ఎంతెంత అప్పులు ఇచ్చారో మంత్లీ రిటరన్స్ పంపే ఏర్పాటు చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఆలోచిస్తాము.

CASE OF ANDHRA PRADESH WELFARE FUND RAFFLE

354—

*2-Y. Q —Smt. J. Eshwari Bai, Sarvasri Vanka Satyanarayana, B. Ratnasabhapathy, T. Purushotham Rao, M. Omkar, C. V. K. Rao, K. Rangadas, Md. Rajab Ali, G. Bhupathy and K. Jithendra Reddy :—Will the Hon'ble Minister for Home be pleased to state

(a) what is the stage at which the Andhra Pradesh Welfare Fund Raffle case stands at the moment and who are all the accused that are being prosecuted and whether judgements were delivered ;

(b) how many charge sheets were filed against the former Hony. Secretary Sri Thakur V. Hariprasad and what are the reasons for the delay in the trial ; and

(c) how many staff members of the Andhra Pradesh Welfare Fund have been suspended recently and on what grounds ?

Sri V. Krishna Murthy Naidu :—(a) & (b) 12 charge sheets in all were filed against the accused. In 10 cases Thakur V. Hariprasad is the only accused. In one case Thakur V. Hariprasad and Dr. Piramal of Bombay are the accused, while in the other case Thakur V. Hariprasad, Sri S. Diwakar Chetty and Sri K. Gundu Rao are the accused. Except one case in which revision was not filed against the courts' order of discharge of the accused, all the other eleven cases are either pending in the Magistrate's court or in revision in the higher court. The two PRC cases had to be adjourned to 8-8-'72 on a petition filed by the accused for the transfer of the cases from the court of the VI City Magistrate. In 7 C. C. cases the trial could not commence as the accused moved the higher court in revision against the charges framed. These cases stand adjourned to 8-8-'72. In the remaining 2 C. C. cases the accused was discharged and the revision has been filed on 13-7-'72.

(c) Three Officers of the Andhra Pradesh Welfare Fund were suspended for falsification of accounts and preparation of false vouchers.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ముగ్గురిని సస్పెండ్ చేశారు. వారిని ఎందుకు సస్పెండ్ చేశారు ? రాఘవేంద్రరావుగారు ఫైనాన్స్ డిపార్టుమెంటు డిప్యూటి సెక్రటరి ఐ.ఎ.ఎస్ గారిని వెల్ ఫేర్ ఫండ్స్‌కు ఎప్పాయింట్ చేసిన తరువాత వారు లేని సమయంలో ఆ ముగ్గురిని తీసివేయడం జరిగింది. వెల్ ఫేర్ ఫండ్ ప్రెసిడెంటు ఇబ్రహీం అలీ అన్సారి తీసేశారు. ఆయన ఎక్కడ వున్నా పిలిపించాలి. He is the most important man. Even today also he is the President of the Welfare Fund. గవర్నరుగారు ఎప్పాయింట్ చేసిన పిదప రాఘవేంద్రరావుగారు ఎందుకు రిజైన్ చేశారు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఈ విషయం హౌస్‌లో చాలాసార్లు చర్చకు వచ్చింది. That is an independent body. The Government has nothing to do with the administration of a private body. వారు చేసిన సస్పెన్షన్‌కు గవర్నమెంటుకు సంబంధం లేదు. అటువంటివి ఎన్నో కార్పొరేషన్స్ వున్నాయి. వాటికి సంబంధించి చేయటానికి ఏమీలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వారు వెల్ ఫేర్ ఫండ్‌లో వున్నారా లేదా?

శ్రీ కృష్ణమూర్తినాయుడు :—చైర్‌మన్ ఈ ముగ్గురు ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ చేసిన తరువాత ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాటిఫికేషన్‌కు పంపాలి. కాని ఆ కమిటీ రద్దు అయింది కనుక రాటిఫికేషన్ తీసుకోటానికి అవకాశం లేదు. రాఘవేంద్రరావుగారి ఎప్పాయింట్‌మెంట్‌ను గవర్నమెంటు విత్‌డ్రా చేసుకొన్నది కనుక వారి రాజీనామా ప్రశ్న లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—సస్పెండ్ చేయబడిన ముగ్గురు ఉద్యోగులు ఠాకూర్ హరిప్రసాద్ కేసులో ప్రాసిక్యూషన్ విట్‌నెసెస్ అవునా, కాదా? డి.ఐ.జి. సి.ఐ.డి. వీరి సస్పెన్షన్‌ను ప్రొటెస్ట్ చేశారా లేదా? Saying that they have only carried out the orders of Sri Hari Prasad?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— డి. ఐ. జి, సి. ఐ. డి. గారు అభిప్రాయ పడ్డారు, ఎవరినైనా ఆఫీసరును సస్పెండు చేసినట్లయితే ఎవిడెన్స్ సరిగా రావడానికి అవకాశము వుండదు, వారు డీమొరలైజ్ అవుతారనేటటువంటిది అయన ఒపీనియన్ చెప్పింది వాస్తవమే. కాని ప్రభుత్వము మాత్రము వారి సస్పెన్షన్ మీద యాక్షన్ తీసుకోవడానికి అవకాశము లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ : — నేను అడిగింది, డి. ఐ. జి; సి. ఐ. డి. యీ సస్పెన్షన్‌కు ప్రొటెస్ట్‌చేశారా లేదా ఏ కారణము చేతనంటే— they have only carried out the orders of Sri Hari Prasad. అతని ఆర్డర్సును క్యారీఅవుట్ చేశారే గాని వీరు భాగస్థులు కారు నేరస్థులు కారు అని—కాబట్టి వీరిని సస్పెండు చేయడానికి ప్రొటెస్ట్ చేస్తూ వారి ముగ్గురిని ప్రాసిక్యూషన్ విట్‌నెసెస్‌గా పెట్టిన తరువాత సస్పెండు చేశారా లేదా? ఎన్ని నెలల తరువాత చేశారు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— సభ్యులు అభిప్రాయపడుతున్నారంటే సమాధానము చెప్పాను గాని డి. ఐ. జి., సి. ఐ డి. మాత్రము చెప్పింది యిప్పుడు మనవి చేశాను. ఏమైనప్పటికి గవర్నమెంటుకు మాత్రము వారి సస్పెన్షన్ మీద ఏమి యాక్షన్ తీసుకోడానికి అధికారము లేదు, అలాంటప్పుడు చేయగలిగింది ఏమిటి?

శ్రీ సి. వి. కె. రావు :— ప్రశ్న వచ్చిన తరువాత the members who have put the *question should be given chance to put supplementaries.*

Mr. Speaker :— If that is so, I will observe that.

శ్రీ వి. శ్రీకృష్ణ :—సూటిగా ఒకటి అడుగుతున్నాను, యిన్ఫర్మేషన్ కావాలి. దానికి మంత్రిగారు చెప్పడము లేదు. డి. ఐ. జి, సి. ఐ. డి. వారిని సస్పెండు చేయడానికి ప్రొటెస్ట్ చేశారా లేదా? ప్రొటెస్ట్ రీజన్, వారు ముగ్గురు they acted at the instructions of Sri Hari Prasad. యీ పని చేశారు గాబట్టి వారు నేరస్థులు కాదని చెప్పారుగదా, యీ ముగ్గురు ప్రాసికూషన్ విట్‌నెసెస్ కాదా? ప్రాసికూషన్ విట్‌నెసెస్‌గా చేర్చిన తరువాత మీరు సస్పెండు చేశారా లేదా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— అది అయి వుండవచ్చు. అయివుండక పోవచ్చు, అది వేరు విషయము. డి. ఐ. జి., సి. ఐ. డి. అభిప్రాయపడ్డారనే విషయము మనవిచేశాను.

Sri C. V. K. Rao :—The question is whether they were prosecution witnesses or not అయి వుండవచ్చు, అయివుండకపోవచ్చు అంటే that is not an answer. Here is a member that is asserting that prosecution witnesses are being charge-sheeted. Let him answer whether they are prosecution witnesses or not.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :— అధ్యక్షా, యీ కేసు కోర్టులో పెండింగ్‌గా వుంది. విట్‌నెసెస్ పైన ప్రశ్నలు వేయడం జరిగింది. అందులో వారిని సస్పెండు చేయడము, సస్పెండు చేయక పోవడము, విత్‌డ్రా చేయడము యివి అన్ని క్రాస్ ఎగ్జామినేషన్‌లో వచ్చే విషయాలు. కోర్టు అభిప్రాయముపైన వస్తుంది. విట్‌నెసెస్ పైన అన్‌డ్యూ యిన్‌ఫ్లూయెన్స్ తీసుకువస్తున్నారా లేదా దాని ఎఫెక్ట్ ఏమి వుంది. యీ విషయాలు హౌస్‌లో, కేసు పెండింగ్‌లో వున్నప్పుడు, తెస్తే, సబ్‌జ్యుడిస్ అనే సందేహం లేకపోలేదు. అందుకు యీ విషయాలు యిక్కడ చెప్పడములో గాని స్పష్టీకరణ. యీ భాగము అంతవరకు, సరైనది గాదని పాయింట్ ఆఫ్ ఆర్డరు అని నేను భావిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీ లీగల్ అడ్వయిజ్ అవసరము లేదు.

Sri C. V. K. Rao :—The stand of Mr. Lakshman Bapuji is not correct Sir. Even in Parliament and House of Commons there are semilar matters which are brought before the Commons But we are not goirg into merits and demerits of the case. We are going into facts of the case. Government is involved in it. The Chief Minister and the Home Minister made contradictary statements. The country is agitated over this I order toget information we are trying from the Minister to elicit information.

Mr. Speaker:—Before we proceed further let the hon. Minister say whether this is really sub judice.

Sri V. Krishnamurthi Naidu :—Yes, Sir. It is subjudice. All these cases are pending before the court.

Sri C. V. K. Rao :—Excuse me, Sir. What else will the Minister say ? This kind of leading question should not be put to the Minister.

Mr. Speaker :—Regarding the matter being sub-judice, I want to know what the Minister has to say, because a point has been raised. Should I not hear the other side, before I decide whether it is subjudice or not ?

శ్రీ వి. సత్యనారాయణ :—వారికి సబ్‌జ్యుడిస్ అనే సంగతి ఆన్సర్ చెప్పినప్పుడు తెలియనన్న మాట. అధ్యక్షా ! మీకు అధికారము వుంది, మీరు రూలింగ్ యివ్వవచ్చు, మేము అట్లా నడుచుకుంటాము, కాని ఆన్సర్ పూర్తి

కాలేదు, ఎరెస్ట్ చేశారు, సబ్‌జ్యూడీస్ అనే విషయము ముందే పోలీసు మినిస్ట్రరు గారికి తెలియదంటారా?

Sri Ch. Parasuram Naidu :— I want to say some thing on the question of 'subjud ce', Sir.

Sri C. V. K. Rao :— He is our Advocate General, Sir. (laughter).

Sri Ch. Parasuram Naidu :— Well the hon. Minister appears to have very easily resorted to the plea of subjudice: We are not here discussing on the merits of the case as to whether there is misappropriation or not. What we are discussing here is about the act of suspension of certain persons who are witnesses. It is an act which is not within the cognisance or jurisdiction of the Court. Therefore, this matter is outside the scope of subjudice.

శ్రీ ఎ. కృష్ణమూర్తి నాయుడు :— ఇందులో ఏ విషయాన్ని దాచవలసిన అవసరము లేదు. దాయడం లేదు. అన్ని కేసులు కోర్టులో ఫైలు చేయడము జరిగింది. ఫైల్ చేయడములో, ఏ కోర్టులో, ఏ చార్జిషీట్‌లో ఎవరిని విట్‌నెస్‌గా వున్నారనే పూర్తి ఇన్ఫర్మేషను ప్రస్తుతము నాదగ్గరలేదు. నేను చెప్పేది, చార్జిషీటులో వున్న విట్‌నెస్ బయటకు రావాలి తప్ప, అదేదో హైండ్ చేయవలసిన పనిలేదు, ఎప్పుడైనా బయట పడేదే, యీ ముగ్గురు కూడా వుంటే వుండవచ్చునవే మాట ఎందుకు అన్నానంటే ఏ చార్జ్‌షీట్‌లో ఎవరు యింక్లూడ్ అయి వున్నారనే విషయము నాదగ్గర సమాచారము లేదు, కావలిస్తే సమాచారము మెంబర్స్‌కు అందిస్తాను. సస్పెండు చేసినవారిని ప్రభుత్వము మళ్లీ రీయిన్‌స్టేట్ చేయడానికిగాని సస్పెండు చేసిన ఛైర్మన్ మీద యాక్షన్ తీసుకోడానికిగాని ప్రభుత్వానికి అధికారము లేదని మనవి చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—Mr. Speaker, Sir, first I would like to express my opinion on the question of subjudice. What is being discussed in the House is about the suspension of 3 employees who are not accused in the case. On the contrary admittedly they are crucial witnesses. Therefore any question leading to suspension of employees cannot be construed as subjudice. That is one point.

Secondly, Sir, I would like to put many continued questions in regard to suspension of employees. Is it true......

Mr Speaker :—You have finished your argument about subjudice. Regarding 'subjudice' the stand taken now is The question is put. The answer is already given . . . .

Sri V. Satyanarayana :—He has not given the answer, Sir.

Mr. Speaker :—Let me complete. ఈ ప్రశ్నకు జవాబు చెప్పినవరకు కన్‌ఫైన్ అయినట్లయితే సబ్‌జ్యూడీస్ లేదు. సబ్‌జ్యూడీస్ వుంటే ముందే యిది సబ్‌జ్యూడీస్ అనే మాట వచ్చి వుండాలి. to that extent there is no thing subjudice. అయితే ఏమి అవుతుంది? సబ్‌జ్యూడీస్ క్రిందకు వచ్చే వుప ప్రశ్నలు వేస్తే మంత్రిగారు యిది సబ్‌జ్యూడీస్ అనే స్టాండ్ తీసుకుంటే then that is a diffic

rent matter on which I will have to take my own decision. Please confine to that and then put supplementaries.

Sri S. Jaipal Reddy (Kalvakurthy) :—Is it true that the Secretary to the Welfare Fund Mr. Raghavendra Rao protested against the suspension order passed by the Chairman on two grounds, firstly that the Chairman was not empowered to pass such order, and secondly that the suspension of these employees as they were key witnesses would damage the case?

The second question is: is it true that the stand of the Secretary was upheld by the D. I. G., C. I. D., Home Secretary and the Chief Secretary?

Mr. Speaker :—You confine to that. It will be difficult for him to answer if you put 1, 2, 3 questions like that in succession. Let him answer one by one.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను చెప్పినదానికి ఆన్సర్ చేయలేదు.

మిస్టర్ స్పీకరు :— తరువాత చెబుతారు.

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :—ప్రశ్నకు సంబంధించినంతవరకూ డిటెయిల్డు ఆన్సరు ఇచ్చానని భావిస్తున్నాను. ఉప ప్రశ్నలో ఇప్పుడు కోర్టులో ఉన్న కేసుకు సంబంధించి సబ్-జుడిస్ ఉన్నదా అంటె నేను ఆన్సరు చెప్పవచ్చు. యీ వంగ్గురు ఆఫీసర్ను సస్పెన్షను విషయ లో డి. ఐ. జి. ఒపినియను మనవి చేశాను. రాఘవేంద్రరావుగారిని అపాయింటు చేసిన తరువాతగాని వారి సస్పెన్షను రిపోర్టు గాని అంతా సబ్-జుడిస్ అవుతుంది.

Sri S. Jaipal Reddy: — I have to ask the same question. I have not received satisfactory answer in regard to that, Mr. Raghavendra Rao at that time was a fulfledged Secretary of the Welfare Fund. He was withdrawn subsequently. At the time he protested against the order of the Chairman, he was the Secretary. Was he not? Does the Minister confirm that the Secretary objected to the suspension order on two grounds 1 that the Chairman did not have the power in that regard; 2. that the suspension of these employees would damage the case.

Another question I would like to repeat as I have not received the answer: whether the stand of the Secretary was upheld by the D. I. G., Home Secretary & Chief Secretary?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఇప్పుడువారు అడిగిన రెండు విషయాలు కూడ మొదట రాఘవేంద్రరావుగారిని అపాయింటు చేసినప్పటినుంచి రాఘవేంద్రరావు కేసు ఎగ్జామిన్ చేసిన రిపోర్టు ఉపయోగపడదని భావించిన తరువాత రాఘవేంద్రరావును విత్ డ్రా చేశారు. వారు విట్ నెస్ గా ఉన్నందువలన అది డిమోరలైజ్ అవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఆ రెండు విషయాలు మనవిచేశాను.

Sri S. Jaipal Reddy:— Another question I put was whether the stand of the Secretary was upheld by the D. I. G., C. I. D., Home Secretary and Chief Secretary? If so what exactly was the stand of the government in this case? Secondly, if it merely concer-

neds the Fund as such. the Chairman in an ex-officio Chairman - he is primarily a Minister. Therefore, this is not purely a matter of Fund.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— సస్పెండు చేయడానికి చయిర్మనుకు అధికారం లేదనేది వాస్తవం. వారు చీఫ్ పాటరన్‌నుంచి పాటరన్‌నుంచి పర్మిషను తీసుకుని సస్పెండు చేసి ఎగ్జిక్యుటివ్ కమిటి నుంచి రాటిఫై చేయించాలని అనుకొన్నారు. ఆ ఎగ్జిక్యూటివ్ కమిటీ డిసాల్వ్ అయింది. ప్రభుత్వం చర్య తీసుకోడానికి అధికారంలేదు చయిర్మను ఆక్షన్ పయిన ఆక్షనుతీసుకునే అధికారము ప్రభుత్వానికి లేదు రాఘవేంద్రరావుగారి కేసు ఎగ్జామిను చేసి ఆ రిపోర్టు మనకు ఉపయోగపడదని ఆ కేసు అంతా ఫైలు చేశారు. the court is taking action. His report is not necessary. దానిపయిన తర్జన భర్జనగాని విమర్శకాని అక్కరలేదు అని భావిస్తున్నాను.

Sri S. Jaipal Reddy (Kalvakurthi) :— He has not given any reply to my question, Sir.

Mr. Speaker :— I cannot help for that. I cannot force a Minister to give a reply in the manner that any body wants. It is his right to reply. What can I do?

Sri S. Jaipal Reddy :— Members reasonable questions are also not properly answered.

Mr. Speaker :— I agree with that. But that is the answer he has given.

Sri Ch. Parasuram Naidu :— Failure to answer amounts to refusal to answer.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రిప్లయి ఇనాడిక్వేట్ అయినప్పుడు మేము ప్రశ్న వేస్తే యస్. ఆర్. నో అని చెప్పవచ్చు, డి. ఐ. జీ. సి. ఐ. డి. ఆ ముగ్గురుని సస్పెండు చేయడానికి ప్రొటెస్టు చేశారా లేదా? ఏ గ్రౌండుపయిన వారు హరిప్రసాదు ఆర్డరును ఎగ్జిక్యుట్ చేశారు? వారు నేరస్థులు కారనే గ్రౌండుపయిన ప్రొటెస్టు చేశారా లేదా? యీ ముగ్గురు విట్‌నెస్‌గా వేసిన తరువాత సస్పెండు చేశారా లేదా? రాఘవేంద్రరావు నాలుగు లక్షల రూపాయలు చేయడానికి హరిప్రసాదును ఫయిల్ తయారుచేస్తే ఆయనను సస్పెండు చేసి ఆ ఫయిలు మిస్ అయినదా లేదా? 71 మార్చి నుంచి ఎగ్జిక్యుటివ్ కమిటి మీటింగు లేకుండా చేసి ఇప్పుడు ఆ కమిటీ డిజాల్వ్ అయిందని సమాధానం చెబుతున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—వారు ఎక్కడినుంచో వచ్చిన ఇన్‌ఫర్మేషను మీద ఆధారపడి మాట్లాడుతున్నారు. ఫిలిం స్టారు నైట్ సెలిబ్రేషన్స్ సందర్భంలో ప్రిపరేషన్ ఆఫ్ ఫాల్స్ వోచర్స్ to cover major portion ఆఫ్ ఎక్స్‌పెండిచర్ అనే చార్జెస్‌పయిన వారిని సస్పెండు చేశారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, వారిని ఎందుకు సస్పెండు చేశారో ఆ కారణాలు మాకు అక్కరలేదు. డి. ఐ. జీ. సి. ఐ. డి. ప్రొటెస్టు చేయడంలో యీ రీజను చెప్పారా లేదా చెప్పమనండి. తరువాత ప్రివిలేజు మోషను తెస్తామో లేదో అది వేరే విషయం. తరువాత చూస్తాము.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—నేను వారు అడిగినదానికే సమాధానం చెబుతున్నాను. డి. ఐ. జి. సి. ఐ. డి. అభిప్రాయం....

శ్రీ వి. సత్యనారాయణ :—ఆయన వారి స్వంత అభిప్రాయం చెప్పవచ్చు. డి. ఐ. జి. సి. ఐ. డి. అభిప్రాయం చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఫలానా అభిప్రాయమని చెబుతున్నారు. మీరు ఇంటరెప్ట్ చేయవద్దు.

శ్రీ వి. సత్యనారాయణ :— ఆయన చెప్పడం లేదు. ఇప్పటికి నాలుగు సార్లు రికార్డు అయింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— డి. ఐ. జి. సి. ఐ డి. అభిప్రాయాలు కారణాలు కాగితాలపయిన చాలా ఉండవచ్చు. హైప్రసాము ఇన్‌స్పెక్షన్సుపయిన అరెస్టు చేశారా లేదా? వారు నేరస్థులు కాదు సస్పెండు చేయవద్దని కారణం చెప్పారా లేదా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— యీయన చెప్పిన ప్రకారంగా ఆయన చెప్పలేదు.

Mr. Speaker :—You be specific in your replies. There ends the matter. Otherwise how should I dispose of all these questions?

శ్రీ యం. నాగిరెడ్డి :—ఆ పెండింగులో లేవనా?

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఔనా కాదా అని చెప్పమనండి.

Smt. J. Eswari Bai :—You please allow two hours discussion.

Mr. Speaker :—That is a different matter. So far as the question is concerned, I have allowed the leader of the opposition and one other hon. member. I would like to confine allowing supplementaries to the questioners. There are four or five of them. So each one of them will get a chance to put one supplementary.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మూడు లక్షలు తిన్నారండి. సస్పెన్షన్ అంటే ఎలాగ?

మిస్టర్ స్పీకర్ :—సస్పెన్షనులో లక్షలు వస్తాయా కూర్చోండి.

శ్రీ వి. సత్యనారాయణ :—ఈ ముగ్గురిని విట్నెసులుగా తీసుకున్న తరువాత సస్పెండు చేశారా లేదా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—విట్నెస్‌గా అయిన తరువాత సస్పెండు చేశారా అనే ఇన్ఫర్మేషను నాదగ్గర లేదు. విట్నెస్ అయి వుంటారనే విశ్వాసం ఉంది. ప్రస్తుతం నాదగ్గర ఇన్ఫర్మేషను లేదు. కావలిస్తే టేబిలుపైన పెట్టిస్తాను

శ్రీ వి. సత్యనారాయణ :—ఇన్ఫర్మేషను కావాలనే ప్రశ్న వేస్తాము. ఇన్ఫర్మేషను లేదంటె ఎలాగ? ఆన్సరుతో రెడీగా తమరు రావాలి.

శ్రీ టి. పురుషోత్తమరావు :—రాఘవేంద్రరావుగారి కేసు విత్‌డ్రా చేసిన తరువాత ముందు ఉన్న విషయాలని అందులో చెప్పిన అంశాలు పూర్తి వివరాలు సభకు అందిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఆయన తాలూకు రిపోర్టు అవసరం లేదని ప్రభుత్వం భావించారు.

శ్రీ ఎం. ఓంకార్ :—మెజిస్ట్రేటుగారు పి. వి. నరసింహారావుగారిని కూడ ప్రాసిక్యూట్ చేయమన్నారనే విషయం వాస్తవమా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదు.

Sri C. V. K. Rao :—I would like to ask the hon. Minister whether it is not a fact that the Government held that the 3 cases pending against Sri Hari Prasad are not fit cases for revision and whether it is not a fact that the Advocate General felt that 2 cases are fit cases for revision? If so why did the Government not take a stand that these cases were not fit for revision?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—నేను ఆన్సరులోనే చెప్పాను. ఈ రకంగానే పెద్దలందరికి అపోహపడడం అలవాటు అయిందేమోనని నేను చెప్పలేనుకాని నేను మనవిచేశాను.

Sri C. V. K. Rao :—I challenge the Minister Sir, let all the record be placed on the table of the House?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అపోహపడడం అవునో కాదో తమరు విచారణ చేయవచ్చు అధ్యక్షా. ఇప్పుడు సిటీ మాజిస్ట్రేటు కోర్టులో 5 కేసులు డిస్‌పోజ్ చేశారు. మూడు కేసులలో హరిప్రసాద్‌ను ఆక్విట్ చేశారు. ఫస్టు కేసులో లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరువాత అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ తీసుకుంటే రివిజన్ పిటిషను ఫైలు చేయవలసిన అవసరము లేదని వారు చెప్పారు. ఫైలు చేయలేదు. మిగతా రెండు కేసులలోకూడా అడ్వకేటు జనరల్ అభిప్రాయము తీసుకొనడము జరిగింది. కేసులు ఫైలు చేయడం జరిగింది. ప్రభుత్వానికి చేసే ఉద్దేశం లేదని వారు అపోహపడ్డారంటే అపోహ కాక ఏమి అవుతుంది. ఈ మూడింటి పైన యాక్షను తీసుకొనడం జరిగింది.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా ధర్మతేజ వ్యవహారం తరువాత మన రాష్ట్రాన్ని ఈ వ్యవహారం కలవరపరుస్తున్నది. కాబట్టి పూర్తి పర్టిక్యులర్సు చర్చించడానికి కనీసం 2 గంటల సమయం తీసుకునేదానికి ఏమైనా అవకాశము ఇస్తారా అని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అధ్యక్షా మీరు ఇవ్వాలి. నేను ఎట్లా యిస్తాను.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారికి ఏమీ సంబంధం లేదు.

శ్రీ కె. రంగదాసు :—ఇంతకుముందు 2, 3 పర్యాయాలు ఈ విషయము వచ్చింది. ఇంకా ఎన్నిపర్యాయాలు వస్తుందో. కాబట్టి మీరు అయినా ఆ 2 గంటలు చర్చించడానికి ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—నేను డిస్కషన్ ఎలా చేయాలంటే - There are rules of procedure. You send a notice under the rule and I will consider it first whether it would come in the form of discussion and if so for what duration, etc. First you give notice and then, I will go into the matter.

శ్రీ కె. రంగదాసు :—ఆ ప్రకారంగానే పంపిస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :—ముగ్గురిని సస్పెండుచేశామన్నారు. ఆ సస్పెండు చేసిన తేదీ ఏది ?

Sri V. Krishnamurthy Naidu :—They were suspended on 18-12-71.

శ్రీ జి. భూపతి (నేరెళ్ల) :—అధ్యక్షా ఈ హరిప్రసాద్ కేసుపైన ఒక ప్రత్యేకమైన కోర్టు ఏర్పాటుచేసి విచారణ చేయడానికి ఏమైనా అవకాశం ఉందా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—లేనండి.

Mr. Speaker :—I will confine to the main questioners only in view of the paucity of time.

Sri Konda Laxman Bapuji :— Please give opportunity to the treasury benches also, Sir.

Mr. Speaker :—Now you can put your question.

శ్రీ కొండాలక్ష్మన్ బాపూజీ :—ఒక కేసులో అడ్వకేటు జనరల్ ఒపీనియన్ రివిజను కొరకు ఫేవరబుల్‌గా లేవని తమరు అన్నారు. దానిమీద లా డిపార్టుమెంటు ఏమి అభిప్రాయం ఇచ్చింది. డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉంటే సేఫ్ సైడు ఎందుకు రివిజను పిటిషను ఫైలు చేయలేదు ?

Sri V. Krishnamurthy Naidu :— Advocate General is superior. Superior opinion can be obtained only from the Advocate General. అందుచేత అడ్వకేటు జనరల్ ఒపీనియన్ మొట్టమొదటి కేసులో ఎట్లా తీసుకోవడంజరిగిందో అట్లా మిగతా రెండింటిలోకూడా ఆయన ఒపీనియన్ ప్రకారం రివిజను పిటిషను ఫైలుచేయడం జరిగింది.

శ్రీ కొండాలక్ష్మన్ బాపూజీ :—స్పెసిఫిక్‌గా లా డిపార్టుమెంటు ఒపీనియన్ ఏమిటని.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—లా ఒపీనియన్ మొట్టమొదట రివిజను పిటీషను ఫైలు చేయాలని పి పి. చెప్పడం జరిగింది. పి పి. మూడు కేసులుకూడా ఫైలుచేయమని చెప్పారు. మూడు కేసులుకూడా ఒన్ పై ఒన్ అడ్వకేటు జనరల్‌కు పంపించాము. పంపిస్తే మొట్టమొదటికేసులో ఇంకా ఉన్నటువంటి

బొంబే అడ్వకేట్సు దగ్గరనుంచి ఒపీనియన్ను తీసుకొనివచ్చి ప్రేమలాల్ ఇచ్చిన తరువాత ఆయన అవి అంతా ఎగ్జామిన్ చేసి this is not a fit case for filing a revision petition అన్నారు. ఆయన ఒపీనియన్ ఇస్తే మిగిలిన రెండు కేసులు ఫైలుచేసారు. మొదటికేసు ఫైలు చేయలేదు.

Sri C V. K. Rao :—He went to Bombay and got the opinion.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ప్రేమలాల్ అనే ఆయను వాళ్ళ ఒపీనియన్ తీసుకొని వచ్చి సబ్‌మిట్ చేసాడు. In view of all these things the Advocate General examined all the opinion and said that there is no need to file a revision petition in this case and in another two cases, he agreed to file a revision petition.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా ఈ రాఘవేంద్రరావుగారు విత్‌డ్రా చేసుకొన్నది ప్రొటెస్టు చేయకముందా లేకపోతే ప్రొటెస్టు చేసిన తరువాతా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—దేనిని ప్రొటెస్టు చేయడం ?

Sri Syed Hasan :—Nothing particular about this case. 5,000 Takur Hariprasads should have been behind bars. The important thing is that the Chief Minister is directly involved in it. Is it a fact that the former minister has formed a special cell and they were interrogating the Chief Minister and he was about to be arrested? That question was shelved.

Sri V. Krishnamurthy Naidu :—It is not correct, Sir.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా ముఖ్యంగా వీళ్ళను సస్పెండు చేసినది ఇబ్రహింఅలీ అన్నారి because he is the President of the Welfare Fund. ఆయన ఇక్కడే ఉన్నాడు. Let him explain every thing. పబ్లిక్ ప్రాసిక్యూటరు సెపరేటు కోర్టు కావాలని అడిగినప్పుడు అది ఎందుకు ఇవ్వలేదు ? ఈ రాఘవేంద్రరావు ఇచ్చిన రిజిగ్నేషనులో అతను ఏమి కారణాలు చూపించాడు. ఎందుకు ఆయన రిజైన్ చేయవలసి వచ్చింది ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—రిజైను చేయడం కాదు అధ్యక్షా. గవర్నమెంటు విత్‌డ్రాచేసుకొన్నదని చెప్పాను. ఆయన రిపోర్టు అవసరంలేదనిభావించి we have not placed on the table of the House.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రిజైనుచేయవలసిన అవసరాలు ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—ఆయన చెప్పాడు కదా.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా చైర్మన్ చేసినటువంటి సస్పెన్షన్నును మేము క్వాష్చన్ చేయడానికి వీలు లేదని మినిస్టరుగారు చెప్పారు. అయితే ఈ చైర్మన్‌ను గవర్నరుగారు అప్పాయింటు చేశారా లేదా? గవర్నరుగారు అప్పాయింటు చేసేటప్పుడు కౌన్సిలు ఆఫ్ మినిస్టర్సు అడ్వయిజు ప్రకారం అప్పాయింటుచేయడం ఉంటుందా లేదా ? ఆ సందర్భంలో చైర్మన్

చేసేటువంటి పనులు గవర్నమెంటుకు ఎందుచేత జ్యూరిస్‌డిక్షను లేదని చెబుతున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—గవర్నమెంటుకు అధికారం లేదు అనేది మేము ఎగ్జామిన్ చేసిన తరువాతనే, లా ఒపీనియన్ తీసుకున్న తరువాతనే చెబుతున్నది. The Government has no power to intervene into the day to-day affairs of on independent body. It is an independent body and we cannot intervene in it.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—అధ్యక్షా, ఈ ఇన్‌స్టిట్యూషనుకు మంత్రులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఉండి గవర్నమెంటు పాట్రన్‌గా ఉన్నందున డిఫెన్సు ఆఫ్ ఎ ఒపీనియన్ లా డిపార్టుమెంటుకు అడ్వకేటు జనరల్‌కు ఉన్నందున వారు వాసు ఎమినెంటు లాయర్ ఫ్రమ్ అవుట్ సైడ్ ఈవెన్ సుప్రీం కోర్టుకు ఉన్నటువంటి అటార్నీ జనరల్ వారితో ఇంతకుముందుకూడా కన్సల్ట్ చేసినటువంటి ఘట్టాలు ఉన్నాయి. కాబట్టి ఈ కేసువిషయంలో అవుట్ సైడు అడ్వకేట్సును లేక అటార్నీ జనరల్‌ను కన్సల్టు చేసి ఒక వేళ రివైజుచేసే అవసరం ఉంటే ఆ విధంగా రివిజను పిటిషను ఇస్తారా ?

Sri V. Krishnamurty Naidu :—We thought that our Advocate General's opinion is supreme and there is no need to go for any other opinion than that of the Advocate-General.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దీనిపైన రెండుగంటలు డిస్కషన్‌కు అవకాశము ఇవ్వాలండి.

Mr. Speaker :—I have already told you to send a requisitio in writing.

## RURAL HOUSING SCHEME

355—

*953 Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will the Hon'ble Minister for Housing and Accommodation be pleased to state :

(a) whether a Seminar on Rural Housing took place at Ootacamund in May 1972 with the Central Ministers and State Ministers participating in the same;

(b) if so the decision taken;

(c) whether it is a fact that the Central Minister for Housing called for from the State Governments to submit proposals for rural housing during 1972-73 and 1973-74;

(d) if so, whether the proposals have been submitted; and

(e) whether a copy of the said proposals will be placed on the Table of the House?

The Minister for Housing and Accommodation (Sri L. Lakshmana Dass) :—(a) Yes sir.

(b) A copy of the conclusions and recommendations arrived at in the Seminars on Economics of Housing in Rural Development held at Ootacamund is placed on the Table of the House.

(c) Yes, Sir.

(d) Yes, Sir.

(e) It will be placed on the Table of the House during the present Session of the Assembly.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

With reference to item (b) of L. A. Q. No. 993 (Starred) [* 355]

Conclusions and Recommendations arrived at in the Seminar on Economics of Housing in National Development held at Ootacamund on 5th and 7th May, 1972.

CONCLUSIONS AND RECOMMENDATIONS

1. This Seminar emphasises that investment in Housing is an essential element in human resource development and so should be regarded as an integral component of the infrastructure of the economy.

2. At this state of the evolution of India's economy and in the context of planning for Development with Social Justice the Seminar holds that investment in Housing has to be treated as asset-forming rather than item of mere consumption expenditure.

3. The Seminar is of the view that the incremental capital output ratio in the Housing Sector can campare favourably with other sectors of the economy in the present state of technology and Housing should therefore receive a high priority in overall Planning.

4. The Seminar recognises that Housing in an under develo-ped country like India being labour-intensive is an effective activity for creating more employment both direct and indirect. Housing should, therefore be a major instrument in any strategy of tackling mass un-employment problem;

5. The Seminar calls upon Government to draw up a National Perspective Plan for Housing Covering a period of twenty years with a view to providing house for every family. As an integral part of the long term Perspective Plan, the Seminar calls upon Government to draw up a phased programme to provide houses for the houseless-poor in the next ten years.

6. Having taken note of the recept efforts of Government to provide house-sites for landless poor in the rural areas, the Seminar recommends that a massive Housing programme should be drawn up simultaneously;

7. Scientific Assessment of shortage of various categories of Housing in the Country should be made in the light of 1971 Census.

8. The Seminar is of the considered view that in any scheme of Redevelopment of Villages necessitated by the present pace of population growth and the Green Revolution, the Housing programme should find a central place.

9. The Seminar is of opinion that in view of the need for augmenting savings and mobilising new resources for investment in Housing, Special Purpose Financing Instituti ns which link motivation of savings to house-owner-ship require to be established.

10. The Seminar further recommends that with a view to enable exsisting financial institutions to play a larger role in Housing Development new facilities such as refinance, guarantee and insurance should be provided.

11 The procedure for securing financial assistance from L I.C. and Commercial banks for financing housing programme needs to be simplified considerably so as to facilitate easy access to institutional finance for Housing development.

12. The Seminar is of opinion that socialisation of urban and urbanisable lands is a potential instrument for mobilising additional resources for housing development. This will also ensure that the fruits of urban development accrue to the community.

13. The Seminar holds that any scheme of subsidisation of housing (explicit subsidies as well as implicit subsidies in terms of conditions of sale and of hire-purchase) should be so designed as to, favour the low income section of society. Rates of subsidy, if any should be progressively small for the middle and bigher income groups.

14. This Seminar emphasises that financial resources should be matched by corresponding supply of building materials as well as with improved construction techniques, so as to effect reduction in building costs. Towards this an industrial base should be created for production and supply of adequate volume of huilding materials.

15. Assessment of availability of building materials in the country and requirements in the next decade should be made and steps taken to augment them.

16. The Seminar recommends that Administrative measures should be taken to encourage the use of new building materials, substitute for scace materials and new construction techniques and to remove impediments in the way.

17. With a view to coordinate and utilise research in building techniques and cost reduction practices, the Seminar recommends more effective dis-semination of information by agencies like the National Buildings Organisation so as to bridge the gap between research and application. National Buildings Organisations should popularise new Building materials and techniques by putting up Demonstration houses in every district Centre.

18. This Seminar is of the opinion that Co-operatives have a useful role to play in programmes of housing development and maintenance of existing housing stock and so should be encouragep in all possible ways.

19. The Seminar recommends that separate managerial cadres should be created for guiding and managing housing Cooperative Societies for their efficient organisation and management.

20. In devising a mass rural housing programme this Seminar is of opinion that the Design for Living should reflect the conditions, and aspirations and good traditions of the respectiveregions of the country, keeping in mind the need for maintain-ing ecological balance.

21. Government should take steps to arrest the growing rise inprices of land fit for house building and ensure steady prices of building materials.

22. The Seminar considers that Corporate and public employers should give greater attention to housing their employees.

23. The Seminar is also of the view that irrespective of other public policies, the General Administration like the Revenue, Rural Development Departments and local authorities like Municipalities should streamline the rules for allotment of house sites and adopt the National Building Code so that individuals undertaking building house for self-use may not meet with impediments.

24. The Seminar emphasises that side by side with the building of houses, special attention should be directed to the provision of water supply and other amenities like drainage and other environmental factors contributing to healthy living.

25. The Seminar suggests that the draft Town and Country Planning Act should be adopted by all the States and specialised agencies like Housing Boards Improvement Trusts, Municipalities and Local Bodies should seek the assistance of the Town and Country Planning Departments and institutions wherever they exist so that housing may progress on orderly lines.

26. The Seminar recommends modifications in taxation and rent control policies of Governments, Central and State and of Local authorities so as to give fillip to investment of personal savings in houses for Low Income Groups.

27. The Seminar recommends that a High Powered Implementation Machinery should be set up by the Central and State Housing Ministries to implement the recommendations of this Seminar.

28. The Seminar recommends that the University Grants Commission and the Indian Council of Social Science Research should encourage Universities and Research Institutions to conduct depth studies in Economics of Housing so as to provide data and research support to housing programmes.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఈ టేబిల్ మీద పెట్టిన స్టేట్ మెంటులో, in item 5 you said:"The Seminar calls upon Government to draw up a National Perspective Plan for Housing Covering a period of twenty years with a view to providing house for every family. As an integral part of the long term Perspective Plan. the Seminar calls upon Government to draw up a phased programme to provide houses for the houseless poor in the next ten years." అన్నారు; మన రాష్ట్రములో హౌస్ లెస్ పూర్ ఎంతమంది ఉన్నారు? వచ్చే పదేళ్లలో ఈ స్కీము పూర్తి చేయాలంటే ఆ లెక్క ప్రకారము ఈ సంవత్సరము అంత డబ్బు కేటాయించడానికి ప్రభుత్వము పూనుకొన్నదా?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—మన రాష్ట్రములో ఇప్పుడున్న లెక్కల ప్రకారము 14 లక్షలమంది హౌస్ లెస్ పూర్ ఉన్నారని అంచనా ఉన్నది. అందుచేత దానిని గురించి వాళ్లందరికి హౌస్ సైట్సు ఇవ్వాలని చర్యలు తీసుకొంటున్నాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—హౌస్ సైట్సు కాదండి. ఇది హౌస్ లెస్ పూర్ కు హౌసెస్ ప్రొవైడ్ చేయుటకుగాను ఉన్నటువంటిది. కాబట్టి 14 లక్షలమందికి 10 ఏళ్లలో పూర్తిగా వారందరికి ఇళ్లు ప్రొవైడ్ చేయాలంటే సంవత్సరానికి లక్షా చిల్లర కావలసియుంటుంది. కనుక దానికి కావలసిన డబ్బుకొరకు ఏమి చేసినారని?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ముందు వాళ్లకు ఇళ్లస్థలాలుకూడ లేవు. కనుక మొదటి స్టెప్ లో, మూడేళ్లలో వాళ్లకు హౌస్ సైట్సు ఇవ్వాలని నిర్ణయము చేసుకొన్నాము. తరువాత చౌకగా ఇళ్లు కట్టడానికి ఆలోచన చేస్తున్నాము. అయిదవ ప్లానులో దానికి కావలసిన డబ్బు, అయిదు వేలు కోట్లు రూపాయలు పెడతామని అంటున్నారు. అది చేసేటట్లయితే ఈ పదేళ్లలో చేయడానికి ఏదైతే రెకమెండ్ చేశారో దానినికూడ ఆలోచిస్తున్నాము.

### Strike of workers of outer Harbour at Vizag.

356—

*331 Q.—Sri M. Nagi Reddy:—Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether the Government are aware of the fact that the workers attending to the construction work of outer harbour at Visakhapatnam went on strike from 20th March 1972;

(b) the reasons for the strike; and

(c) whether any steps were taken by the Government to settle the same, if so the result of the same?

The Minister for Labour (Sri T. Anjiah):—(a) About 155 workers employed under M/s. Continental Construction (Private) Limited, Visakhapatnam contractors engaged in the construction of wharfs and Jetties, Outer Harbour Project, Visakhapatnam Port, struck work from 21-3-1972.

(b) The workers went on strike demanding reinstatement of six dismissed workers.

(c) The strike was called off on 27-3-1972 following an understanding reached between the parties at the instance of the Assistant Labour Commissioner (Central), Visakhapatnam. The State Government are not the appropriate Government in relation to this undertaking for taking action under the Industrial Disputes Act, 1947.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అయిదుగురిని రిట్రెంచ్ చేస్తే స్ట్రయిక్ చేసినారని ఇన్ఫర్మేషన్. మళ్లీ వారిని రీ ఇన్‌స్టేట్ చేసినారా ?

శ్రీ టి. అంజయ్య :—ఇన్ఫర్మేషన్ ఉన్నది అదేనండి.

## Strike of Dock Labour Board Workers

357—

*462 Q.—357—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether the Dock Labour Board Workers in Vizag went on lighting strike on 1-4-1972 ;

(b) if so, the reasons therefor ; and

(c) the action taken by the Government to settle the matter ?

Sri T. Anjaiah :—Answer to (a). (b) & (c)

About 3218 dock workers of the Dock Labour Board, Visakhapatnam struck work from 1st April 1972 protesting against the manhandling of the Foreman of M/s. South India Corporation (Agencies) Private Limited by the Jawans of Central Industrial Security Force at the Visakhapatnam Harbour-gate. As the Dock Labour Board, Visakhapatnam is the Central Board, the Assistant Labour Commissioner (Central) Visakhapatnam intervened in the matter and the strike was called off following the settlement on 7-4-1972 and the workers resumed duty on 8-4-1972. The issue regarding the entitlement of relief to workers for the strike period has been referred to arbitration of the Labour Commissioner (Central).

## Ballot System for the Election of Union Leaders in Industries

858—

*677 Q.—Sri M. Nagi Reddy :—Will the Hon'ble Minister for Labour be pleased to state :

(a) whether the Government propose to introduce Ballot system for electing union leaders in the industries ;

(b) if so, when ; and

(c) if not, the reasons therefor?

Sri T. Anjaiah —(a) (b) & (c) According to the provisions of Trade Union Act, the constitution of the union has to provide certain matters, and one such matter being the election of Office Bearers. The constitution of union is formed by the

members themselves in the General Body meeting. In what manner the election is to be held, therefore mainly is then concern of the members and the Government have no say in the matter. Some Unions have held elections and some by show of hands.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— ఇప్పుడు ఒక యూనియన్‌లో ఆ యూనియన్ లీడర్ల ఎన్నికల విషయంలో గాని, లేకపోతే ఒక ఇండస్ట్రీలో 2, 3 యూనియన్లు ఉన్నప్పుడు, ఈ యూనియన్ ఎన్నికల విషయంలో చాలా తగాదాలు వస్తాయి. కాబట్టి రెండు యూనియన్లు ఉన్నప్పుడు, వాటికి సీక్రెట్ బ్యాలెట్ పెట్టడానికి ప్రభుత్వము సరియైన బిల్లును తీసుకొనివస్తున్నదా ?

శ్రీ టి. అంజయ్య :— ఈ సీక్రెట్ బ్యాలేట్ గురించి, ఇది సెంట్రల్ సబ్జెక్ట్. మేము ప్రయత్నం చేయాలి, దానికి సెంట్రల్ గవర్నమెంటు ఒప్పుకోవాలి. మేము కూడ వారికి చెప్పుతున్నాము. ఇప్పుడు అజంజాహి టెక్స్టయిల్ మిల్సు వారు దీనికి ఒప్పుకొన్నారు. మరి ఎవరైతే ఒప్పుకొన్నారో అక్కడ వాళ్లకు సీక్రెట్ బ్యాలెట్ పెట్టవచ్చు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— 2, 3 యూనియన్లు ఉన్నప్పుడు, ఒకటి ఒప్పుకోవచ్చు, రెండవది ఒప్పుకోకపోవచ్చు దానికి. కనుక అది కంపల్సరీగా పెట్టడానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ టి. అంజయ్య :— వారికి కూడ తెలుసు, ఇది సెంట్రల్ సబ్జెక్టు అని. ఇప్పుడు ఏదైనా బిల్లు ఇక్కడ పాస్ అయినా గాని, సెంటర్‌లో ఒప్పుకోరు. అల్ ఇండియా లెవెల్‌లో ఎ. ఐ. టి. యు. సి; ఐ. ఎన్. టి. యు. సి. అండ్ హెచ్. ఎం. ఎస్. వాళ్లు ఒక కొత్త ఫార్ములా తయారు చేస్తున్నారు. అది వచ్చిన తరువాత మెంబర్సుకు తెలియజేస్తాము.

359— LOWER MACHKHUND PROJECT

*1002 Q.—Sri M. Nagi Reddy :—Will the hon'ble Minister for Power and Women Welfare be pleased to state :

(a) whether there is any proposal with the Government to take up the construction of Lower Machkhund Project on Machkhund Sileru River ; and

(b) if so, when it will be commenced ?

The Ministers for Power (Smt. B. Jayaprada) :— (a), (b) :—The proposal relating to investigation, execution and Operation and maintenance of the Machkhund Lower project is under correspondence with the Government of Orissa. After both the Governments come to an agreement regarding the shaing of the cost and benefits from the project, the scheme will have to be investigated and the clearance of the Government of India should be obtained before the work on the project is commenced.

'ఏ' అండ్ 'బి'—దిగువ మచ్‌ఖండ్ ప్రాజెక్టు అమలు, పనిచేయడం, నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదన గురించి ఒరిస్సా ప్రభుత్వముతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడుతున్నాయి. ప్రాజెక్టునుంచి వచ్చే ప్రయోజనాలను పంచుకోడానికి

సంబంధించి రెండు ప్రభుత్వాలు అంగీకరించిన తరువాత పథకము దర్యాప్తు చేయవలసిఉంటుంది. ప్రాజెక్టు పని ప్రారంభించడానికి ముందు భారత ప్రభుత్వము యొక్క అమోదాన్ని పొందవలసియుంటుంది.

## SANDWICH COURSES IN POLYTECHNIC COLLEGES

860—

*737 Q.—Sri V. Srikrishna (Mangalagiri):—Will the hon'ble Minister for Technical Education be pleased to state:

(a) whether the Government propose to start Sand-wich Courses in the Polytechnic College in the State; and

(b) if so, in which institutes.

The Minister for Technical Education (Sri A. Madan Mohan):—(a) & (b) The Government have started five sandwitch Diploma Courses in the following subjects at the Government Polytechnic, Hyderabad during the year 1971-72 with an annual intake of 120 under the Indo-U.S.S.R. Credit Agreement of 1966:

| Course | Specialities |
| --- | --- |
| (1) Power | (1) Power Stations-Net Works and Designs. |
| | (2) Electrical Machine Building. |
| (2) Radio-Electronics. | (1) Production of Radio Apparatus. |
| | (2) Industrial Elec.ronics and measurements. |
| | (3) Manufacture of Radio Components. |

## MATTER UNDER RULE 341

### re: DEATHS DUE TO CHOLERA IN AMADALAVALASA

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఆమదాలవలస గ్రామంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ వున్నది. కాబట్టి అక్కడఎక్కువగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీసుకూడ స్థాపించడం జరిగింది. అది 20 వేల జనాభా ఉన్నటువంటి మేజరు పంచాయతీ. ఈ రోజు వరకు వర్షాభావంవల్ల వారికి మంచినీళ్లు దొరకక పాడుబడిన బావులలోని నీరు త్రాగడం కారణంగా కలరా కూడ ఆ ప్రజలకు అటాక్ అయి ఇప్పుడు కొన్ని డెత్స్ కూడ సంభవించినాయని ఛీఫ్ మినిస్టరుగారికి, హెల్త్ మినిస్టరుగారికి టెలిగ్రామ్సు కూడ రావడం జరిగింది. అందువల్ల ఈ విషయమై పబ్లిక్ హెల్త్ మినిస్టరుగారు తగు చర్య తీసుకొని ఒక స్టేట్ మెంటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

Sri Mohd. Ibrahim Ali Ansari:—The District Medical and Health Officer, Srikakulam has been contacted on Trunk Call regarding the cholera outbreak in Amudalavalasa. It has been stated that from 3-7-1972 to 20-7-1972 there have been 12 attacks and two deaths. 4 samples have been sent for culture. One case has been reported as negatives of cholera and the results of other samples are awaited. The population of the affected area is about 1550 out of which for 1949 Anti-cholera inocculation has been done. All preventive measures such as disinfection etc. has been taken and the

District Medical and Health Officer, Srikakulam has visited the area on 18-7-72 and returned yesterday. He further stated that there are no cases on 19th and 20th July 1972. Only two villagers are effected round about Amudalavalasa and Porukundvaripalem. Besides two villages, boarderers villagers have reported of Gastroentisis. The District Medical Health Officers, Srikakulam has been asked to furnish detailed information regarding the outbreak and the action taken for controlling the epedemic in Srikakulam District.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re*: Failure of the City Police to apprehend the persons responsible for the murder of the Reception Officer, Jubilee Hall on 21.5.72

Sri Syed Hasan:—This is about the murder of a very innocent person. He was very popular amongst the Government. Even Pandit Jawaharlal Nehuru used to like him for his services. In a very peculiar circumstances he was murdered and his dead body was found in Himayatsagar, 10 to 12 miles from here. Already 2 months have passed, yet no investigation has been completed or no one has been caught hold of. It is a known fact that every one knows that in Amera Comptroller's Office about Rs. 5lakhs embezzlement has taken place. He was in the know of certain things. They wanted to see that he agrees to this embezzlement and when then they did not find that he was not agreeable to that, they wanted to get rid of this man. The Assistant Comptroller is involved in this directly. But no action has been taken against this person. Sarvasri Sham Sunder, Mallikarjun, Mahmood Ali are directly involved in this murder. No interrogation has also been made. only the innocent persons are being subjected to interrogation. The Government has been a silent spectator of all these things. They have not issued any orders regarding this investigation. As you know, the delay always causes injustice and the culprits will take advantage of this delay. I hope that the Government would, not in the routine reply, take very prompt and immediate action against those who are concerned with this.

Sri V. Krishnamurthy Naidu :—I assure him that proper action will be taken and see the police investigation is completely done, as early as possible and also proper justice is got, as suggested by Mr. Syed Hasan.

Sri Syed Hasan:—There is no suspension of the officers concerned.

شری سلطان صلاح الدین اویسی - ابتک اس سلسلہ میں کیاکارروائی کئے ہیں یہ تو سمجھائیے -

Sri V. Krishnamurthi Naidu—The matter in under invesfgation.

شری سلطان صلاح الدین اویسی - پوسٹ مارٹم رپورٹ میں کیا ہے وہ آپ نے نہیں بتایا -

مسٹر اسپیکر - ابھی انویسٹیگیشن میں ہے-

شری سلطان صلاح الدین اویسی - پوسٹ مارٹم کیا ہے-

(جواب نہیں دیا گیا-)

Sri V. Krishnamurthy Naidu :—Sri Riazuddin Ahmed, the so of the deceased gave a complaint that Shri Fazlur Rehman had left his house at New Malakpet at about 1700 hours on 21-5-1972 and did not return home. On that a case under 'man-missing' was registered at Chaderghat Bridge P. S. and investigation was taken up at once by the Central Crime Station, Hyderabad. An unknown dead body was found floating at 1000 hours on 22-5-1972, at Osmansagar Tank (Gandipet) under Narsingi Police Station limits of Hyderabad District. Narsingi Police registered a Case in Crime No. 21/72/U/s 174 Cr. P. C. and took up investigation. The dead body of the deceased was sent for postmortem examination to the Osmania General Hospital. On information, the complainant and the City Police went to Osmania General Hospital. The Complainant, and his relations identified the dead body as that of Fazlur Rehman. To that extent, the man-missing case was settled. Investigation is being done by the Hyderabad District Police with the assistance of the Hyderabad City Police. Unfortunately, investigation made so far has not yielded any clues as to the cause of death of the deceased.

An amount of Rs. 500 was paid to the family of the deceased.

Mr. Speaker :—The second calling attention notice will be answered by the Social Welfare Minister. Do you (Smt. Eswari Bai) want that it should be answered by the Concerned Minister only.

Smt. J. Eshwari Bai :—Yes.

Mr. Speaker :—So I will postpone.

## PRESENTATION OF A PETITION

re: Theft of 44 Indian miniature paintaings at Salarjung Museum.

Sri Syed Hasan :—On behalf of 65 persons belonging to Salar Jung Museum I beg to lay on the Table a petition regarding the theft that had taken place and the malpractices prevailed in the Salar Jung Museum, which is a National Museum. It belongs to us and on certain conditions, it was allotted to the Centre. It belonged to stately persons and it would be looked after by the Committee. The members of the Board are nominated by the State Government. Therefore we cannot easily go away with the fact saying that it belongs to the Central Government. In private matters, if theft has taken place in my house, it is the duty of the Government to look after it. In such a matter of National Museum where things have been taken out from that museum, still, no action is taken. There is

a person named Varma who is hand in glove with the Director of the Museum. He is being let loose. No action has been taken, I hope against such a person. I hope that the Minister would refer to the Governor who is the Chairman and take appropriate action.

Mr. Speaker:—I would like to refer to the rule also. There is a procedure laid down mentioning the rule. There should be no discussion at this stage.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1972-73: VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XX—Agriculture-Rs. 10,49,32,300

" XXII-Animal Husbandry-Rs. 5.95,52,000

" XLVI-Capital Outlay on Schemes of Agricultural Improvement and Research—Rs. 3,70,000

" LV-Capital Outlay on Schemes of Government Trading-Rs. 24,17 15,400

" XXI-Fisheries..Rs. 1,31,78,700

" XL-Forest Department—Rs. 5,71,76,200

" LIII-Capital Outlay on Forests—Rs. 3.00,000

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, నేడు దాదాపు 7 డిమాండ్సు కలిపి ప్రవేశపెట్టినారు. అగ్రికల్చర్ డిమాండుమీద నిన్న గౌరవసభ్యులు తమ అభిప్రాయాలు చాలవరకు వెల్లడించారు. ఈ అగ్రికల్చర్ డిమాండులోనే అగ్రికల్చర్ యూనివర్శిటికి సంబంధించిన డిమాండ్ కూడ యున్నది. ఆ అగ్రికల్చర్ యూనివర్శిటికి సంబంధించిన విషయం యింతవరకు మన హౌస్‌లో ఒక పర్యాయం రావడం దాని భోగట్టా, ఆ మేనేజింగ్ కమిటి చైర్మన్‌గారు, వైస్ ఛాన్సలర్ గారి వ్యవహారాలలో యిక్కడ నుంచి సభ్యులు ప్రశ్నించడం, దానికి సంబంధించిన పూర్తి వివరాలు హౌస్‌ముందు ఉంచుతాము అని గౌరవనీయులైన మంత్రిగారు శెలవిచ్చారు. కాని యింతవరకు అది పెట్టలేదు. కనీసం ఈ హౌస్ అడ్జర్న్ అయ్యేలోగా అది హౌస్‌లో టేబిల్ మీద పెట్టవలసిందని తమద్వారా వారిని కోరుతున్నాను. ఈ అగ్రికల్చర్ వ్యవహారంలో ముఖ్యంగా రసాయనిక ఎరువుల వ్యవహారం చాల కలుషితం అయింది అన్న సంగతి శాసనసభ్యులందరు చెబుతున్నప్పటికి మంత్రిగారు కాని లేదా ముఖ్యమంత్రిగారు గాని కనీసం ఈ విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకోకపోవడం చాల విచారకరమైన విషయం. సంచులలో నుంచి ఫర్టిలైజర్ తక్కువ మోతాదు పెట్టి విక్రయించడం. బ్లాక్‌మార్కెట్‌లో డబుల్ రేట్స్‌కు విక్రయించడం యిలాంటి విషయాలు అనేకపర్యాయములు ఈ సభ ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి, చీమ కుట్టినట్లు అయినా ఆ విషయంలో శ్రద్ధ తీసుకోకపోవడం అంటే నిజంగా ఈ శాసనసభలో జరిగే చర్చలను ఈ మంత్రివర్గం గౌరవిస్తున్నదా లేక వీరు ఏదో ఆటపిల్లలులాగా వచ్చి మాట్లాడిపోతే సరిపోతుంది. వీరు ఏమి మాట్లాడినా మనకు పట్టదు. మనం మన అవసరాలు, మనకు తోచిన

రకంగా పరిపాలన సాగించడం కర్తవ్యం అని ప్రభుత్వం భావించిందా అని నేను అనుమానపడుతున్నాను. సామాన్యరైతు నుంచి పెద్ద రైతువరకు కూడ సంబంధించిన వ్యవహారం. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం అలక్ష్యం చేయక ఫర్టిలైజర్స్ విషయంలో నిపుణులను ఏర్పాటు చేసి అయినా కనీసం యిక మీదట యీలాంటి బ్లాక్‌మార్కెట్‌గాని కల్తీలుగాని లేకుండాచేసి సామాన్యరైతులు పడుతున్న బాధల నుంచి విముక్తి చేయవలసిందని కోరుతున్నాను. కోటాను కోట్ల రూపాయలు ఎక్స్‌పెరిమెంట్స్‌కొరకు అని, దానికి సంబంధించిన ఉద్యోగుల వేతనాలకొరకని ఖర్చుపెడుతున్నాము. నిజంగా వీరు గ్రామాలకు వెళ్ళి ఆధునిక పద్ధతులు బోధిస్తున్నారా ఆ రైతులకు? ఈ పద్ధతుల ద్వారా పంటల అభివృద్ధి చేసుకోవచ్చు, రెట్టింపు చేసుకోవచ్చునని చెబుతున్నారా? దురదృష్టకరమైన విషయం ఏమంటే వారు ఆ జోక్యానికి పోవడంలేదు. ఏ అమెరికా నుంచో వారు వచ్చినప్పుడు టంగ్ పైజామాల లాంటి ట్రౌజర్స్ తయారు చేసుకొన్నారు. వి. ఎల్. డబ్ల్యు. దగ్గర నుంచి గెజిటెడ్ ఆఫీసర్, పై ఆఫీసర్ వరకు టంగ్ పైజామాలు తొడిగిన వారే. ఈ ఆఫీసర్‌లు ఎండకాలంలో వచ్చి భూములు చూడ డానికి వీలు ఉంటుంది. వర్షాకాలంలో ఆ బురదలో ఆ టంగ్ పైజామాలు పైకి తీసుకోలేరు. ఆ బురదలో నడవలేరు. ఈ పరిస్థితులలో ఉన్న ఈ వ్యవసాయశాఖ దేశానికి గొప్పగా చేస్తుంది అంటే అది అనుమానాస్పదమైన విషయం. నిన్ననే ఫుడ్ గ్రెయిన్స్ విషయంలో జరిగిన చర్చల ద్వారా మనకు అర్థం అయింది. ఈ వ్యవసాయశాఖ తగలబెడుతున్న డబ్బు రాష్ట్రంలో తిండి కొరత చేసి దేశంలోని ప్రజలు మన వైపు హీనంగా చూసే పరిస్థితికి తీసుకువచ్చినదని ఈ ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను. భవిష్యత్‌లో అయినా ఈ శాఖను పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నది. నామకః దేశంలో ప్రచార సాధనం కోసం ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంటును పెట్టుకోవడం తప్పు. అట్లా కాకుండా ప్రాక్టికల్‌గా దేశానికి ప్రజలకు ఉపయుక్తంగా ఉండేటట్లు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. గౌరవ నీయులైన మంత్రిగారు తమ ప్రాంతంలో ఉండే భూములపై, పండిస్తున్న పెద్ద పంటలు మిగతా ప్రాంతాలలో పండుతున్నాయని అనుకుంటే పొరపాటు. ప్రత్యేకించి తెలంగాణ ప్రాంతంలో చిన్న చిన్న కుంటలు, చెరువుల క్రింద చవుడు భూములలో ప్రజలు ఎంతో యమ యాతన పడవలసిన పరిస్థితి ఏర్పడ్డది. ఆ చవుడు భూములలో ఏదైనా ధాన్యం పండించగలిగే అవకాశం ఉన్నదా అని అటువంటి పరిశోధన చేసి ప్రజలకు ఉపయోగం చేశారా అంటే యింతవరకు చేయలేదు అన్న సంగతి సుస్పష్టం. మంత్రిగారు కృష్ణా జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలను దృష్టిలో పెట్టుకొని ప్రొడక్షన్ బాగా అవుతున్నదని, నాశాఖ చాల బాగా చేస్తున్నదని అను కుంటే చాల తప్పు. ఆ విధంగా కాకుండా థర్డు క్లాస్‌కు చెందిన మాగాణి భూముల విషయంలో ప్రత్యేకించి శ్రద్ధ తీసుకొనేదానికి అగ్రికల్చర్ డిపార్టుమెంటు మీద ఒత్తిడి తీసుకురావలసిందిగా నేను కోరుతున్నాను. మీరు ప్రతిరోజు రేడియో ద్వారా 5 నిముషాలు సమాచారం అందజేసినంతమాత్రం చేత ప్రొడక్షన్ ఎక్కువ అవుతుంది, అని భావిస్తే అది పొరపాటు. అది వినేవారు చాల తక్కువ మంది. విన్నా కూడ వెంటనే అమలు చేస్తారా అంటే మా మాటలు విని మీరు ఎంత అయితే

అమలు చేయగలుగుతున్నారో ఈ రోజులలో రైతులు కూడ మీ రేడియో మాటలు విని అంతే అమలు చేయగలుగుతున్నారు. అది కాదు పద్ధతి. కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి వ్యవసాయానికి సంబంధించిన విధానాలు, క్రొత్త పద్ధతులు కరపత్రాల ద్వారా వేయించి పంచిపెడుతున్నాము అన్నారు. కాని అవి మీరు వేసిన మూడుసంవత్సరాలకు గాని పంచాయితీ సమితులకు రావడం లేదు. మీరు ఈ రకంగా చేయడం ద్వారా ప్రజలకు ఏ విధమైన సహాయం చేస్తున్నారో నాకేమి అర్థం కావడం లేదు. క్రొత్త రకమైన వరివంగడాలు తెస్తున్నారు. ఇంతకుముందు క్వశ్చన్స్ సందర్భంలో అడిగినప్పుడు— అన్ని సప్లయిచేసినాము, పోయినాయి అని అన్నారు. మా దురదృష్టం పొట్లాలు చూస్తాము అంటే దొరకలేదు. మా ప్రాంతంలో తాలూకా హెడ్ క్వార్టర్ లో ఆ పొట్లాలు శాంపిల్స్ ఎట్లా ఉంటాయో చూద్దాము అంటే కనపడ లేదు. డిశంబరులో యిస్తారేమో వచ్చే సంవత్సరానికి పనికివచ్చేవి. ఏవైతే సీడ్ రైతులకు సప్లయిచేస్తున్నారో ఆ సీడ్ ఓపెన్ మార్కెట్ లో ఖరీదుచేసుకొని వెళ్లి ప్రోగ్రెసివ్ కల్టివేటర్ దగ్గర తీసుకువచ్చాము అని బోగస్ కాజేస్తున్నటువంటి మీ అధికారులు చేస్తున్న దుర్మార్గాలను అరికట్టాలి. ఆ విధంగా అరికట్టకపోయి నట్లయితే ఈ రాష్ట్రంయొక్క ప్రభుత్వంయొక్క పరపతిని పోగొట్టినవారు ● వుతారని హెచ్చరిక చేస్తున్నాను. ఓపెన్ మార్కెట్ లో తెచ్చిన ధాన్యం దాదాపు ¼వంతు తాలుపొడి ఉంటుంది. దానిలో బెరుకులు ఉంటాయి. ఈ ధాన్యం మేము ఖరీదుచేసి కష్టపడి తెప్పిస్తున్నామని సామాన్యంగా మార్కెట్ లో దొరికే ధరకంటె 5, 6 రూపాయలు హెచ్చింపుధరతో ఒక్కొక్క క్వింటాల్ విక్ర యిస్తున్నారు. ఇవన్నీ మీ దృష్టికి రావడంలేదా? ఏ ప్రోగ్రెసివ్ కల్టివేటర్ దగ్గర యివి ప్రోగుచేశారని నేను అడుగుతున్నాను. వరి వంగడాలలో చాల ఎక్కువ పంటలు పండించేవి తీసుకువచ్చారు. వాస్తవమే. వాటిని ప్రచారంలో మాటలద్వారా చెప్పి లాభం లేదు. వి. ఎల్. డబ్ల్యు. ఉన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఉన్నారు. వీరందరు బత్తాలు జీతాలు తినడానికి బ్లాక్ లో కూర్చో డానికి సరిపోతున్నారు. కాని గ్రామాలలో వెళ్లి వారానికి ఒక పర్యాయం వి.ఎల్.డబ్ల్యు, నెలకు ఒకపర్యాయం అగ్రికల్చర్ అసిస్టెంట్ వెళ్ళి వాటి పరిస్థితి చూసి సక్రమంగా రైతులు మనం చెప్పినప్రకారంగా నాట్లు వేస్తున్నారా? పెస్టిసైడ్స్ వాడుతున్నారా అనే సంగతి విచారించడం లేదు. ప్రజలయొక్క డబ్బును అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ దుర్వినియోగపరుస్తూ తిండిలేకుండా అలమ టింపచేసే పరిస్థితిని ప్రజలు క్షమించరనేది గుర్తుంచుకోవలసిందని చెవుతున్నాను.

ఆగ్రో యిండస్ట్రీస్ వ్యవహారం మనకు తెలుసు. ఆగ్రో యిండస్ట్రీస్ వారు బోరింగ్ మెషిన్స్ గాని, బుల్ డోజర్స్ గాని వస్తే అవి ఎంత లాభసాటిగా ఉంటుం దనేది ప్రశ్నల సందర్భంలో అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆబోతులను పెంచినట్లు పెంచే ఈ డిపార్ట్ మెంటును ఎందుకు పెట్టారు అని అడుగు తున్నాను. ఒక సామాన్య రైతుకు అందుబాటులో లేనటువంటి ఈ డిపార్ట్ మెంట్ మీద కొన్నిలక్షలు కోట్లరూపాయలు తగలబెట్టి ఎందుకుప్రజలడబ్బును దుర్వినియోగం

చేస్తున్నారని అడుగుతున్నాను. ఇది ఏ ముఖ్యమంత్రిగారికో, లేదా ఆశాఖకు సంబంధించిన మంత్రిగారికో, వెనకటికి రాజులు నవాబుల యొక్క ఆస్తిగా ఉండినటువంటి డబ్బు కాదు. ప్రజలు చెమటోడ్చి మీకు చెల్లిస్తున్న డబ్బు. ఆ డబ్బును నిర్దాక్షిణ్యంగా ఈ ప్రకారంగా చేసినట్లయితే యిది ప్రజలు క్షమించరు అన్న సంగతి వారు గుర్తుంచుకోవాలి. ఆగ్రో యిండస్ట్రీస్ వ్యవహారంలో ప్రజలకు ఏమాత్రం విశ్వాసం లేకుండా పోతోంది. ఈ విషయంలో చర్యతీసుకొని ప్రజలకు అందుబాటుకొరకు, రైతులకు అందుబాటుకొరకు ఏదైతే నిర్ణయించారో ఆ నిర్ణయం ప్రకారం వారిమీద ఏ మాత్రం దయాదాక్షిణ్యాలు లేకుండా సక్రమంగా అందుబాటులో ఉండేటట్లుగా చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. బలవర్ధకమైన ఆహారం కావాలి. అలాంటి ఆహారం యివ్వడం ద్వారా ప్రజలు బాగుపడతారు అని ఒకవైపు మనమే ప్రచారం చేస్తున్నాము. మన డిపార్ట్ మెంట్ కు కొన్ని లక్షలు యిచ్చి ప్రచారం చేయిస్తున్నాము. కాని పాలు ప్రోగుచేసి డెయిరీఫారమ్స్, చిల్లింగ్ సెంటర్స్ ద్వారా యిచ్చే పాలు, బలవర్ధకమైన ఆహారం అని భావిస్తే చాల పొరపాటు. మీరు యిస్తున్నపాలు, పాలపొడి కలిపి నీళ్ళలో వేసి యిస్తున్నపాలుతప్ప నిజమైనపాలుమాత్రం సప్లయి చేయడం లేదు. రైతుల దగ్గర 45 పైసల నుంచి 50 పైసల వరకు ఒక లీటర్ కొంటారు. అది హైదరాబాద్ సిటికి తెచ్చి 124 పైసలకు ఒక లీటర్ విక్ర యిస్తున్నారు. ఇంతకంటె బ్లాక్ మార్కెట్ చేసే వర్తకుడు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నిస్తున్నాను. ఒక్కొక్క లీటర్ మీద 70, 80 పైసలు హెచ్చుగా పెడుతున్నారో అది మీ విలాసాలకొరకు, మీ అధికారుల యొక్క విలాసాల కొరకు, మీ అధికారులు వేసే టి.ఎ.ల కొరకు, డి.ఎ. ల కొరకు ఉపయోగించు కొంటున్నారుగాని ఆ బ్లాక్ మార్కెట్ చేసే లాభం ప్రభుత్వంలో అయినా జమ అవుతున్నదా అంటే అదేమి కావడంలేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—పాలు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని తమరు తెలవిస్తున్నారు. ఏమైన అర్థం ఉండాలి.

శ్రీ కె. రంగదాస్ :—లీటర్ కు రైతుకు ఎంత డబ్బు యిచ్చి కొంటున్నారు? అదే లీటర్ హైదరాబాద్ సిటిలో ఎంతకు అమ్ముతున్నారు? 125 పైసలకు ఒకలీటర్ పాలు హైదరాబాద్ లో అమ్ముతున్నారు. మీరు ఎంత డబ్బు యిచ్చి కొంటున్నారో చెపితే అది బ్లాక్ మార్కెటో, వైట్ మార్కెటో మరొకటో తెలుస్తుంది. ఆబోతులని పల్లెలలో బ్లాకుల నుంచి అప్పుడప్పుడు సబ్సిడి యిస్తారు. నేను ఒక బ్లాక్ విషయం చెపుతాను. ఆబోతుకొరకు 500 రూపాయలు గవర్నమెంట్ యిస్తున్నది. 500 రూపాయలు వారు పెట్టుకోవాలి. ఒకరిపేరుమీద యిచ్చినట్లుచేసి ఈ అధికారులు అందరువెళ్లి దర్జాగా డిన్నర్ చేసుకొని వస్తున్నారు. ఆబోతు లేదు. వాటికి కంట్రిబ్యూషన్ లేదు. ఆబోతుల పేరున అధికారులు అంతా వెళ్లి 500 రూపాయలు ఖర్చుపెట్టి ఫస్ట్ క్లాస్ డిన్నర్ ఒక రోజు చేసుకొని వస్తున్నారు. ఎన్ని బ్లాక్స్ కు అయితే ఆబోతులు యిచ్చారో ఆ బ్లాక్ లలో కనీసం 1/4 ఆబోతులు అయినా ఉన్నాయా అనే సంగతి పరిశోధన చేయండి.

వేయించండి. నేను సాబిత్ చేయిస్తాను. అని ఈ సభలో తెలియజేస్తున్నాను. అటువంటివారిమీద కఠినమైనచర్య తీసుకొని వారిని తినడానికి దేశంమీద వదిలిపెట్టకండి. అవసరంఅయితే మీ ఆఫీసులలో పెట్టుకోండి. ఆఫీసులలో పని చేయించండి. కాలేజీనుంచి రాగానే పెద్ద పెద్ద పోస్టులు యిచ్చి అమ్ముకొనేపరిస్థితి ఎందుకు తీసుకువస్తారని నేను తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈలాంటివిషయాలలో జాగ్రత వహించవలసిందని కోరుతున్నాను. ఆటవిక జాతులవారు తిండికి గుడ్డకూలేక తిరుగుతున్నారు. అడవులలోవుండే ఫలసాయం సహకార సంఘాలద్వారా వారికి యివ్వాలన్నప్పటికినీ అధికారులు వారిమీద దయతలచి చేయడంలేదు. అధికంగా 500 మంది 600 మంది కోయలు చెంచులు ఉన్నచోట్ల చింతచెట్ల ఫలసాయం అనుభవించడానికి వారికీ ఒక జి. ఒ. ద్వారా అవకాశం కలుగజేయాలని కోరుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు మత్స్య పరిశ్రమగురించి చాలా ఇంటరెస్టింగుగా మాట్లాడారు. అందులోనూ రొయ్యలంటే చాలా యిష్టంగా అందరూ మాట్లాడారు మన దేశంలో వున్న డిమాండుకు సరిపడునంతగాకూడా మనకాచన్ ఉండటంలేదు. ఫారిన్ డిమాండ్ కూడా దీనికి బాగాఉండటంవల్ల యిందులో యిబ్బంది కలుగుతున్నమాటకూడా వాస్తవమే. అందువల్ల యీ ఫిషరీస్‌ను ఇంకా ఎక్కువ డెవలప్ చేయాలనే ఉద్దేశంతో విదేశీమారక ద్రవ్యంకూడా వస్తుంది కాబట్టి యింకా ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వంతోకూడా గట్టిగా ప్రయత్నంచేసి అనేక కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. తడనుంచి ఇచ్ఛాపురంవరకూ వేయికిలోమీటర్స్ దూరంగల తీర ప్రాంతం ఉన్నది. 30 కిలోమీటర్స్‌వరకూకూడా సమానభాగంగా మనం వాడుకోడానికి అవకాశ మున్నది. దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్స్ వైశాల్యంగల సముద్ర జలాలలో ఉన్న జలసంపదను మనం పూర్తిగా వినియోగించుకొనడానికి అవకాశం ఉన్నప్పటికీ మనం వాడుతున్నదీ చాలాతక్కువేనని చెప్పాలి. మనకున్న సముద్ర సంపదలో మనం వాడుకుంటున్నది 5 శాతంకంటేకూడా తక్కువే ఉంటుందని చెప్పవచ్చు. మెరీన్ ఫిషరీస్‌ను మనం యింకా డెవలప్‌చేయడానికి మనకున్న డబ్బు చాలాతక్కువ. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ సహాయంతో కొన్ని కార్యక్రమాలు అమలుచేయాలని ప్రయత్నంచేస్తున్నాము. వైజాగులో ఔటర్ హార్బర్ కట్టుతున్నారు. దాని ప్రక్కనే ఫిషింగ్ హార్బర్ కూడా కట్టాలనే ఆలోచనఉన్నది. ఇప్పుడు మనబోట్లు లోపలకు రావాలంటే అపోర్టు అథారిటీస్ పర్మిషను యివ్వడంకూడా కష్టంగా ఉంటున్నది. అందువల్ల ఔటర్ హార్బర్ దగ్గరే ఫిషింగు హార్బర్ కూడా కట్టుకోవాలని మూడుకోట్లఖర్చులో కేంద్రప్రభుత్వ సహాయంతో చేయడానికి ఒకప్లాను తయారుచేయడం జరిగి అది స్క్రూటినీకూడా చేయబడింది. దానికి త్వరలోనే శాంక్షను ఇస్తామని మొన్ననే దానికిసంబంధించిన కేంద్రమంత్రిగారు నాకు ఉత్తరంకూడా వ్రాశారు. అందువల్ల త్వరలోనే విశాఖపట్టణంలో ఫిషింగ్ హార్బర్‌కు పనిమొదలుపెట్టె అవకాశం కలుగుతుందనే

నేను ఆశిస్తున్నాను. కాకినాడ రెండవస్టేజికికూడా 29 లక్షలు అవుతుంది. అది డెవలప్ చేయడానికికూడా ఎస్టిమేట్స్ తయారుచేసి పంపించడం జరిగింది. నర్సాపూర్‌లో 67 లక్షలు నిజాంసాగర్‌కు 44 లక్షలు మొత్తం దాదాపు నాలుగున్నరకోట్లు ఖర్చుచేసి ఫిషింగ్ హార్బర్ డెవలప్‌చేయడానికి యిప్పటికి కేంద్రప్రభుత్వానికి పంపడంజరిగింది. ఇదేకాకుండా యింకా అదనంగా 13 ఫిషింగుపాయింట్స్ డెవలప్ చేయడంకోసం సర్వేచేసి ఇన్వెస్టిగేట్‌చేసి, ఎస్టిమేట్స్ తయారుచేయించడానికికూడా ప్రయత్నంచేస్తున్నాము. త్వరలోనేఆకార్యక్రమం ప్రారింభిస్తామనికూడా మనవిచేస్తున్నాను. ఫిషర్‌మన్‌కు జీవనోపాధిఅవకాశాలు పెరగడానికి, మనకు కావలసిన చేపలను-కాచస్ ఎక్కువచేసుకోడానికి అవకాశం కల్పించేవిధంగా కంట్రీ కాంప్సకూడా ఎక్కువచేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో పదివేల నావలు, 20 వేల కేటమూరాన్సు—మొత్తం 30 వేలమందికి-ఒకబోటుమీద 6—7 మంది ఉంటారు. దాదాపు లక్ష ఫిషర్‌మన్‌కు సహాయంచేసేవిధంగా ఒక పథకం తయారుచేయడంజరిగింది. దీనికి 16 1/2 కోట్లు ఖర్చవుతుంది. ఈఖర్చు 5 సంవత్సరాలలో పెట్టబడుతుంది మన ఫిషర్‌మన్‌కు జీవనోపాధి, ఆర్థిక స్థోమత కల్పించడమే కాకుండా యీనాడు చేపలు దొరకడంలేదనే ఆందోళన కూడా లేకుండా పుష్కలంగా చేపలను తెచ్చుకోడానికి అవకాశంకలిగించే పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. కమలాదేవిగారు మెకనైజ్డు బోట్స్‌లో సెక్యూరిటీ 50 పర్సంట్‌కు తగ్గించాలని చెప్పారు. దానిని పరిశీలిస్తాము. ఇదివరకు అసలు సెక్యూరిటీ తీసుకొనేవారుకాదు. సెక్యూరిటీ లేకుండా బోట్స్ యిస్తుంటే గవర్నమెంటుకు కట్టవలసిన వాయిదాలుకూడా చెల్లించక మెషిన్స్‌కూడా తీసుకు పోయిన ఉదంతాలున్నాయి. అందువల్ల కనీసం 5 వేలరూపాయలుఅయినా సెక్యూరిటీ యివ్వాలనీ వారితరపున ఎవరు సెక్యూరిటీ యిచ్చినా సరిపోతుందని నిర్ణయంచేసింది గవర్నమెంటు. ఇప్పుడు దానిని తగ్గించడానికి అవకాశముంటే ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను. వాయిదాను పెంచమన్నారు. దానినిగురించి కూడా పరిశీలనచేస్తున్నాము. ఇదివరకు 5 వాయిదాలుంటే దానిని ఇప్పుడు 6 వాయిదాలుచేశాము, పదివాయిదాలకు పెంచాలనికూడా ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. అవకాశమున్నంతవరకూ చేయగలుగుతామని నేను మనవిచేస్తున్నాను. ఆయిల్‌మీద సబ్సిడీ యివ్వమన్నారు. అది కేంద్రప్రభుత్వంఇవ్వాలి. వారికి యీవిషయంలో ఎడ్రస్‌చేస్తాము. యివ్వడానికి వీలుంటేతప్పకుండా పరిశీలన చేస్తాము. సర్వీస్ స్టేషన్ పెట్టాలన్నారు. అది చాలాఅవసరం. మెకనైజ్డు బోట్స్-ఎప్పుడూ సిటీలో ఉండడంవల్ల తరచుగా సర్వీసింగు చేయకపోతే తుప్పుపట్టి ఎక్కువకాలం పనిచేయకుండా పోతాయి. ఫిషింగ్ హార్బర్స్ పెట్టడంలోకూడా యీ సర్వీసుస్టేషన్స్ పెట్టాలనేదికూడా ఒకఉద్దేశంఉన్నది. సర్వీస్ స్టేషన్స్‌కూడా పెడతాము, అవిలేనిచోటకూడా చిన్న చిన్నవి పెట్టడానికి ఫిషింగుపాయింట్స్ డెవలప్ చేయడానికి పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. మెరైనుకు సంబంధించిన విషయాలు యివి. ఇన్‌లాండు సంబంధించి దాదాపు 50 వేల రిజర్వాయర్స్ 40 వేల చెరువులు ఉన్నాయి. మొత్తం

8 లక్షల ఎకరాల వైశాల్యం గల నీటి వసతి ఉన్నది. అందులో చేపల ఉత్పత్తి జరుగుతున్నది. గోదావరి, కృష్ణా, పెన్నాగు— యింకా చిన్న నదులు కూడా మనకు ఉన్నాయి. 3,200 కిలోమీటర్ల పొడవుగల నదీజలాలలో చేపలు ఉత్పత్తి చేసే అవకాశం కలుగుతోంది. సీడ్ ఫారమ్సు పెట్టడం గురించి చిన్న విమర్శ చేశారు; వంకా సత్యనారాయణగారు. సీడ్ ఫారమ్సు సెల్ఫ్ సఫిషియంటుగా చేయాలనే ఉద్దేశంతో ఆలోచిస్తున్నాము. సీడ్ ఫారమ్సు శక్తివంతంగా వుండి ప్రజలకు ఎక్కువ ఉపయోగపడేటట్లుగా రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని కూడా మనవిచేస్తున్నాను. లైసెన్సు ఫీజు నుంచి కూడా ఎగ్జంప్టు చేయడం జరిగింది. చెరువులు. రిజర్వాయరులలో చేపలు పట్టుకోడానికి ఫిషర్ మన్ లైసెన్సు ఫీజు కట్ట వలసి వుంటుంది, కానీ యిప్పుడు ఆ ఫీజు కూడా తీసేయడం జరిగిందని మనవిచేస్తు న్నాను. కో ఆపరేటివ్సు వున్నాయి. మూడు కో ఆపరేటివు సొసైటీలున్నాయి. ఆంధ్రి ఫిషర్మెన్ సెంట్రల్ కో ఆపరేటివు సొసైటీ, తెలంగాణా సెంట్రల్ ఫిషర్మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, హైదరాబాద్, సెంట్రల్ డెల్టా కో ఆపరేటివు సొసైటీ ఉన్నాయి. ప్రభాకరరావుగారు సెంట్రల్ సొసైటీని రివైవ్ చేయాలన్నారు. రంగదాసుగారు కాకినాడ సొసైటీలో 80 లక్షలు పెట్టారన్నారు. 80 లక్షలు కాదు. కో ఆపరేటివ్సువారికి కావలసిన సహాయానికి 8 లక్షలో 9 లక్షలో పెట్టి వుండవచ్చును. అది సరిగా పని చేయకపోవడం మూలంగా అక్కడ స్పెషల్ ఆఫీసరు ఉన్నారు, ఆయన కలెక్టు చేస్తున్నారు.

శ్రీ కె. రంగదాసు :—నేను 80 లక్షలు అనలేదు, 8 లక్షలే అన్నాను.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— దురదృష్టవశాత్తు యీ మూడు సొసైటీలు కూడా సరిగా పని చేయడంలేదు. మూడూ కూడా అదే స్టేజిలో వున్నాయి. వాటికి ఆర్థిక స్థోమత కూడా కొంచెం తక్కువ కావడము ఒక కారణం కావచ్చు. సొసైటీలలో వున్న నానఫిషియల్సు కూడా శ్రద్ధతో పనిచేయవలసిన అవసరము ఉన్నది. హైదరాబాదు సొసైటీ ఎన్నికలలో తగాదా పడటం, అది మూలపడటం జరిగింది. అక్కడ నష్టం వచ్చి రెండూ మూలపడ్డాయి. ఫిషర్మెన్ ఐకమత్యంగా వుండి యీ సొసైటీలను నడిపించుకుంటే యింకా కొంత ముందుకు వెళ్ళవచ్చు, కాని పక్షంలో వేరే విధంగా చర్యలు తీసుకోవలసిన పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ:— హైదరాబాదు ఫిషర్ మెన్స్ సొసైటీ ఆఫీసర్ల కంట్రోలులో పని చేస్తున్నది. డిపార్టుమెంటు కంట్రోలు దానిపై ఉంది. ఫిషర్ మెన్ లో తగాదాలున్నాయనే మాట సరైనది కాదు. ఫిషర్మెన్ లీడర్ షిప్ గురించి ఆ వైఖరి అవలంబించి వారిలో ప్రాపర్ పర్సన్ చేత అది నడుపబడేట్లు చూస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:— హైదరాబాదు సొసైటీకి సంబంధించి అంద రిని పిలిచి నేను మాట్లాడడం జరిగింది. తగాదా పడవద్దు, ఇచ్చింది జాగ్రత్తగా

ఖర్చు చేసి అందరూ సహకారం చేయాలని చెప్పడం జరిగింది. ఆఫీసర్లు చేస్తున్నారు అంటున్నారు. అసిస్టెన్స్ కోసం మేనేజింగు డైరెక్టరును పెట్టవచ్చును.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :—చైర్మన్ ఎవరు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఏమైనా బోర్డు తీర్మానాలు ప్రకారం జరుగుతున్నాయి. ఎన్నికలు వచ్చేసరికి తగాదాలు వస్తున్నాయి. తగాదాలు వస్తున్నాయనే తప్ప నాన్ అఫీషియల్స్‌కు ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు. రివైవ్ చేసే ఆలోచన కూడా జరుగుతోంది. మత్స్య పారిశ్రామికుల ప్రతినిధులతో డిస్కస్ చేయడం జరిగింది. దానిని పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. మత్స్యపారిశ్రామికులు కడు బీద స్థితిలో ఉన్న జాతి. హరిజనులకంటె, ట్రైబ్స్ కంటె కూడా కడు అధ్వాన్నమైన స్థితిలో ఉన్నారు. వారిని గురించి సోషల్ వెల్ఫేరు డిమాండులో నేను చెప్పడం జరిగింది. కోస్తా జిల్లాలలో ఉన్న మత్స్యపారిశ్రామికులకు ఆరోగ్య వసతులు కాని విద్యా వసతులు కాని లేవు. రహదారి సౌకర్యాలు లేవు. స్త్రీలతో సహా గంపలు నెత్తిన పెట్టుకొని ఇల్లిల్లూ తిరిగి అమ్ముకునే పరిస్థితులున్నాయి. హరిజనులకు ఏ విధంగా కొన్ని సౌకర్యాలు ఇచ్చామో ఆ విధంగానే వారికి కూడా కొన్ని కన్సెషన్స్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నాము. వారి పిల్లలకు హాస్టల్సులో సీట్లు ఎక్కువ చేయడం మాత్రమే కాకుండా ప్రభుత్వ హాస్టల్సు ఉన్నచోట్ల వారి పిల్లలందరికి సీట్లు ప్రొవైడ్ చేయాలనే నిర్ణయం జరిగింది. మిగతా కార్యక్రమాలు కూడా ఒక్కొక్కటి టేకప్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—హైదరాబాదు ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీకి సంబంధించి ఇదివరకు చాలా గందరగోళం జరిగింది అనుకోండి. ఆఫీసరు క్రింద కాకుండా వెంటనే రిజిస్ట్రారు స్థాయిలో ఎవరినైనా పంపి ఏది న్యాయమైతే ఆ విధంగా ఆఫీసు బేరర్సు డిక్లేర్ చేసి వారి ద్వారా నడిచేట్లు చూస్తారా?

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— ఇంక్వైరీ చేస్తాను. త్వరగానే చేస్తున్నాము. ఆశ్రమ స్కూల్సును వచ్చే సంవత్సరం ఎక్కువ చేసి వారికి చదువు సౌకర్యాలు ఎక్కువ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. అందరికంటె చదువు తక్కువ ఉన్న జాతి ఎవరంటే మత్స్య పారిశ్రామికులు వస్తారు. అక్కడ స్కూల్సు పెట్టినా ఉపాధ్యాయులు వెళ్ళి చదువు చెప్పే పరిస్థితులు లేవు. ఎవరినైనా ఉపాధ్యాయుని వేసినా అక్కడకు వెళ్ళి సరిగా చదువు చెప్పడం లేదు. ఆశ్రమ స్కూల్సు పెట్టి పిల్లలకు భోజన వసతులు ఏర్పాటు చేసి అక్కడే ఉపాధ్యాయులకు కూడా వసతులు ఏర్పాటు చేస్తే తప్ప వారిలో విజ్ఞానం రావడానికి అవకాశం లేదు. అది కూడా పరిశీలన చేస్తున్నాము.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :— నైలాన్ నెట్స్ మొదలైనవాటి సప్లయికి చాలా డబ్బు కేటాయించారు. వాటిని ఫిషర్ మెన్ వారికే సప్లయి చేస్తారా? ఈ సమస్య చాలా కాలంగా వస్తున్నది. ఇందులో నాన్ ఫిషర్ మెన్, మిడిల్ మెన్‌గా ప్రవేశించి వీటిని తీసుకుని ఫిషర్ మెన్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతోంది. ఫిషర్ మెన్ సెక్షన్ వారినే సెలక్టు చేసి వారికే ఇస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వారిలో ఎలిజిబుల్‌గా ఉన్న వారందరికి ఇచ్చి మిగతావి వేరే వారికి ఇవ్వడం జరుగుతోంది. మెకనైజ్డ్ బోటు విషయము తీసుకోండి. ఫిషర్‌మెన్ ట్రైనింగైు ఉండాలి. ట్రైనింగు ఐన వారైతే ఫరవా లేదు, ఇస్తాము. లేనప్పుడు ఇతరులకు ఇవ్వవలసిఉంటుంది.

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :—అందుకు కాంప్రెహెన్సివ్ స్కీము వేసి వారికి ట్రైనింగు కూడా యిప్పించి వారికే ఇచ్చే పద్ధతి ఉండాలి.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—గౌరవ సభ్యులు చెప్పింది ముందుగానే చెప్పాను. వారికి కావలసిన విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేస్తే వారికి కావలసిన కార్యక్రమాలకు ఎక్కువగా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ జె. వి. నరసింగరావు :—ఫిషర్‌మెన్ కానివారు కూడా, అంటే వేరే కులాలవారు కూడా, చేపలు పట్టేవారున్నారు. అటువంటివారందరికి ప్రిఫరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— మొదట ఫిషర్‌మెన్‌కు తరువాత ఫిషింగ్ వృత్తిలో ఉన్నవారికి తరువాత ఇతరులకు పరిశీలన జరుగుతుంది.

శ్రీ కె. సోమేశ్వరరావు :— మీరు ఇచ్చే మెకనైజ్డ్ బోట్సులో ఏమైనా చెడిపోతే మరల బాగుచేసే మెకానిక్ కోసం ఎక్కడో విజయవాడకు తెలియ చేయాలి. అక్కడనుంచి అతడు వచ్చేసరికి నెల రోజులు పడుతుంది. ఈ లోపల సీజన్ ఐపోతుంది. ఇటువంటి డిఫికల్టీ ఉన్న మాట వాస్తవం. ఇటువంటి ఇబ్బం దులు లేకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఫిషింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయాలని అటువంటివి చేసినప్పుడు అక్కడ మెకానిక్, ఎప్రోచ్ రోడ్ మిగిలిన ఫెసిలిటీలు అన్నీ ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నాము. సర్వే చేస్తామని ఇంతకు ముందే చెప్పాను.

శ్రీ ఎమ్. ఆర్. డీన్ :— ఫిషింగ్ బోట్లు వెళ్లడానికి షోర్ నుంచి ఎంత వరకు పరిమితి వుంది ? వారు కోచ్ చేయడానికి ఎంత దూరం వెళ్లడానికి పరిమితి పెట్టారు ? ఆ పరిమితి లోపల కాచ్ చేస్తే చిన్న బోట్ల వారు, కాటమారాన్స్ వారు--తెప్పలు అంటారు—వేసుకుని వెళ్లి పట్టడానికి కూడా అవకాశం లేకుండా ఉంది. ఈ పరిమితి లోపల వారు కూడా పట్టడం వల్ల చిన్న బోట్ల వారికి జీవనో పాధిపోతోందనే అభిప్రాయం ఉంది.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఈ సమస్య ఉంది. చిన్న బోట్ల వారి సమస్య ఒకటి. మెకనైజ్డ్ బోట్ల వారి సమస్య ఒకటి. పెద్ద ట్రాలర్స్ సమస్య మరొకటి. ట్రాలర్స్ ముందుకు వచ్చి దగ్గరలోని చేపలు పట్టుకుంటే చిన్న వారికి ఉండవనేది సమస్య. మన లిమిట్ మాత్రం 20 కిలో మీటర్లు వరకు చేసుకోవచ్చును. అది ఇంటర్‌నేషనల్ బోర్డరు. కొన్ని లిమిట్స్ ఇదివరకు ఉన్నాయి. చాలదని పెంచాలని ఎసోసియేషన్ వారు కోరడం జరిగింది. ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది.

శ్రీ వై. సత్యనారాయణ :— తెలంగాణాలో ఫిషరీస్ డిపార్టుమెంటులో కోఆపరేటివ్ ట్రైనింగైన వారు లేరు. ఆంధ్రలో ఒక్కొక్క జిల్లాకు ఒక జూనియర్ ఇవస్పెక్టరు ఉన్నాడు. తెలంగాణాలో సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలంటే పద్ధతి తెలియకుండా ఉంది. ఇక్కడ కూడా జూనియర్ ఇనస్పెక్టర్లను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఎక్స్‌పాండ్ కావలసింది చాలా ఉంది. ఐతే మనకున్న డబ్బు చాలా తక్కువ. ఫిషరీస్‌కు ఎలాట్‌మెంటు చాలా తక్కువగా ఉంది. వచ్చే సంవత్సరం ఎక్స్‌పాండ్ చేసినప్పుడు ఆలోచిస్తాము.

శ్రీ వై. సత్యనారాయణ :— అక్కడనుంచి ఇక్కడకు డైవర్ట్ చేయ వచ్చును కదా.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—అక్కరలేదంటే కావలసిన చోట వేస్తున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :— మత్స్య పారిశ్రామికులకు హరిజనులకుయిచ్చే సదుపాయాలు యిస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— ఇది పాతప్రశ్న. దీనికి యిదివరకే సమాధానంచెప్పాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—సెంట్రల్ డెల్టాలో మొబైల్ హాస్పిటల్ ఉండేది. ఇప్పుడు అదిసరిగా పనిచేయడంలేదు. డాక్టరుకు రెమ్యూనరేషన్‌సరిగా ఇవ్వనందున పనిచేయడంలేదు. సెంట్రల్ డెల్టాలో ఐస్ ప్లాంట్ పనిచేయకుండా ఐడిల్‌గాఉంది. దానిని ఉపయోగంలోకి తెస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మొబైల్ మెడికల్ యూనిట్ ఫిషర్‌మెన్ విలేజెస్‌కు సహాయంచేయడానికి ఉండేది. బోటు చెడిపోవడంవల్ల పనిచేయడం లేదు. అది చాలా అవసరం. దానిని మళ్ళా రివైవుచేయడానికి ప్రయత్నం చేస్తాం. కోల్డు స్టోరేజి ఉందికాని ఆ సొసైటీ డిఫంక్టు అయినది. అందుచేత రివైవుచేసి ఉపయోగించేటట్లు చేయడానికి ఆలోచిస్తాము.

జవాబు లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అది ఐడిల్‌గా పడిఉంది. ప్రయివేటు పార్టీస్‌కు ఉపయోగించి పాడుకాకుండాచూస్తారా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు ఇద్దరు ముగ్గురు సభ్యులు చాలా ప్రేమగా, కోపంగా మాట్లాడారు. సలహాలు చెప్పినారు. ప్రేమగా చెప్పినవారికి నా ధన్యవాదాలు. కోపంగా మాట్లాడినవారికి ఆకోపాన్ని ప్రేమగా పరిగణిస్తూ వారికికూడా నా ధన్యవాదాలు మనవి చేస్తున్నాను. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ విషయం నిన్న ఇద్దరుసభ్యులు ఈరోజు రంగదాసుగారు మాట్లాడారు. దీనివిషయంలో ఎక్కువ సమయం తీసుకోకుండా మనవిచేస్తాను. ఆగ్రో—ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌విషయం నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారితో ఏమిచెప్పినదీ ఎన్నోసార్లు ఈసభలో మనవి

చేశాను. ట్రాక్టర్స్ విషయం, బుల్‌డోజర్స్ విషయం పాతస్టాక్ 1968 లో తీసుకొని అగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఫారంచేశారు. వాటి ద్వారా రైతులకు సహాయంచేయాలని కార్పొరేషన్ ప్రయత్నం చేస్తున్నది. ఆ ట్రాక్టర్స్‌గాని బుల్‌డోజర్స్‌గాని ఫారిన్ యింపోర్టెడివి కావడంచేత దానిలో ఏపార్ట్స్ పోయినప్పటికి ఇంపోర్ట్ చేసుకోవాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ కావాలి. ఉదాహరణకు ఒక ట్రాక్టరు కనీసం వేయి గంటలు ఒక సంవత్సరంలో పనిచేయాలి. కాని మెషిన్‌లోని పార్ట్స్ పనిచేయనందువల్ల ఏమీ చేయలేని స్థితిలోవున్నాము. ఇది ఆంధ్రప్రదేశ్ లోనేకాకుండా పంజాబ్‌లోకూడా యిదేపరిస్థితి వుందని అక్కడివారితో కలిసినప్పుడు తెలిసినది. మెషిన్స్ కంప్లీట్‌గా పనిచేయకుండా ఉన్నందువల్ల కాస్ట్ పెరుగుతున్నది. అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషను స్టాఫ్‌లో కొన్ని చిక్కులున్నాయి. కార్పొరేషను బోనస్‌యివ్వాలి కొన్ని ఫెసిలిటీస్ ప్రావిడెంట్‌ఫండ్ యివ్వాలి. ట్రాక్టర్సు బుల్‌డోజర్స్ రేటు తగ్గింపువిషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ట్రాక్టర్స్‌మీద పెద్ద రెస్ట్రిక్షన్సు లేకుండా చేసినది. దానికి పెద్దచిక్కులులేవు. గౌరవసభ్యులు చెప్పిన విషయాలు ప్రభుత్వం ఆలోచనచేస్తున్నది, గౌరవసభ్యులుయిచ్చిన సలహాలకు మరొకసారి ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు :— జర్మనీనుంచి తెప్పించి రైతులకు సప్లయిచేసిన ట్రాక్టర్స్ పనిచేయలేదు. అందుచేత రైతులుకట్టినడబ్బు వాపసుయిచ్చారా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—28 మందికి డబ్బుయిచ్చినాము. జూలై 7 వ తేదీన మీటింగు జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా డెసిషన్ రాలేదు. డెసిషన్ వచ్చినతరువాత మనవిచేస్తాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—వడ్డీకూడా ఇస్తారా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—కార్పొరేషనుకు లాసెస్‌ఉన్నాయి. వారికి వడ్డీ ఎవరుయిస్తారు ?

శ్రీ ఎ. హనుమంతరావు (చాగల్లు) :—ఆ ట్రాక్టర్స్ పనికిరానివి స్టాకు చాలాఉంది. దానిని రైతులకు అమ్మకుండా ప్రభుత్వం సొంతపనులకే వినియోగిస్తారా ?

శ్రీ ఎం. మాణిక్‌రావు :—రైతులకు యివ్వడంలేదు. వాపసుయివ్వడం గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారికి వ్రాసినాము. మునిసిపాలిటీలవారు ఉపయోగిస్తున్నారు. ఫార్మర్స్‌కు యివ్వడంలేదు. అవసరంఉందని అడిగిన వారికి యిస్తున్నాం.

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా, వ్యవసాయశాఖ డిమాండుపైన, మిగతా డిమాండ్సుపైనకూడా 28 మంది గౌరవసభ్యులు మాట్లాడారు. అందులో మొట్టమొదటచర్చ ప్రారంభించిన శ్రీ వంకా సత్యనారాయణగారు ఆహారోత్పత్తి తగ్గడల, చెన్ను, ఆయిదవపంతు పంటనష్టం, ఎరువుల బ్లాకుమార్కెటింగు వగైరా

అన్నిటిమీద మాట్లాడారు. ఎరువుల బ్లాక్‌మార్కెటింగుమీద అందరికి ఎరువులు దొరకడంలేదని గౌరవసభ్యులందరూ జనరలుగా చెప్పారు. దానినికూడా ఇప్పుడే మనవిచేస్తాను. ఇకపోతే సత్యనారాయణగారు మాట్లాడినదానిలో 71-72 లో వర్షాభావంవల్ల జూను దగ్గరనుంచి ఆగస్టు ఆఖరువరకుకూడా మనకు వర్షాలు కురువలేదు. మెట్టపైరులు అన్నీకూడా మెరక చెరువులున్నచోట, మామూలు జలాధారాలున్నచోటకూడా పోయినవి. డెల్టాలో ఎక్కడోతప్ప మిగతాచోట్ల అన్నింటికీకూడా వర్షంలేక నీరులేక నాట్లువేయక దాదాపు 23% అసలు పంట ఏమీకూడా సాగులేక తక్కువ అయినది. ఆకారణంచేత జనరలుగాజరిగింది. ఇకపోతే సాగుఅయినటువంటి భూములు ఎక్కడఉన్నాయంటే గోదావరి, కృష్ణా కొన్నిచోట్ల ఒక నిజామాబాదు, వరంగల్లు, ప్రకాశంగారి జిల్లా ఈమూడుతప్ప మిగతా అన్నిచోట్లకూడా రాలుబడి హెచ్చుగావచ్చినది. వర్షాభావం కారణంగా పంటలు పండలేనిచోట అవిధముగాఉన్నప్పటికి పండినచోట తీసుకుంటే రాలుబడి బాగా హెచ్చుగా రాలినది. జనరల్‌గా ఆహారోత్పత్తిలో చాల తెగుళ్లు వస్తున్నవి. వాటికి సరియైన మందు లేదు. వున్న మందులు సరిగా దొరకడము లేదు అన్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వెంటవెంటనే తగిన ఏర్పాట్లు చేస్తున్నాము. గత సంవత్సరం కార్పొరేషను నుంచి 10 లక్షల టన్నులపైన ఎరువులు కొని డిసెంబరులో కూడ యిచ్చాము. మిగతా చోట్ల కూడ కొంటున్నాము. మందులు వీలైనంతవరకు, సకాలములో రైతులకు అందించడానికి ప్రయత్నము చేస్తున్నాము. కొన్నిచోట్ల రైతులు ప్రైవేటు వ్యాపారస్థులనుంచి కొంటున్నారు. వారు ఏమి కలుపుతారో చెప్పలేము. వారి వద్ద పర్చేజి చేయవద్దని చాలచోట్ల చెప్పాము. డిపార్టుమెంటు యిచ్చిన మందులే సరియైనవి తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. ఈ విషయము గౌరవసభ్యులకు ఇదివరకే చెప్పాను.

శ్రీ వి. సత్యనారాయణ :—డిపార్టుమెంటు ద్వారా యిచ్చే మందులు ఖచ్చితమైనవి, సరియైనవి అంటున్నారు. ప్రైవేటువారికికూడ లైసెన్సుయిచ్చారు. వారు అమ్మే మందులలో వుండవలసిన పెర్సంటేజి వుందా లేదా అని ప్రభుత్వము వారు చెక్ చేశారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఎప్పుడూ కూడ చెక్‌చేసే తీసుకొంటున్నారు. డిపార్టుమెంటు కొన్న మందులన్నీ టెస్ట్‌చేసే తీసుకొంటున్నారు. గ్రామాలలో కొన్నిచోట్ల ప్రైవేటు వ్యాపారస్థులనుంచి కొన్న మందులు పనిచేయనిమాట వాస్తవమే. ఈస్టు గోదావరి జిల్లాలో కంప్లెయింట్సు వస్తే పట్టుకొనడానికి ప్రయత్నము చేశాము. అందువల్ల మందులు టెస్ట్‌చేసినవే అని మనవిచేస్తున్నాను. ఎరువులపైన అందరూ మాట్లాడారు. ఆందోళనకరముగా వున్నది యదార్థమే. గ్రామాలలో ఎరువులు దొరకక బాధపడుతున్నమాట నిజము. ప్రస్తుతము వున్న పరిస్థితి మనవిచేస్తాను. విశాఖపట్టము నుంచి 24 వాగన్లతో బయలుదేరి బెజవాడ వస్తున్నది. 24 వాగన్లు కాకుండా అక్కడ 5 వేల టన్నుల యూరియా వుంది. అదికూడ రోజుకు 20

వాగన్ల చొప్పున ప్రతిరోజు వస్తున్నది. బెజవాడ దాటి రైల్వేవారు రాము అంటే బెజవాడలో దింపివేస్తాము అంటే అక్కడ నుంచి లారీలలో తీసుకువచ్చి తెలంగాణా జిల్లాలకు, రాయలసీమ జిల్లాలకు పంపించాలని అన్నాము. 5,058 టన్నులలో 3023 టన్నులు తెలంగాణా జిల్లాలకు, 477 టన్నులు రాయలసీమ జిల్లాలకు మిగతా 1,558 టన్నులు విజయవాడ ఎగువన వున్న గుంటూరు, నెల్లూరు జిల్లాల్లోను పంచాము. ఇంకొక 8 వేల టన్నులు కూడ తీసుకువస్తున్నాము. 8 వేల టన్నులతో ఇంకొక షిప్ రాబోతున్నది. దానిని మద్రాసుకు తరలిస్తున్నాము. అక్కడకు వచ్చిన తరువాత రాయలసీమ జిల్లాలకు, తెలంగాణా జిల్లాలకు, గుంటూరు నెల్లూరు జిల్లాలకు పంపిణీ చేస్తాము. ప్రైవేటు వ్యాపారస్థులు, స్వదేశీ మిల్లులమీద మనకు ఎటువంటి పెత్తనము లేదు. ఎసెన్షియల్ కమొడిటీస్ ఆక్టు క్రింద సెంట్రల్ గవర్నమెంటు ఒక ఆర్డరు పాస్ చేసినది. వారు ఎవరికి ఎన్ని టన్నులు సప్లయి చేస్తున్నారో మనకు తెలియపరచాలని స్పష్టముగా చెప్పాము. ఎన్ని టన్నులు పంపించారు ఎవరికి యిచ్చారు అనేది మాకు స్పష్టముగా చెప్పాలని కోరాము. కేంద్రము నుంచి రిప్లయి రాగానే గౌరవసభ్యులకు, అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు తెలియపరుస్తాము. 16,267 టన్నులు నైట్రోజన్ పంపుతున్నారు. అంటే అది 81,335 టన్నుల అమ్మోనియా అవుతుంది. కాల్షియం నైట్రేట్ 10,313 టన్నులు పంపిస్తూ వుంటే 60,052 టన్నులు అవుతుంది. జులై 15 నాటికి 81 వేల టన్నుల అమ్మోనియా మన డిపార్టుమెంటుకు రాబోతున్నది.

శ్రీ జె. నర్సింగరావు :—అధ్యక్షా, ఫెర్టిలైజర్సు లేవని అందరు సభ్యులు చెప్పారు. మంత్రిగారు ఒప్పుకొన్నారు. ఒప్పుకొన్నంతమాత్రాన చాలదు. అక్కడ వున్నది డిస్ట్రిబ్యూట్ చేయడమువల్ల చాలదు. ఇతర దేశాలనుంచికూడ తెప్పించి పంచుతారా ?

శ్రీ యమ్. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు వడ్లు బాగానే పండినవి అంటున్నారు. తంగడంచలో ఎన్ని సంచులు పండించారు ? అంత తక్కువపంట వచ్చేదానికి కారణము ఏమిటి ? ఏమిచర్యలు తీసుకొన్నారు ? తిరుపతి అగ్రికల్చర్ కాలేజిలో స్టూడెంట్సుమధ్య డిస్ప్యూట్ వచ్చినది. ఏదైనా చర్య తీసుకొని ఈ డిస్ప్యూట్ ని పరిష్కరించడానికి ప్రయత్నము చేస్తారా ? అది పెద్దగా అయ్యేదానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ యస్.పి. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ రోజుననే నేను కడపనుంచి వచ్చాను. ఇంతకుముందు మంత్రిగారికి 2, 3 సార్లు చెప్పాము. కె.సి. కెనాలు క్రింద మా మైదుకూరు నియోజకవర్గములో 80 వేల ఎకరాలలో నారు పోశారు. మంచి సీజను. ఎరువులు లేక రైతులు దెబ్బతింటున్నారు. అక్కడకు ఒక్క బస్తాకూడ రాలేదు. కాని మంత్రిగారు అంకెలు చెబుతున్నారు. కాని అది ఎంతవరకు సత్యమో చూడాలి. 10, 15 రూపాయల ఎక్కువతో బ్లాక్ మార్కెటులో అమ్ముతున్నారు. మా ప్రాంతములో వెంటనే ఎరువులను సరఫరా చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ :—మంత్రిగారు ఎరువులవిషయంలో ఒక డెసిషన్ తీసుకోవాలి. ప్రైవేటు వ్యాపారస్థులకు ఏదైతే 70 పెర్సెంటు యిస్తున్నారో దాని మీద మన కంట్రోలు లేకపోవడము వల్ల బ్లాక్‌మార్కెటు ఎక్కువ అవుతున్నది. వారి ఫిగర్స్ మనకు రావడము లేదు. సెంట్రల్ గవర్నమెంటు పాలసీని మార్పించి మన పర్‌వ్యూలోకి తీసుకువస్తే రైతులు కొంత శాంతిస్తారు. ఈ విషయములో మన ప్రభుత్వము ఏమి నిర్ణయము చేయబోతున్నది. ఈ పాలసీ విషయములో నిర్ణయము తీసుకోవాలి. 70 పెర్సెంటు వారికి పోకుండా మన కంట్రోలు ఎట్లా ఉంటుంది ?

శ్రీ కె. వెంకటరత్నం:— దేశములోని ఫ్యాక్టరీస్‌లో తయారయ్యే ఎరువుల మీద మనకు పెత్తనము లేదు. ఎసెన్షియల్ కమొడిటీస్ ఆక్టు క్రింద ఫలానా ఫలానా ఎరువులు ఆంధ్రదేశానికి అలాట్‌మెంటు యిచ్చామని కేంద్ర ప్రభుత్వమువారు తెలియచేశారు. ఫెర్టిలైజరు కార్పొరేషను, బొంబాయికి యిచ్చారు. కోరమాండల్ ఫెర్టిలైజర్సుకు యిచ్చారు. ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్స్‌కు యిచ్చారు. మద్రాసు ఫెర్టిలైజర్సు వారికి యిచ్చారు. హిందుస్థాన్ ఫెర్టిలైజర్సుకి యిచ్చారు. మొరార్జీ కెమికల్సుకి యిచ్చారు. మొత్తము మీద 16267 టన్నులు జులై 15 నాటికి మనకు వస్తాయి. దాని వివరాలు పంపిస్తున్నామని మనకు ఆర్డరును పంపించారు. దానిప్రకారము ఆ ఎరువులు అన్నీ ఇక్కడకు వస్తాయి. ఎవరెవరికి, ఎన్ని టన్నులు అలాట్‌మెంటు ఇచ్చారు, ఏ ఏజెంట్లకు యిస్తున్నారు, జిల్లావారీగా మాకు తెలియచేయాలని అడిగాము. అవన్నీ వస్తాయి. మనము కంట్రోల్‌లో పెట్టుకోవాలి. అట్లా కంట్రోలు పెట్టుకొన్నప్పుడు ఎవరికి అమ్మారు అనే లెక్కలు అడగడానికి వీలువుంటుంది. ఇకపోతే— నాగిరెడ్డిగారు కర్నూలులో కొన్నివేల టన్నులు వుంది, దాన్నుండి 100టన్నులు పంపాలన్నారు. బెజవాడ నుండి లారీలలో ఎగుమతి చేసి అక్కడకు పంపిస్తున్నాము. వచ్చి పది రోజులైంది. తెలంగాణాకు పంపాలన్నా, రాయలసీమకు పంపాలన్నా వారు వ్యాగన్స్ ఇవ్వలేదు. వారితో కరెస్పాన్డెన్స్ నడిపాము. హనుమంతయ్యగారితో మాట్లాడాము. టెలిగ్రాం ఇచ్చాము. మేము విజయవాడ వరకు వస్తాము, కావాలంటే విశాఖపట్టణం నుండి మద్రాసు వరకూ తీసుకువెడతాము అని అన్నారు అవి విజయవాడకు వచ్చాయి. వెంటవెంటనే తెలంగాణా జిల్లాలకు, రాయలసీమ జిల్లాలకు పంపాలని చెప్పాము. పంపిస్తున్నారు. కడప జిల్లాకు 100 టన్నులు వంపేట్లు డిపార్టుమెంటు ద్వారా ఏర్పాట్లు చేశాము. వారు తీసుకువచ్చి వుండవచ్చు.

శ్రీ టి. పురుషోత్తమరావు:— విజయవాడ వరకే రైల్వే వ్యాగన్స్ వస్తాయని చెప్పారు. విజయవాడలో ఎడల్ట్రేషన్ జరగటానికి అవకాశం ఎక్కువగా వుంటుందనా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— మాకు రావడానికి వీలులేదని చెప్పారు.

శ్రీ నాగేశ్వరరావు:— కృష్ణ, గుంటూరు జిల్లాలలో పొగాకు పండించే ప్రాంతాలు వున్నాయి. పొగాకుకు అమ్మోనియం సల్ఫేటు, పొటాష్ చాలా

అవసరం కనుక అవి అధిక కోటాలో ఇచ్చే అవకాశం వున్నదా? ఎగ్రికల్చరల్ యూనివర్శిటిలో ఈమధ్య తయారుచేసిన 21 మంది లిస్టులో ఆంధ్రయూనివర్శిటిలో చదవకుండా బయట చదివినవారికి ప్రాముఖ్యత ఇవ్వబడిందా?

శ్రీ కె. వెంకటరత్నం:— ఇలా మధ్యలో అడిగితే కష్టం. సమాధానము పూర్తి అయిన తరువాత అడగండి.

ఇక, ఎరువుల విషయములో ఇవాళ వున్న పొజిషన్— 81 వేల టన్నుల అమ్మోనియా ప్రైవేటు మిల్లర్సు నుండి వచ్చింది. దానిని మన కంట్రోలులో పెట్టుకోవచ్చు. 60 వేల టన్నుల కాల్షియం నైట్రేట్ వుంది. అదిగాక 5 వేల టన్నులు ఎగుమతి అవుతున్నది. అదిగాక 9 వేల టన్నులు అక్కడ్నుంచి వచ్చింది. అన్ని జిల్లాలకు అందుబాటు చేస్తాము. 8 వేల టన్నులు షిప్ ద్వారా రాబోతున్నది. మద్రాసుకు తరలించి అక్కడ్నుంచి అన్ని జిల్లాలకు అందుబాటు చేస్తాము. జులై—సెప్టెంబరు నెలల ఎలాట్‌మెంటు 9 వేల టన్నుల అమ్మోనియా సల్ఫేటు, 87 వేల టన్నుల యూరియా, 17 వేల టన్నుల కాల్షియం అమ్మోనియం నైట్రేటు కేంద్రప్రభుత్వము మనకు ఎలాట్ చేసింది. అవి కూడా వస్తున్నాయి. ఇప్పుడు వచ్చింది విశాఖపట్టణం రేవులో వున్న 5 వేల టన్నులు, 8 వేల టన్నులు మద్రాసు రేవుకు రాబోతున్నది. ఈ మూడుగాక వేరే స్వదేశీ మిల్లుల నుండి 80 వేల టన్నులు రావలసివుంది. ఏమీ ఆదుర్దా పడనక్కరలేదు. తప్పకుండా అన్ని జిల్లాలకు వస్తుంది. 10 రోజుల క్రితమే వచ్చాయి. విజయవాడ నుండి లారీలలో ఇక్కడకు పంపుతున్నాము. రేపో, ఎల్లుండో చాలా భాగము వచ్చేస్తాయి. ఎరువుల గురించి ఆందోళన పడవలసింది లేదు. మొన్న ప్రశ్నల సమయంలో తీర్మానము చేయాలని శ్రీకృష్ణగారు చెప్పారు. ఇవాళ ముఖ్యమంత్రిగారు వెళ్ళారు. వారికి వ్రాసి ఇచ్చాము. ప్రజాభిప్రాయం శాసన సభ్యుల అభిప్రాయం చెప్పి సింద్రి ఎమ్మోనియా గురించి ఇతర రాష్ట్రాలతో కలసి అడిగితే తప్ప లేకపోతే రాదు, నేను ఇందిరాగాంధిగారితో మాట్లాడతాను అని వారు చెప్పారు. లెటర్ తీసుకు వెళ్ళారు. అది వస్తే సంతోషం. ఏమైనా ఎరువుల విషయంలో ఆదుర్దాపడవలసింది లేదు. బ్లాక్‌మార్కెటు జరుగుతున్నదని సభ్యులు చెప్పారు. రేపు నన్ను ఎక్కడకు రమ్మన్నా వస్తాను. అన్ని వైపులకూ వస్తాను. అన్నిచోట్లా చూద్దాము అందరం కలసి తప్పకుండా వెడతాము. దేశంలో ఎరువు దొరకక పంట పండించే రైతుకు ఇబ్బంది కలుగుతున్నప్పుడు ప్రజలకు సేవ చేయాలనుకున్నప్పుడు అందరం వెడదాం.

మద్దూరి సుబ్బారెడ్డిగారు తంగడంచ ఫారం గురించి చెప్పారు. 1,800 ఎకరాలు వున్నమాట నిజమే. కొన్ని సంవత్సరాలు లక్షల కొలదీ పంట వచ్చింది. దురదృష్టవశాత్తూ గత సంవత్సరం వరదల వల్ల, కొన్ని ఇబ్బందుల వల్ల పంట పండక నష్టం వచ్చింది. దానికి కమిటి వేశాము. ఆ కమిటీలో డెప్యూటీ చీఫ్ మినిస్టరు గారు, సుబ్బారెడ్డిగారు, జిల్లా కలెక్టరు, డెప్యూటి డైరెక్టరు ఆ ఫారంపైన శ్రద్ధ తీసుకొని చేయాలని నేను రిక్వెస్టు చేశాను. వారు అంగీకరించారు.

శ్రీ యం. సుబ్బారెడ్డి:— కాలేజీ విషయం చెప్పండి.

శ్రీ కె. వెంకటరత్నం:— మేము యూనివర్శిటీవారికి వ్రాస్తాము. అది వారు చేయాలి.

శ్రీ నారాయణరెడ్డి :—రయిస్ ఉత్పత్తి పెంచడానికి ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు, ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు ఇంకా కొంతమంది నాన్ అఫిషియల్సుతో రయిస్ బోర్డు ఒకటి కాన్‌స్టిట్యూట్ చేస్తారా?

శ్రీ కె. వెంకటరత్నం :—వేయాలనేది ఆలోచించాల్సిన విషయం. నేను ఒకడ్ని చెబితే కాదు. గవర్నమెంటు ఆలోచన చేసి చెప్పాలి. ఎప్పుడు పడితే అప్పుడు కమిటి అంటే ఎట్లా? జనార్ధనరెడ్డిగారు తెలంగాణాలో పంటలు లేవు, నీరు లేదు, మీరు మూడు పంటలు పండించుకొంటున్నారు అని చెప్పారు. అలా నింద వేస్తే ఎలా? మూడు పంటలు పండిస్తున్న మాట యదార్థమే. నల్గొండ జిల్లాలో పండిస్తున్నారు, వెస్ట్ గోదావరిలో, కర్నూలులో పండిస్తున్నారు. మూడు పంటలు ఫలసాయంగా బాగా వస్తుందా రాదా అనే విషయాన్ని, మూడు పంటలు పండించటానికి అవకాశం వుంటుందని నిరూపించటానికి ఎగ్జాంపులుగా పెట్టారు. జనార్ధన్‌రెడ్డిగారు నీటి వసతులు లేవని చెప్పారు, వాటి గురించి ప్రభుత్వము ప్రయత్నము చేస్తుంది. ఒకేసారి అన్ని కావాలంటే కావు, కావాలని కోరడము తెలికే. సోమేశ్వరరావుగారు ఘంటసాలలో రైతుల శిక్షణ కేంద్రము అన్నారు, రైతుల శిక్షణ కేంద్రము కరీంనగరము, నల్లగొండలో వున్నవి, అది యిటువంటిది గాదు, పిల్లలు చదువుకునే కేంద్రము, అక్కడ చూస్తే 64వ సంవత్సరమునుండి క్రమంగా తగ్గిపోయారు. ఆఖరుకు 8 మంది వచ్చారు, దానిని క్లోజ్ చేశారు. అంతకన్న ఏమి లేదు. నాగేశ్వరరావుగారు ఎరువుల గురించి చెప్పారు, సత్యనారాయణగారు ఆదోని కాటన్ వ్యవహారము చెప్పారు, నిజముగా అది చాలా విచారకరమైన విషయము. నిజముగా ఆ స్థితిలో జరిగితే రైతులకు చాలా ద్రోహం జరిగినట్లే అది ఎంక్వయిరీ చేయాలి. ఆ రకమైనటువంటి ధోరణిలో మధ్య దళారీలు చేస్తే తప్పకుండా యాక్షన్ తీసుకోవాలి. బాంబే కార్పోరేషన్ వారు కాటన్ కొనుమని కో-ఆపరేటివ్ ఫెడరేషన్‌వారికి ఏజన్సీ యిచ్చారు, మరి సత్యనారాయణగారు కంప్లెంటు చేశారు. అది ఎంక్వయిరీ చేసి చూడాలి. అది చేస్తానని మనవి చేస్తున్నాను. బసప్పగారు తెగుళ్ల గురించి చెప్పారు, సైదయ్యగారు గజ్వెల్లిలో ఎరువులు లేవు అన్నారు, పంపిస్తామని చెప్పాను. వై. వెంకటరావుగారు క్రాప్ యిన్సూర్యెన్స్, ఎరువుల సప్లయి వ్యవహారం చెప్పారు. క్రాప్ యిన్సూర్యెన్స్ అనేది సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన విషయము, పదేపదే చెప్పవలసి వస్తున్నది, దానికి సంబంధించి కరస్పాండెన్స్ వుంది, వారు ఏమో సెంట్రల్‌లో చట్టము పాసు చేసిన తరువాత రాష్ట్రాలకు వస్తుంది, అంతవరకు మీరు చేయవద్దని అన్నారు, అది ఎంతవరకు సాధ్యమో సాధ్యము కాదో చూడాలి, రైతులకు దానివల్ల వుపయోగము వున్న మాట యథార్థము. అయితే సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించింది గనుక యిప్పుడు ఏమి చేయలేము. పోతే

యూనివర్సిటి భూమి వుంది, అది పర్మనెంట్ చేయమన్నారు, యూనివర్సిటీ వారికి వ్రాస్తాము. వీరప్పగారు విత్తనాలు, ఎరువుల సప్లయి గురించి చెప్పారు, విత్తనాలు అన్ని చోట్ల దొరుకుతున్నాయి. ఆఖరులో రంగదాసుగారు విత్తనాలు ప్రైవేటుగా కొంటున్నారని చెప్పారు, ఎక్కడ కొనడము లేదు. సీడ్సు కార్పొరేషన్ వుంది, అన్ని చోట్ల వారు తయారు చేయడమేగాక వారి ఏజంట్సు దగ్గఱ కూడా కొంటున్నారు. పంటల అభివృద్ధికి విత్తనాలు పండించడానికి ప్రయత్నము చేస్తున్నాము, అందుకని, వారు ఎక్కడో ప్రైవేటుగా బజార్లో కొంటున్నారని అనడము న్యాయము గాదు, వారు చెప్పింది వేరుకుగా వుంది, న్యాయంగా చెప్పాలి, ప్రతి......

**Sri C V.K. Rao**:—Sir, I raise a point of order, Sir. Now the non-official business is scheduled to commence at 11.30 and already five minutes have passed over that. And if the Minister is not conscious of his time just as he is not conscious of his duties, it is better to cut it short.

**Mr. Deputy Speaker**:—I will ask the concerned Minister to cut short his speech. I shall extend the time for non-official business for some more time so that we can compensate what time is lost for this reply.

శ్రీ కె. వెంకటరత్నం :—కుడుపూడి ప్రభాకరరావుగారు సాయిల్ టెస్టింగ్ వ్యవహారం గురించి చెప్పారు, సాయిల్ టెస్టింగ్ సెంటర్సు అన్ని జిల్లాలలో వున్నవి. 21 జిల్లాలలో పెట్టాము. పి. వెంకటగావుగారు సాయిల్ టెస్టింగ్ సెంటర్స్ ప్రతి తాలూకాలో వుండాలని అన్నారు, తాలూకాకు ఒకటి అంటే కష్టము, ప్రతి జిల్లాలో ఒకటి మాత్రము తప్పకుండా పెట్టాము. నారాయణ రెడ్డిగారు ఎరువుల కత్తీ అన్నారు, దాని గురించి వుదయముకూడా చాలా చెప్పాను, పట్టుకుంటున్నాము. శంకరయ్యగారు రైతుకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని చెప్పారు, జనరల్‌గా అట్లా కావాలనే చూస్తున్నాము. సూర్యనారాయణగారు చెరుకు వంద రూపాయల టన్ను కావాలన్నారు. దాని గురించి ప్రభుత్వము ప్రయత్నము చేస్తోంది. అగ్రికల్చర్ మినిస్టరుగారు పక్షపాతము చేస్తున్నారని దామోదరరావుగారు నింద వేశారు, అది అన్యాయము, ఆయన కాటన్ వేస్తే ఎవరు కొనడానికి రాలేదనే మాట చెప్పారు, సమావేశాలు మొదలై నెల రోజులు అవుతోంది, డిపార్టుమెంటుకు తెలపలేదు, నాకు ఒక కార్డు అయినా వ్రాయలేదు, చెప్పలేదు, అందుకని కార్పొరేషన్‌వారు అక్కడ ఏజన్సీ పెట్టలేదన్నంత మాత్రముచేత అట్లా నింద వేయడం మంచిదిగాదు. పశువుల ఆసుపత్రుల్లో మందుల గురించి వై. వెంకటరావుగారు చెప్పారు. జనరల్‌గా ఒక సర్క్యులర్‌గా పంపించాము, పంచాయతీరాజ్ మినిస్టరుగారికి చెప్పడం అయింది, ప్రతి పంచాయతి సమితి హాస్పిటల్‌కు 500 రూపాయలు మందుల కొరకు యివ్వాలని మేము యిచ్చేది చాలడము లేదని చెప్పాము, తెలంగాణాలో వున్నటువంటి పశువైద్యశాలల్లో అందరు ఆంధ్రులు వుంటున్నారని ఈశ్వరిబాయిగారు చెప్పారు. అట్లా ఎవరుకూడా లేరు. పశువులకు భీమా పథకము పెట్టమన్నారు, కొన్ని చోట్ల జరుగుతోందిగాని జనరల్‌గా భీమా అయితే లేదు. పోతే పశు గ్రాసము

గురించి చెప్పారు, దాని గురించికూడా చేస్తున్నాము, పశు వైద్యశాలలు ఎక్కువ కావాలని కమలమ్మగారు చెప్పారు. మేలుజాతి పశువులను తూర్పు గోదావరి జిల్లాలో అభివృద్ధి చేయాలన్నారు. హెచ్చుగా వున్నవి. ఇంకా కూడా చేస్తున్నాము. మిల్క్ సెంటర్స్ గురించి ఒకటి రెండు మాటలు చెబుతాను, వెస్ట్ గోదావరిలో తక్కువగా పెట్టారు అన్నారు, హనుమాన్ జంక్షన్‌లో వుంది; భీమడోలులో పెట్టాము, వెస్ట్ గోదావరినుండి వచ్చే పాలు అక్కడ వెళ్లుతున్నాయి. హార్లిక్స్ ఫ్యాక్టరీవారికి త ణు కు, నర్సాపురం తాలూకాలు కంప్లీటుగా అప్పజెప్పాము, యీస్ట్ గోదావరిలో వున్న మూడు తాలూకాలు, యిక్కడ వున్న రెండు తాలూకాలు, అంటే అయిదు తాలూకాలకు సంబంధించి వుంటుంది, ఆ హార్లిక్స్ ఫ్యాక్టరీవారు, డిశంబరులోనో జనవరిలోనో పెట్టబోతున్నారు.

ఇంతే కాకుండా యింకా 12 పెడుతున్నాము. ఏమీ పెట్టడంలేదనడం న్యాయం కాదు.

శ్రీ వి. సత్యనారాయణ :—పాల ఫాక్టరీస్ వస్తున్నాయా లేదా ? సొసైటీస్ రిజిస్టరుఅయినా చేయాలి.

శ్రీ కె. వెంకటరత్నం :—పెట్టమన్నాము. పెడుతున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఊరికే పొగుడుకోకండి.

శ్రీ కె. వెంకటరత్నం :—పొగడుకోడం కాదు. పాలకొల్లులో పాలసొసైటీ పెట్టారు. మిగతాచోట్లకూడా పెట్టారు. నాలుగైదు కోట్ల రూ. లతో రాజమండ్రిలోను మిగతాచోట్ల కడుతున్నారు ఫాక్టరీస్. అక్కినేని భాస్కరరావుగారు డయిరీ ఇంజనీరింగు స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్ కావాలన్నారు. అదికూడా చేస్తున్నాము. రాయలసీమలో చిత్తూరులో పెట్టారు. కడపలో చిల్లింగు కేంద్రం చేస్తున్నాము. అనంతపురంలో యిప్పుడు కూలింగు కేంద్రంగా వుంది అది చిల్లింగ్ కేంద్రముగా చేస్తున్నాము. కర్నూలులో 22 లక్షల రూ. లు ఖర్చుచేసి ఒక డయిరీ పెడుతున్నాం. అంతాకూడ తయారైంది, ఒక నెల రోజులలో ఓపెన్ అవుతుంది. తెలంగాణా ఏరియాలో కొన్ని కేంద్రాలు పెట్టలేదన్నారు జనార్ధనరెడ్డిగారు. మాకు ఎక్కడో సరిగా చెబితే చర్య తీసుకుంటాము. మాకు కార్డుముక్క వ్రాయండి చాలు. తెలంగాణాలో 408 సొసైటీలు ఉన్నాయి. 188 పని చేస్తున్నాయి. ప్రభుత్వంవారు 28 లక్షల రూ. లు యిచ్చారు. వాణిజ్య బాంకులు 28 లక్షలు యిచ్చారు. ఇంతే కాకుండా నల్గొండ జిల్లాలో సన్నకారు రైతులకే కాకుండా వ్యవసాయ కూలీలకు ఉపయోగపడడానికి 24 లక్షలు కేటాయించారు. డబ్బు డిస్ట్రిక్టు కలక్టర్సు ఇస్తున్నారు. సోమేశ్వరరావుగారు సంఘాలు సరిగా లేవన్నారు. అది కాదు. రాజకీయాలవలన అంటే కొన్ని గ్రామాలలో కొంతమంది సొసైటీస్ కావాలని కొంతమంది వద్దు అనడంకూడా ఉంది. ఇటువంటి పేచీలు వున్నాయి. కావలసినచోట్ల పెడుతున్నాం. 400 సొసైటీలు ఇక్కడున్నాయి. 185 పనిచేస్తున్నాయి. రంగదాసుగారు భళ

పెద్ద నింద వేశారు. 45 పైసలకు కొని 50 పైసలకు అమ్ముతున్నారన్నారు మేము 5 శాతం వెన్న తక్కువగా వుంటె పాలు తీసుకోవడంలేదు. అటువంటి పాలు వద్దన్నాము. ఈ రోజు కృష్ణా గుంటూరు జిల్లాలలో 6 శాతం వెన్న లేకపోతే రిజక్టు చేస్తున్నాము. ఏదో బ్లాక్‌మార్కెటు చేసి డబ్బు దోచుకుంటున్నారనడము సమంజసము కాదు.

శ్రీ కె. రంగదాసు :—మీరు 1-24 పైసలకు తక్కువకు హైదాబాదులో అమ్ముతున్నారా? అది బ్లాక్‌మార్కెటు కాదా ?

శ్రీ కె. వెంకటరత్నం :—నిందలు ఊరికే వేయవద్దు. టోన్డ్‌పాలు 1-10 పైసలకు అమ్ముతున్నారు. పాలు లేవు. 28 వేల లీటర్సు కావాలి అవికూడ ఇక్కడ చాలశంలేదు. నీరులేక పశువులు పాలు ఇవ్వడంలేదు. ఇంకా 70-80 వేల లీటర్సు పాలు మనకు కావాలి.

శ్రీ కె. రంగదాసు :—వారు అలాగ చెప్పడం సభకు మర్యాద కాదు. ఇక్కడ 1-24 పైసలకు అమ్ముతున్నారు. 1-10 పైసలకు ఎక్కడా అమ్మడంలేదు. కన్‌స్యూమర్సుకు ఎంత ఇస్తున్నారు, మీరు ఎంతకు అమ్ముతున్నారు ?

శ్రీ కె. వెంకటరత్నం :—రంగదాసుగారూ జాగ్రత్తగా మాట్లాడాలి. పాలు లేనప్పుడు టోన్డ్‌పాలు 1-10 పైసలు అమ్ముతున్నాము. పాలు ఉన్నప్పుడు 1-24 పైసలకు అమ్ముతున్నాము. 3-5 శాతం వెన్న ఉంటే 1-24 పైసలు, 4-5 శాతం వెన్న ఉంటె 1-28 పైసలు, 6 శాతం వెన్న ఉంటె 1-40 పైసలు అమ్ముతున్నాము. టోన్డ్‌పాలు 1-10 పైసలకు అమ్ముతున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ ఊరిలో 1-10 పైసలకు ఎప్పటినుంచి ఇస్తున్నారు?

శ్రీ కె. వెంకటరత్నం :—ఇప్పుడు అమ్ముతున్నారు. 1-10 పైసలకు ఎక్కువ లేదు. బ్లాక్‌మార్కెటు ఏమీ లేదు.

శ్రీ జె. దామోదరరెడ్డి :—1-10 పైసలకు అమ్మడంలేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—టోన్డ్‌పాలు 1-10 పైసలకు అమ్ముతున్నారు

శ్రీ జె. దామోదరరెడ్డి :—ఎక్కడ అమ్ముతున్నారు. అసంబ్లి అయిన తరువాత వచ్చి చూడండి.

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ):—1-10 పైసలకు ఎక్కడ అమ్ముతున్నారో చెప్పండి.

శ్రీ కె. వెంకటరత్నం :—టోన్డ్‌పాలు అంటే పౌడరు పాలు 1-10 పైసలకు అమ్ముతున్నారు. 4-5 శాతం వెన్న ఉన్న పాలయితే 1-28 పైసలు ఉంది. ఏమీ మేము దాచడంలేదు.

శ్రీ కె. రంగదాసు :—3 శాతం పాలు మీరు ఎంతకు కొంటున్నారు ?

శ్రీ కె. వెంకటరత్నం :—90 పైసలకు కొంటున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఇలాగ ఇంటరప్ట్ చేస్తే వారు పూర్తి చేయలేరు.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—1-10 పైసలకు ఎక్కడ అమ్ము తున్నారో చెప్పండి.

శ్రీ కె. వెంకటరత్నం :—నేను ఇప్పుడు మీకు లెక్కలు చెబుతున్నాను. టోన్డ్‌మిల్క్ 1-10 పైసలు, 3-5 శాతం వెన్న ఉన్న పాలు 1-24 పైసలు, 4-5 శాతం వెన్న ఉన్న పాలు 1-28 పైసలు, 6 శాతం వెన్న ఉన్న పాలు 1-40 పైసలు అమ్ముతున్నారు. ఇందులో బ్లాక్‌మార్కెట్ ఏమీ లేదు. ఈ డిమాండును బలపరచా లని కోరుతున్నాను.

శ్రీ కె. సోమేశ్వరరావు :—అధ్యక్షా, గంటసాల...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నా పర్మిషను తీసుకుని మెంబర్లు మాట్లాడాలి. అలాగ అందరూ లేచి మాట్లాడుతుంటె కష్టము. కాకానిగారూ వారు ఒకటి అడుగుతున్నారు. పాలు కొనే ధర తెలవిస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—పాల ధర కరపత్రాలలో ఉన్నది. 5 శాతం ఉంటె తీసుకోవడం లేదు. 6 శాతం ఉంటె 100 పైసలు హైద్రాబాదులోనూ, బెజవాడ వైజాగులో 94 పైసలకు, వరంగల్లులో 94 పైసలకు, రాజమండ్రి 94 పైసలకు, చిత్తూరులో 90 పైసలకు కొంటాము.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా......

Sri Ch. Parasurama Naidu :—Point of Order Sir.

Mr. Deputy Speaker :—There is no point of Order.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—నేను ఏమీ మాట్లాడనిదే పాయింటు ఆఫ్ ఆర్డరు అంటున్నారేమిటి ?

Mr Deputy Speaker :—Are you raising the Point of Order on the Forest Demand ?

Sri C. H. Parasurama Naidu :—Yes Sir.

Mr. Deputy Speaker :—Please confine yourself to Forest Dept.

Sri C. H. Parasurama Naidu :—Regarding Agriculture.....

Mr. Deputy Speaker :—I am not going to allow this. This is very objectionable.

Sri M. Narayana Reddy :—A Point of Order under Rule No. 327 is as follows: "Page 98, Rule 327 Time-limit of debate (1) whenever the debate of any motion in connection with a Bill or any other motion becomes unduly protracted, the Speaker may, after taking the sense of the House, fix a time-limit for the conclusion of discussion at any stage or all stages of the Bill or the motion, as the case

may be." Here Sir, the time has already exceeded. We have trespassed into the private Member's resolution as well as Bill. You may kindly see that it is finished.

Mr. Deputy Speaker:—I have already stated that the time which is going to be lost on account of the Minister's reply will be extended.

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—అధ్యక్షా చాలామంది సభ్యులు ఫారెస్టు డిపార్టుమెంటుమీద కొన్ని సూచనలు ఇచ్చారు. కొందరు సపోర్టు చేసారు. వారందరికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇండివిడ్యువల్‌గా నామీద మాట్లాడని వారికి కూడా నా కృతజ్ఞతలను తెలుపుతున్నాను. ఎవరో ఒక మెంబరుగారు నామీద వ్యక్తిగతంగా మాట్లాడినవారికి తప్ప మిగిలినవారందరికి నా కృతజ్ఞతలను తెలుపుచున్నాను.

Sri A. Sriramulu:—It is an insinuation. He must poin tout which Member has put it whether it is concerete and whether it is specific; otherwise we cannot agree for the general insinuation like that.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆ మెంబరుగారి సంభాషణగురించి మనవి చేసినప్పుడు మనవి చేస్తాను. తొందర పడితే ఎట్లా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీ ఉపన్యాసం వరకే పరిమితం అయితే బాగుంటుంది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, శ్రీ వంకా సత్యనారాయణ గారు కూపుల వేలము పాట ఆపివేసి గిరిజన సహాకార సంఘములకు ఇవ్వాలని చెప్పారు. చాలా అలాగే జరుగుతున్నాయి. ఇప్పుడు విశాఖపట్టణం కోఆపరేటివ్ సొసైటీ, కార్పొరేషను ఉంది. కార్పొరేషనువారు కూడా పాటలు సాడుతున్నారు. చాలామంది కూడా పాటలు పాడుచున్నారు. వారికి 10% డిస్‌కౌంటు ఇస్తున్నాము. అది వారికి ఇచ్చే లాభం. పూర్తిగా ఇస్తే చాలా నష్టం ప్రభుత్వానికి వస్తుందని మనవిచేస్తున్నాను. శ్రీ భాస్కరరావుగారు అడవులను తీసివేసి ఈ భూములలో పండ్ల తోటలు వేయమని చెప్పారు. ఇప్పటివరకు అడవి జాతి మొక్కలతోపాటు వ్యవసాయపు పంటలను కూడ కుమ్రి పద్ధతిక్రింద పండించుటకు చాలా భూములు ఇస్తున్నాము. కుమ్రి కల్టివేషను కూడా కొన్ని జిల్లాలలో చాలా బాగా పని చేస్తున్నాయి. ఇప్పుడు ఈ పథకం ఎక్స్‌పరమెంటల్‌గా చేసినాము. ఈ పథకాన్ని మిగిలిన జిల్లాలకు కూడా విస్తరింపచేయవచ్చును. గౌరవనీయులైన శ్రీ కె. కె. వి. రాజుగారు మనకు విదేశీ మారక ద్రవ్యము లభించే రబ్బరు, మిరియపు తోటల భవిష్యత్ప్రణాళికలను గురించి సెలవిచ్చారు. ఇప్పుడు రబ్బరు తోటలు 500 ఎకరాలు వేసాము. ఇంతవరకు వేసిన తోటలను రబ్బరు బోర్డు నిపుణులు పరిశీలించి పెద్ద ఎత్తున ఈ తోటలు వేయవచ్చునని ధృవీకరించేవరకు వీటిని ఆపు చేసాము. 5 సంవత్సరాలు అయిన తరువాత దీని రిజల్టు చూసి ప్రారంభిస్తామని మనవిచేస్తున్నాను మిరియపు తోటలు ఎక్కువగా

వేయాలని చెప్పారు. మిరియపు తోటలు విస్తర్ణం తీసుకొనివచ్చి చాలామటుకు వేసాము. ఆ విస్తర్ణంకూడా చాలా బాగా పెరిగింది. బాగా లాభసాటిగా వస్తుంది. ఈ సంవత్సరం ఒక 100 ఎకరాలలో మన నార్లు, అంటులు వేయడానికి నిర్ణయించారని మనవిచేస్తున్నాను. గిరిజనులచేత కూలి లేకుండా పని చేయించుకుంటున్నారనియు, పార్వతీపురం ఏరియాలో చెట్లు నరకుటకు డబ్బు యివ్వడం లేదనియు, రోడ్డు పథకమునకు 40,000 రూ. లు మంజూరు అయితే ఈ పని కాకుండా ఈ డబ్బు దుర్వినియోగమయినదనియు, కిమిలి పంచాయితీలోని 13 గ్రామముల ప్రజలను ఆ గ్రామములనుండి ఖాళీ చేసి వెళ్లిపొమ్మని అటవీశాఖ వారు నోటీసులు యిచ్చారనియు ఆరోపణలు చేసినారు. చదలవాడు, గంజిగడ్డి, సత్యవరప్పాడు, కందలగాడి, గణవారం, వెల్లమామిడి, మండిపుట్టు, ఎర్రివరం, కన్నరం చిరేడు, కూర్మన్న వాకలు, సంతనేరెడుపల్లి గ్రామాలలో సుమారు 100 ఎకరాలు అడవి 1971 మార్చి, ఏప్రిలులో కొట్టి అక్రమణ చేయగా డి. ఎఫ్. ఓ గారు పంపించారు తప్ప అక్రమంగా పట్టాదార్లను కాని, భూమిని సాగు చేస్తున్న వారిని కాని, వారికి ఉన్న హక్కులను కాని తొలగించలేదని మనవిచేస్తున్నాను. విశాఖ జిల్లా కలెక్టరుగారు క్షామ నివారణ పథకం క్రింద గూడెం మర్రిపాకల రోడ్డు 1 మైలు 2 ఫర్లాంగులు వేయుటకు 40,000 రూ. లు ఇచ్చారు. అది విశాఖ పట్టణం డివిజనులోనిది కాదు. కాకినాడ డివిజనులోనిది. ఆ రోడ్డు పూర్తిగా వేశారు. 40 వేల రూపాయలు ఖర్చు అయింది. ఏదైనా వ్యత్యాసం ఉంటే వారు మాకు సరైన రిపోర్టు పంపిస్తే మేము యాక్షను తీసుకుంటామని మనవిచేస్తున్నాను. తరువాత నా వ్యక్తిగతమైన విషయం గురించి మాట్లాడారు. 3 సంవత్సరాల క్రిందట మా జిల్లాలో జయరామ్‌గారు అనే డి.ఎఫ్.ఓ గారు ఉండేవారు. అయన ఐ. ఎఫ్. ఎస్. వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలంటే చీఫ్ మినిస్టరుగారే చేయాలి, చీఫ్ మినిస్టరుగారి సెలవు లేకుండా మేము ఏమీ చేయడానికి వీలులేదు. నేను ఏదో చెబితే వినలేదని ట్రాన్స్‌ఫర్ చేశానని వారు సెలవిచ్చారట. గుంటూరులో రెండు సంవత్సరాల బట్టి నావద్ద ఉంటే ఆయనమీద ఛార్జెస్ పెట్టినా, అక్కడినుంచి ఇంకో చోటికి తిప్పినా? మొన్ననే వారు నా దగ్గరకు వచ్చి ఫారిన్ వెళతానని అంటె ఆయనను రికమండ్ చేశాను. పెర్మిషను కూడా ఇప్పించాము. అందుచేత అలా పర్సనల్ విషయాలను గురించి మాట్లాడడం అన్యాయం. తరువాత పేపర్లలో పడిందని చెప్పారు. అది నేను చూడలేదు. నాకేదో రిటన్‌గా వ్రాసానని చెప్పారట. నాకు రిటన్‌గా వ్రాసినది ఇంతవరకు అందలేదు. ఎక్కడో ఏదో జరిగితే జనరల్‌గా చెప్పడం అన్యాయం. వారు చేసిన పని నేనుకూడా మనవిచేయవలసిఉంటుంది. ఎండోమెంట్సు మినిస్టరుగారిని......

శ్రీ ఎ. శ్రీరాములు (ఏలూరు):— వారు చేసినది ఇక్కడ చెప్పడమేమిటి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— అయితే చెప్పడం మానివేస్తాను.
శ్రీ వెంకటరత్నంగారు నెల్లూరు జిల్లాలో ఏమీ చెట్లు లేని అడవులు చాలా ఉన్నవనియు, వీటిని అడవులనుండి తొలగించమనియు, రిజర్వులైనులు గ్రామ సరిహద్దు

లకు అనుకొనే ఉన్నవనియూ సెలవిచ్చినారు. నెల్లూరు జిల్లాలో 53,147 ఎకరముల భూమిని అడవి నుండి మినహాయించడమైనది. ఈ జిల్లాలో అడవులు 16.5% మాత్రమే ఉన్నాయి. అందుచేత యింక వీటిని తగ్గించుట సక్రమము కాదు. రిజర్వు లైనుల వలన ఏమైనా యిబ్బందులు కలిగినచో, అవి నా దృష్టికి తెస్తే నేను సరిచేయిస్తాను. సెటిల్‌మెంటులో ఉన్న రిజర్వులు అయితే ఫారెస్టు సెటిల్‌మెంటు ఆఫీసరు దృష్టికి ఈ విషయము తెస్తే, వారు తీర్పు ఇస్తారు. నాగర్ కర్నూలులో మేకలను అడవిలోనికి పోనిస్తే, నెల్లూరులో ఎందుకు పోనివ్వరాదని అడిగారు. నాగర్ కర్నూలు, నల్గొండ జిల్లాలలో అనాది నుండి మేకలు మేపుకొనుటకు అనుమతించినారు. ఇది అడవుల నాశనమునకు దారితీస్తుందని తెలిసి మనము ఈ పద్ధతిని కొత్త ఏరియాలకు విస్తరింపచేయకూడదు. ఓంకార్‌గారు విలువైన అటవీ భూములను పట్టామీద యిచ్చుచున్నారనీ భూస్వాములు, గుత్తదారులు కలసి అడవులు నాశనము చేస్తున్నారని సెలవిచ్చినారు... ఇంటరప్షన్.... ఆ పట్టాల వివరములు, అడవి నాశనము జరుగుచున్న వివరములు నాకు యిస్తే, వీటికి కారకులైన వారిమీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. భూపతిపేట గ్రామస్థులను బాధిస్తున్నారని చెప్పారు అది సరియైన ఆరోపణ కాదు. ఆ గ్రామస్థులు గుంపులు గుంపులుగా వచ్చి దౌర్జన్యముతో వెదురు తోటలు ఆక్రమించి, మొక్కలను పెల్లగించి, చుట్టూ ఉన్న నుళ్ళకంచను కోసివేసి టేకు నారమడులకు నష్టము కలిగించినారు, అప్పుడు జిల్లా అటవీ శాఖాధికారి పోలీసు సహాయము పొందవలసివచ్చింది. అంతేగాని వారికి అక్రమంగా ఏమీ బాధించడం జరగలేదని మనవిచేస్తున్నాను. తరువాత ఈ ఫారెస్టు ప్రొడ్యూస్ మీద గిరిజనులకు పూర్తి హక్కులు ఇవ్వాలన్నారు. వారిని గురించి ఒక కార్పొరేషను పెట్టారు. అది వాళ్ల లాభము కోసమే పెట్టారుగాని మరొకటి కాదు. మొక్కలను పెంచి రైతులకు ఇవ్వాలని కోరారు. రాయలసీమలో ఏటా 12 లక్షలు మొక్కలు, క్షామ నివారణా పథకము క్రింద ఉచితముగా పంచిపెట్టుటకు ఒక స్కీము తయారుచేయుచున్నారు. క్రమముగా దీనివలనగల ప్రయోజనాలు ప్రజలకు తెలుస్తుంది. ఇల్లే మిగిలినచోట్ల కూడ ప్రజలు మొక్కలు కావాలని ముందుకువస్తే, అటవీశాఖవారు తప్పక సరఫరా చేస్తారు. మా డిపార్టుమెంటువారు తప్పకుండా ఉచితంగా ఇస్తారని మనవిచేస్తున్నాను. మేకలను మేపుకొనుటకు అనుమతి నివ్వవలెననే విషయము గురించి ఇందాకే సెలవిచ్చాను. పేద ప్రజలకు పంపిణీ కొరకు 10,154 ఎకరముల భూమిని అడవుల నుండి తీసివేయడమైనది. అందుచేత యింకా అదనముగా ఏమీ మినహాయింపు చేయనవసరములేదని ప్రభుత్వము భావిస్తోంది. గొర్రెలను, మేపుకొనుటకుగాను డబ్బు వసూలుచేయడం గురించి మా డిపార్టుమెంటుకు రూల్సు లేవు. ఎక్కడైనా ఇండివిడ్యుయల్‌గా రిపోర్టు చేస్తే విచారిస్తాము. ప్రభాకరరావుగారు ఎత్తు ప్రదేశములలో నిమ్మగడ్డి మరియు సుగంధ తైలముల నిచ్చే గడ్డి మొక్కలను పెంచవలెనని సెలవిచ్చినారు. ఇదివరకే ఏటా 50 వేల మొక్కలు హైదరాబాదులో వేస్తున్నాము, నిమ్మగడ్డి వగైరా ఇచ్చే మొక్కలు. మాచ్‌ఖండ్ బేసిన్‌లో నిమ్మగడ్డిని పెంచుతున్నాము. శ్రీమతి కమలాదేవిగారు కొన్ని విషయాలలో పళవాళ్ళు

ఇచ్చారు, చాలా సంతోషము. మొక్కలు నాటడం వగైరా పెద్దఎత్తున చేయుటకు మాకు ఇచ్చిన ఫండ్సు బట్టి చేస్తున్నాము. అంతకంటే ఎక్కువ అవకాశము లేకపోయింది. మేము ఇచ్చిన రిపోర్టులో ఏయే జాతులు ఎన్నెన్ని పోతాయో అందులో ఇవ్వబడింది. అందుచేత వారు ఇచ్చిన సలహాలకు నా కృతజ్ఞత తెలుపుతున్నాను. రంగదాసుగారు మహబూబునగర్ జిల్లాలో అడవిలోనికి మేకలు వస్తే మేకకు 10 రూపాయలు చొప్పున జరిమానా వసూలు చేస్తున్నారని, యాక్టు ప్రకారము 5 రూపాయలు మాత్రమే వసూలుచేయాలని సెలవిచ్చారు యాక్టు ప్రకారము ఇంత మొత్తము అని లేదు. మా డిపార్టుమెంటువారు చెప్పారు. ఆ యాక్టు ప్రకారము ఏదైనా జరగకుండా ఉండినట్లయితే అది సెలవిచ్చినట్లయితే దానిమీద నేను యాక్షను తీసుకొంటాను. రంగదాసుగారు ఇంకొకటి కూడ సెలవిచ్చి ఉన్నారు. కాంటూర్ బండింగ్ కొండలలోనేగాని పల్లపు భూములలో చేయకూడదని వారు సెలవిచ్చినారు. సాధారణముగా యిల్లె చేయడం జరుగుతున్నది. తరువాత దీంట్లో ఆదాయము చాలా పెరగడంలేదని చాలా తక్కువ అని వాళ్లు కట్ మోషన్సు ఇచ్చారు. దానికి ఒక చిన్న మనవి. 1962-63 సంవత్సరం రూ.437.43లక్షలు ఆదాయము వచ్చింది. 1971-72లో రూ. 956.56 లక్షలకు ఆదాయము పెరిగింది. మరి వారు చెప్పింది ఎంతవరకు నిజమో గుర్తించాలి. అదే విధంగా 69-70 లో 604 లక్షల రూపాయలు ఆదాయము, 70-71 లో 663 లక్షలు, 71-72 లో 956.56 లక్షలు ఆదాయము. అందుచేత ఆ విధంగా చెప్పడానికి అవకాశము లేదు. కనుక ఈ కట్ మోషన్సును విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. తరువాత ఇంతవరకు, 4,07,751 ఎకరముల భూమిని అడవుల నుండి విడదీయడమైనది. ఇంకా నాలుగు వేలు చిల్లర తీయడానికి ఆలోచన ఉన్నది. అందుచేత ఇన్నివేల ఎకరములు తీసివేసిన ఇలాగు తీసివేస్తూఉంటే అడవిని పెంచడానికి ఏ విధంగా అవకాశముంటుందో ఆలోచించాలని కోరుతున్నాను. మాకు వచ్చే ఆదాయము మేమే ఖర్చు పెట్టేట్లయితే మేము ఈ అడవుల నుండి ఇంకా ఎక్కువ ఫలితము, ఆదాయము చూపించగలము. కాని అందరి క్షేమం కోసం మా తాలూకు డబ్బు ఇతరంగా కూడ ఖర్చు పెట్టడము జరుగుతున్నది. కనుక నా డిమాండును మెంబర్లందరు యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రంగదాస్:— ఈ యాక్టులో స్పష్టంగా ఉన్నది, 5 రూపాయలకు మించకుండా వేయాలని. యాక్టులో ఏ విధంగా ఉన్నదో నేను చూపించడము ఎందుకని. వారి ఆఫీసర్లు ఇక్కడే ఉన్నారు. కాబట్టి యాక్టులో ఇదివరకు ఉన్నది ఏమైనా మార్చిఉంటే, ఆ జి. ఓ. చూపించమనండి.

టెంపరరీ ఛెయిర్మెన్:—వారి ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఇది కాదనిచెప్పారు. కాదు యాక్టులో ఈ విధంగా ఉన్నదని మీరు చూపించగలిగితే సవరించుకొంటామని హామీ ఇచ్చారు కదా.

శ్రీ కె రంగదాస్:— వారు రేపు అయినా ఆ యాక్టు చూసి ఈ సభా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను.

DEMAND NO. XX AGRICULTURE — Rs. 10,49,32,300

Mr. Deputy Speaker: –The question is:

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

రైతుల పంటకు, పశువులకు భీమా పథకాన్ని అమలు పర్చనందులకు

The cut motion was negatived.

Sri M. Nagi Reddy pressed for a division. The House divided.

Ayes—23
Noes—60
Neutrals—Nil

The cut motion was negatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

To discuss the faulty process of fertiliser distribution and the working of the Department with special reference to propagation of new techniques.

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

విశాఖపట్నం తాలూకాలో నూతులు త్రవ్వటకు లోన్సు ఇచ్చి అందులో 1–4 సబ్సిడీగా ఇచ్చుటకు అంగీకరించి మొత్తం వసూలు కణితి మొదలగు గ్రామాల్లో రైతులనుండి మొత్తం వసూలు చేస్తున్నందున –

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

For failure to supply fertilisers to ryots.

The cut motion was declared negatived.

Sri Y. Venkatarao pressed for a division. The House divided.

Ayes—23
Noes—65
Neutrals—Nil

The cut motion was nagatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

For the failure of the Government in not providing adequate loan facilities, fertilizer supplies etc., to the ryots of Telangana region.

To reduce the allotment of Rs. 10,49,32,300 for Agriculture by Rs. 100

To criticise the Government for not modernising agriculture and encouraging agriculture and ercouraging collective Co-operative Farming.

The cut motion was negatived.

DEMAND NO. XXI FISHERIES — Rs. 1,31,78,700

Mr. Deputy Speaker :—The question is,

To reduce the allotment of Rs. 1,31,78,700 for Fisheries by Rs. 100

To criticise the working of fish farms.

To reduce the allotment of Rs. 1,31,78,700 for Fisheries by Rs. 100

మత్స్య పరిశ్రమను చేద్దామని తలంపుతో ప్రభుత్వం మిషన్ బోమ్ము తమ వృత్తికాని వారికి సప్లయి చేస్తూ వృత్తిదార్లు ప్రభుత్వాన్ని అప్లికేషన్లు ద్వారా కోరినా శాంక్షను చేయనందున —

To reduce the allotment of Rs. 1,31,78.700 for Fisheries by Rs. 100

చాలా వెనుకబడిన జాతిగానున్న వీరున్న గ్రామాలను విశాఖలో దిబ్బ పాలెం, రెండుగుళ్లపాలెం అప్పకొండ, అభివృద్ధిచేయుటకు ప్రత్యేకంగా వారి వృత్తికి సంబంధించిన పనిముట్లు తక్కువ ధరలతో ఇచ్చి సహాయ పడకుండాను యీ ప్రజలున్నచోట రహాదారులు పోయిన రహాదారులు మరామత్తు చేయడం కాని, కొత్త రహాదార్లు నిర్మించనందున తమ వృత్తి అభివృద్ధికి సహాకరించక పోయినందున

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 1,31,78,700 for Fisheries by Rs. 100

To criticise the Government for its total neglect of the fishermen community engaged in food production.

The cut motion was negatived.

DEMAND NO. XXII ANIMAL HUSBANDRY — Rs. 5,95,52,000

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 5,95,52,000 for Animal Husbandry by Rs. 100

For the failure of the Government in not expanding dairy farming in Telangana commensurate with its counterpart (Andhra) inspite of funds being provided.

To reduce the allotment of Rs. 5,95,52,000 for Animal Husbandry by Rs. 100

To demand the Government that Co-operative Dairy Farms be introduced in the entire State and the Dairy Farm in Kakinada be modernised.

DEMAND NO. XL FOREST — Rs. 5,71,76,200

To reduce the allotment of Rs. 5,71,76,200 for Forest by Rs. 100

To discuss corrupt practices of the Department leading to loss of revenue.

The cut motions was negatived.

DEMAND NO. LV CAPITAL OUTLAY ON SCHEMES OF GOVERNMENT TRADING — Rs. 24,17,15,400

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 24,17,15,400 for Capital Outlay on Schemes of Government Trading by Rs. 100

for Failure of the Government to control prices by taking over wholesale trade in food grains.

The cut motions were negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 10,49,32,300 under Demand No. XX-Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs. 5,95,52,000 under Demand No. XXII-Animal Husbandry".

"That the Government be granted a sum not exceeding Rs. 3,70,000 under Demand No. XLVI-Capital outlay on schemes of Agricultural Improvement and Research".

"That the Government be granted a sum not exceeding Rs. 24,17,15,400 under Demand No. LV-Capital Outlay on Schemes of Government Trading".

"That the Government be granted a sum not exceeding Rs. 1,31,78,700 under Demand No. XXI-Fisheries".

"That the Government be granted a some not exceeding Rs. 5,71,76,200 under Demand No. XL-Forest Department".

"That the Government be granted a sum not exceeding Rs. 3,00,000 under Demand No. LIII-Capital Outlay on Forests".

The motions were adopted and the grants made",

## NON-OFFICIAL BUSINESS BILL

### THE ANDHRA PRADESH HIGHWAY BILL, 1972.

Sri M. Narayan Reddy :—Sir, I beg to move "That leave be granted to introduce the Andhra Pradesh Highway Bill, 1972".

Mr. Deputy Speaker :—Motion moved. (pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Highway Bill, 1972".

The motion was adopted.

## RESOLUTIONS

*re* : NEED TO IMPLEMENT LICENCING SYSTEM FOR REGULATING PRIVATE MONEY LENDING BUSINESS.

Sri M. Narayan Reddy :—Before we take up the resolution standing in the name of Sri M. Nagi Reddy, two statements I want to make. One is about 45 minutes have been taken by the other items of business, from out of the time alloted for private members' business. Private members time is very zealously preserved; not even a minute is curtailed. I may also bring to your kind notice a precedent of our own Parliament on 26th March 1965, such a question arose and even where it involved. 5 minute a motione had to be decided or the sense of the House should be taken. according to the decision then given, What I want to state is that unless either the sense of the House is taken or a motion is adopted time for the Private Members' Business should not be curtailed. This may be taken for future occasions. It is considered to be very very important under Parliamentary procedure. The second thing I want to tell is, the motion which my hon. friend Sri Nagi Reddi is going to move is the same as the Bill that I moved on the same subject on the last non-official day. The present resolution of Mr. Nagi Reddy is couched in general terms and the substance of the resolution is to extend the provisions of the Hyderabad Money-lenders Act to the Andhra region. Since this matter has been thoroughly discussed in this House on My bill and the Government has assured to bring a very comprehensive Bill very shortly on the subject which is covered by the present resolution, I request, through you, the mover of the resolution to kindly withdraw the resolution with the leave of the House, so that the next resolution may be taken up for consideration, which deserves attention of the House. I would only appeal to the hon. Member, through you, Sir.

Sri M. Nagi Reddi :—(He stood up and began speaking in Telugu).

Mr. Deputy Speaker :—One pertinent point, Mr. Nagi Reddy. Without moving your resolution, I think you cannot speak or withdraw. If you do not move the resolution, how can you speak on the resolution at all.

Sri M. Narayan Reddy :—After moving the resolution, and after speaking a few words on it, he can ask leave of the House to withdraw it.

Sri M. Nagi Reddy :—Now I shall move my resolution, Sir. I beg to move :

"This House recommends to the Government that immediate steps should be taken by the Government to implement licencing system for regulating the private money-lending business, in order to bring the private money-lending business under control, to check illegal earnings and to unearth the black money in the State".

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇదివరకే దీనిమీద చాలా చర్చ జరిగింది. మంత్రిగారు కాంప్రెహెన్సివ్ బిల్లు తీసుకువస్తామని అన్నారు. నేను నా నాన్అఫీషియల్ రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకొనే ముందు ఒకటి రెండు సూచనలు చెప్పి ముగిస్తాను. గ్రామీణ ప్రాంతాలలో నూటికి 15 వంతుల అప్పులు బ్యాంకులు, గవర్నమెంటుగాని, కోఆపరేటివ్ సొసైటీలుగాని ఇస్తున్నవి. మిగతా 85 వంతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్థులు అప్పులు ఇస్తున్నారు. వారు వసూలుచేసే వడ్డీ చాలా విపరీతంగా ఉంటున్నది. వారు తక్కువ ఇచ్చి ఎక్కువ వ్రాయించుకొని ఇస్తున్నారు. లాండ్ సీలింగ్ వస్తుంది అన్న తర్వాత గ్రామాలలో యీ ప్రయివేట్ వడీ వ్యాపారమే స్థంభించిపోయింది. అందువల్ల ప్రయివేట్‌గా ఉన్నటువంటి బ్లాక్‌మనీ బయటకు లాగాలన్నప్పటికి, లైసెన్సింగ్ సిస్టమ్ పెట్టడము. అది సక్రమమైన నోట్లు అవునా, కాదా అన్నది తేల్చటానికి ప్రభుత్వానికి లెక్కలు క్వార్టర్లీ రీటరన్స్ వచ్చేటట్లు చేయటం అవసరము. బ్యాంకుల నుంచి ఎక్కువగా పరపతి సౌకర్యం కలుగజేయకపోతే వ్యవసాయం కుంటుపడుతుంది. ఇప్పటికే స్థంభించి ఉన్నది. కాబట్టి యీ కాంప్రహెన్సివ్ బిల్లు వెంటనే చాలా త్వరలోనే వచ్చే సెషన్‌లోపలనే తీసుకువచ్చి రైతులకు సదుపాయం కలుగజేయటానికి పూనుకొంటారని ఆశిస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన హామీ ఫలితంగా నేను నా తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకొంటున్నాను.

Sri M. Nagi Reddy : -I beg leave of the House to withdraw my resolution.

(The resolution was by leave of the House withdrawn.)

*re*: PROVIDING UNEMPLOYMENT RELIEF TO ALL THE UNEMPLOYED ABLE-BODIED PERSONS TAKING INTO ACCOUNT THE DEPENDENT FAMILY OF THE UNEMPLOYED.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, నిరుద్యోగ నిర్మూలనపైన, నిరుద్యోగులకు జీవనభృతి ఏర్పాటు చేసేటటువంటి తీర్మానము ఇది. నాలుగు వారాలు క్రిందట వచ్చింది. ఇపుడు ఇక్కడ మూవ్‌చేయటం జరుగుతున్నది. ఆ తీర్మానం నేను చదువుతున్నాను. I move "This House recommends to the Government to provide unemployment relief to all the unemployed able-bodied persons taking into account the dependent family of the unemployed."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు :— మనం జీవిస్తున్నటువంటి వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ. ఈ వ్యవస్థలో...

శ్రీ జె. వెంగళరావు :— అన్ ఎంప్లాయిమెంట్ మీద మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ అంటారు ఏమిటి ?

శ్రీ సి. వి. కె. రావు :— అందుచేతనే నిరుద్యోగ సమస్య తీవ్రంగా యున్నది. పెట్టుబడిదారు మహాశయులకు కావలసినటువంటిది నిరుద్యోగులు ఉండాలి. పరిశ్రమలు పెట్టేవారు లాభాలు పొందడానికి పెడతారు. నిరుద్యోగులుగా ఉండేటట్లయితే లేబర్ చాల చౌకగా ఉంటుంది. లేబర్ చౌకగా ఉండేటట్లయితే గోపిడి చేయడానికి వీలు ఉంటుంది. కాపిటలిస్టు వ్యవస్థలో సహజంగా నిరుద్యోగం తీవ్రంగా ఉంటుంది. ఏ వ్యక్తి గాని, ఏ కుటుంబంగాని జీవితానికి ఆధారం లేకుండా ఉండే పరిస్థితులు ఉండేటట్లయితే సమాజం అతని, ఆ కుటుంబం గురించి బాధ్యత తీసుకుంటుందా, పని కల్పిస్తుందా ? అతను పనిలేని పరిస్థితిలో ఉండేటట్లయితే అతని పోషణకై సమాజం బాధ్యత వహిస్తుందా ? వహించినట్లయితే అది నిజమగు సోషలిస్టు విధానం. ఈ పరిపాలనా వ్యవస్థలో చాల సోషలిస్టు మాటలను పదజాలాన్ని ఉపయోగించడం జరుగుతున్నది. ఆ మాటలు మాటలుగానే ఉంటున్నాయి. వాస్తవంలో బహుజనం నిరుద్యోగులుగా ఉన్నారు. సాంఘికంగా చూసేటట్లయితే నిరుద్యోగిగా ఉండే వ్యక్తి తనయొక్క మానవత్వాన్ని కోల్పోయిన వ్యక్తిగా సమాజంలో ఉంటాడు. ఆదాయం తక్కువ అయిన మనిషి ఆర్థికంగా బాధపడడమే కాకుండా సమాజంలో ఈ పెట్టుబడి దారీ వ్యవస్థలో నిరుద్యోగి వేళాకోళం చేసే మనిషిగా చూడబడతాడు. నాగరిక ప్రభుత్వం అయ్యేటట్లయితే నిరుద్యోగ బాధనుంచి మనుష్యులను కాపాడాలి. మన సమాజంలో నిరుద్యోగానికి ఎక్కువ గురి అయ్యేవారు అట్టడుగున ఉన్న వారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బహుజనం వ్యవసాయకూలీలు. పట్టణాలలో ఉన్నవారు మధ్యతరగతి కుటుంబీకులు. ఈనాడు వీరు ఎందుకు పనికిరాని మనుష్యులుగా చూడబడుతున్నారు. తాము పని చేస్తామని అన్నప్పటికి కూడ పని కల్పించే విధానం ఈ సమాజంలో లేనేలేదు. తాము జీవించడానికి అవసరంలేని మనుష్యులుగా చూడబడుతున్నారు. కనుక వారి జీవితం దుర్భరమైన కష్ట పరిస్థితిలో యున్నది. అందుచేత మనం సాధించాము. ప్రజాస్వామిక స్వాతంత్ర్యఫలితాలను పొందుతూఉన్నాము, రాజ్యాంగ విధానంలో ప్రతి ఒక్కని హక్కును కాపాడుతూ యున్నాము అని పెద్ద కబుర్లు చెప్పేటప్పుడు ముందు సామాజిక వ్యవస్థలో నిరుద్యోగులయొక్క సమస్యను పరిష్కరించాలి. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ అమాంతంగా అంతం కానక్కరలేదు. ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ పెట్టుబడిదారీ దేశాలు. ఆ దేశాలలో నిరుద్యోగుల రక్షణకు, వారు చచ్చిపోకుండా, వారు బాధపడకుండా వారి పోషణ నిమిత్తం వారికి భృతి ఏర్పరచి యున్నది. ఈనాడు సాంఘిక సంస్కరణలు అమలు పెడుతున్నటువంటి ఇందిరా గాంధీగారి ప్రభుత్వం అక్కడ. ఇక్కడ నరసింహారావుగారి ప్రభుత్వం. మన

రాష్ట్రంలోని నిరుద్యోగుల సంఖ్యను తీసుకొని వారికి పని పాటలు కల్పించలేని పరిస్థితులలో వారియొక్క జీవితం దుర్భరం కాకుండా నిరుద్యోగ భృతిని ఏర్పర్చమని నేను హెచ్చరించడానికి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. పథకములు ఏం చేస్తాము. అవి చేస్తాము, యివి చేస్తాము అని చెప్పడం బాగానే యున్నది. ఇప్పుడు నిరుద్యోగుల సంఖ్య మనకు తెలుసును. ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌లో ఉన్నటువంటి లెక్కలను బట్టి చూచినప్పటికి 10 సంవత్సరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే యున్నది. 1961 లో ఈ రిజిస్ట్రేషన్ రెండు లక్షల వరకు ఉన్నారు. సుమారు రెండు లక్షల మంది నిరుద్యోగుల క్రింద ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లో మన రాష్ట్రంలో రిజిష్టర్ చేసుకొన్నారు. 71 నాటికి మూడు లక్షల పైన రిజిష్టర్ చేసుకొన్నారు. దీని ప్రకారం చూచేటట్లయితే ఎక్కువమంది నిరుద్యోగులు రిజిష్టర్ అవుతున్నారు, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌కి వెళ్ళి రిజిష్టర్ చేసుకొనేవారు మామూలు వ్యక్తులు కారు, వ్యవసాయ కూలీలు అక్కడకు వెళ్ళి రిజిష్టర్ చేసుకోవడం లేదు, చదువురానటువంటి వారు రిజిష్టర్ చేసుకోవడం లేదు. చాలామంది అక్కడ రిజిష్టర్ చేసుకొన్నప్పటికి ఫలితం ఉండదని తెలిసినటువంటి వారే. కొద్దో గొప్పో చదువుకొన్నవారు ఈనాటి మన సామాజిక వ్యవస్థ యందు ఆశ పెట్టుకొన్నటువంటి వారు రిజిష్టర్ చేసుకుంటున్నారు. 61 లో రిజిష్టర్ అయిన ఈ రెండు లక్షల మందికి ఉద్యోగం కల్పించిందా అంటే కల్పించలేదు. 30 వేల మందికి కల్పించాము అని చెపుతున్నారు. ఆ లెక్కను మనం అంగీకరించినప్పటికి 61 సంవత్సరానికి లక్షకు పైగా నిరుద్యోగులు ఉన్నారు. వీరు రిజిష్టర్ అయినవారు. ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ఏ కుటుంబంలో ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం యంత్రాంగం మూలమూలలకు వెళ్ళి ఏ గ్రామంలో ఏ పట్టణంలో ఏ కార్మికుల మధ్యన, ఏ ఉద్యోగుల మధ్యన ఏ కుటుంబంలో ఎంతమంది ఉన్నారని తీసిన లెక్క కాదు. తమ అంతట తాము ఆశపెట్టుకొని నడిగాపులు కాయడానికి పూనుకొన్నటువంటి మనుష్యులు రిజిష్టర్ చేసుకొన్నట్లయితే 1961 సంవత్సరం అంతానికి 30 వేల మందిమాత్రమే ఉద్యోగంలో ఉన్నారు. అయితే వారు ఎంతకాలం ఉంటున్నారో తెలియదు. అది టెంపరరీ జాబ్ ఏమో తెలియదు. మొత్తానికి చెప్పాలనేటట్లయితే యిది హాస్యాస్పదమైన విధానం. నిరుద్యోగులు అలాగే ఉన్నారని చెప్పవలసి వస్తున్నది. నేను ప్రభుత్వం లెక్కలనే ఆధారం చేసుకొన్నాను. 10 సంవత్సరాల తరువాత 71 లో మూడు లక్షలు పైగా రిజిష్టర్ చేసుకొన్నారు. ఈ మూడు లక్షల మందిలో ఎంతమందికి ప్లేసింగ్స్ పెట్టాము, ఎంతమందికి పనులు ఇచ్చాము, యిచ్చిన పనులు కూడ గుడ్డి పనులే. సగం పనులే ఆ పనుల వివరాలు లేవు. ప్రభుత్వ లెక్కలే తీసుకుంటే 25 వేలు అని లెక్కలు చెపుతున్నాయి. కనుక 10 సంవత్సరాల క్రితం బాగా ఉన్నాను అన్నమాట. ఇందిరాగాంధిగారు లేనప్పుడు బాగా ఉన్నాము అన్నమాట. రోజులు వస్తున్న కొలది, మనం కబుర్లు ఎక్కువ చెపుతున్న కొలది మన ప్రజలయొక్క దుస్థితి చాల భరించరాని పరిస్థితిలో యున్నది, అందుచేత మనకు కనువిప్పుగా ఉండాలి. ప్రజాస్వామిక వ్యవస్థ

రాణించాలి అనేటట్లయితే ప్రజలు మనయందు చూపించిన విశ్వాసం, బాధ్యత నిర్వర్తించాలి అనేటట్లయితే ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలి. 72 లెక్కలు కూడ యింతకంటె తక్కువగానే ఉంటుందని భావిస్తున్నాను, మూడున్నర లక్షలు అని అంచనా వేసుకోవచ్చు. ఇంత దుస్థితి యున్నది. నేను గవర్నమెంటు లెక్కలు చెప్పుతున్నాను. ఇవి మామూలు అంచనాలు తీసుకొన్నట్లయితే వేరే చెప్పనక్కరలేదు. ఇందులో రెండు లక్షల వరకు బాగా చదువుకొన్నవారు, ఇంజనీర్స్, మెకానికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్, ఎలక్ట్రానిక్ గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, ఎమ్. బి. బి. ఎస్. వెయ్యికి పైగా ఉన్నారు. అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్సు, పోస్టు గ్రాడ్యుయేట్సు రెండువేల వరకు ఉన్నారు. డిప్లొమా హోల్డర్స్, మెట్రిక్యులేట్సు, అండర్ గ్రాడ్యుయేట్సు రెండు లక్షల వరకు ఉన్నారు. ఇంకొక లక్ష సామాన్యమైనవారు. ఇన్ని కుటుంబాలు నిత్యం కన్నీరు కారుస్తూ ఉన్నాయి. లక్షల కొలది ఉన్న కార్మికులు, లక్షల కొలది ఉన్న మధ్యతరగతి వారి విషయం వేరే చెప్పనక్కర లేదు. ఈ సమాజంలో ఎందుకు పుట్టామా అని ఏడుస్తూ యున్నారు. వారు కుటుంబాలను పోషించలేక, వారి బిడ్డలను పోషించుకోలేక యమయాతన అనుభవిస్తూ యున్నారన్న మాట. దానినుంచి రక్షించాలి. ఇది నాగరికత ప్రభుత్వం అయినట్లయితే యీ ప్రభుత్వం యీ నిరుద్యోగులకు కనీసభృతి ఏర్పాటుచేయాలని నేను అడుగుతున్నాను. నేను కంప్లీట్‌గా విప్లవాత్మకమైన మార్పులు తీసుకురమ్మనమని అడగడం లేదు. వారికి కనీస జీవితభృతిని ఏర్పాటుచేయమని మాత్రం అడుగుతున్నాను. అది అసాధ్యమైన విషయం కానేకాదు. ఇదేగాక, ఇంకా కొన్ని లక్షలమంది వున్నారు. నేను లేబర్ మినిస్టర్ గారితోకూడ ఆలోచించిన మీదట, సుమారుగా పదిలక్షలకుటుంబాల క్రింద అంచనా వేశాను నేను . . .

కార్మికశాఖ మంత్రి (శ్రీ టి. అంజయ్య) :—రావుగారు మాట్లాడుతున్నారు, ఇది లేబర్ మినిష్టర్‌కు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్‌కు సంబంధం లేదు. ఇండస్ట్రీస్ మినిష్టరుగారు చెప్పాలి, ఎన్ని పరిశ్రమలలో ఎంతమంది ఉద్యోగాలు యివ్వగలిగింది; సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు అవకాశాలు ఏవిధంగా ఏర్పాటుచేసింది, ఆ వివరాలన్నీ వారు యివ్వాలి.

శ్రీ సి.వి.కె. రావు :—నేను లేబర్ మినిష్టర్ తప్పుచేశాడనో, ఇండస్ట్రీస్ మినిష్టర్ తప్పుచేశాడనో వారి బాధ్యత అని చెప్పడం లేదు. ఇది మనందరియొక్క బాధ్యత. శాసనసభపై దీని పూర్తి బాధ్యత ఉంది. ఎందుకంటే— మనకు వోటు చేసినవారు సామాన్యమైన పౌరులు. పదిమంది జనాభాలో నలుగురు ఏ పని పాటలూ లేకుండా, కడుపుమాడేవారు వోటుచేశారు; అది మరచిపోవడానికి వీల్లేదు. కాగితంముక్కతో యిక్కడ రోజుకు 30 రూ.లు సంపాదిస్తున్నారు. ఇకపోతే, మంత్రులు నెలకు వెయ్యిరూపాయిలు సంపాదిస్తున్నారు. ఇది మనందరి

సాధ్యతి, ఈనాడు యిటువంటివి లక్షలకొలది కుటుంబాలు ఉన్నాయి. ఒక చిన్న అంచనా వేశాము — కనీసం గటువంటివి పదిలక్షల కుటుంబాలు వున్నాయని అనుకుంటున్నాను ఎందుకంటే— దీనికి పూర్తిగా ఫినాన్స్ మినిస్టర్ పూను కోవాలి; ఇండస్ట్రీస్ మినిస్టర్ పూనుకోవాలి; ముఖ్యమంత్రిగారు కూడా పూనుకో వలసిన సమస్య యిది ఇది నేను గతసమావేశములోకూడా చర్చించాను. పది లక్షల కుటుంబాలు ఉన్నాయి అనుకుంటున్నాము గత పది లక్షల కుటుంబాలలో కొత్తగా పెళ్లయినవారు యువకులు కూడా ఉన్నారు పది సంవత్సరాలక్రింతట 20 యేళ్ల వ్యక్తికి ఇప్పుడు 30 యేళ్లు వచ్చాయి ఈ అనెంప్లాయ్‌మెంటుకు సంబంధించి వారి ఆధారాలే వారికి నేను చూపిస్తున్నాను కారల్ మార్క్స పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శ చేసేటప్పుడు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు వున్నారు, వారికి సంబంధించిన రిపోర్టు తీసుకొని ముఖ్యంగా చూపించాడు. కాబట్టి, ఇప్పుడు, యీ అనెంప్లాయ్‌మెంటుకు సంబంధించి లేబర్ మినిస్టర్ గారి పుస్తకంలోని లెక్కలనే నేను తీశాను ఈ సమస్య పరిష్కారం కావాలి ఈ శాసనసభ అది చేయవచ్చు ఎందుకంటే యిది అసాధ్యమైనదేమీ కానేకాదు ఇప్పుడు యీ లెక్కల ప్రకారంగా చూసినట్లయితే నేను ఫినాన్స్‌మినిస్టర్ గారితోకూడ చర్చించాను నేను చర్చించినప్పుడు ఇరవై కోట్ల రూపాయిలు యిస్తామని ఆయన అన్నారు. అప్పుడు లేబర్ మినిస్టర్ గారుకూడ ఉన్నారు కుటుంబానికి 20 రూ లు నిరుద్యోగభృతి యిస్తామన్నారు. వారు అన్నదానిని సీరియస్‌గానే నేను తీసుకుంటున్నాను ఇప్పుడు వున్నటువంటి దారిద్ర్యపు పరిస్థితులలో ప్రభుత్వం ఇరవై రూ లు యిచ్చి నప్పటికి కూడా, పది లక్షలు వున్నారని అనుకుంటే, రెండుకోట్లు అవుతుందని అంచనా.

పరిశ్రమలశాఖ మంత్రి (శ్రీ జె. వెంగళరావు) .—ప్రతి మనిషికి రూ. 20 యిస్తామని ఎవరన్నారు ?

శ్రీ సి.వి.కె. రావు :— మీ ఫైనాన్స్ మినిస్టర్. మీరు అబద్ధాలపుట్ట అని నాకు తెలుసు. ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నారు, లేబర్ మినిస్టర్ గారు విన్నారు, వారిని అడగండి. అయితే, ఇంగ్లండువంటి దేశంలో వారిపై ఆధార పడిన భార్య, బిడ్డ – వారికి నిరుద్యోగభృతి, రిలీఫ్, డోల్ ఇవ్వాలనుకున్నప్పుడు తీవ్రంగా చర్చలు జరిగాయి, యిది నలభై యేళ్లక్రిందటి సంగతి, ఆ డోల్, అకృత జ్ఞులకు నరికపోడు అన్నారు ఎందుకు యివ్వాలి ? అని మంత్రులు అంటు న్నారు సోషలిస్టు కూడ్చుని, నిజమే, అది లోకువగానే ఉంటుంది: వని అక్కు లేయుంది కాబట్టి. మెంబర్సు అయిపోయినారు కాబట్టి, మంత్రులు అయిపోయిన నారు కాబట్టి, అయిదు సంవత్సరాలవరకే అది పట్టించుకోవలసిన అవసరంలేదు కాబట్టి, ఆ విధంగానే అంటారు, అయితే, కొంచెం హృదయం కలిగి, వృద్ధులకు, రెండాలని కోరుతున్నాను, ఇరవై రూపాయిలు పరిపోవు. కనీసం ముప్పై రూపాయిలు యివ్వమని నేను సూచిస్తున్నాను. దానివల్ల అయిదుకోట్లు [illegible]

ఇది ఎక్కువ కాదు ఇది చేయవచ్చు ఇది అత్యవసరమైన విషయం, దీనిని యీ సంవత్సరం నుంచే ప్రారంభించాలని చెబుతున్నాను ప్రభుత్వం చాలా సంస్కరణలు చేస్తున్నామని అంటున్నది కాని, యీ ప్రభుత్వంపైన నాకు నమ్మకం లేదు ఇది చిన్న పరీక్ష. ఈ సమస్యను పరిష్కరిస్తే, అలమటించే కుటుంబాలకు చిన్న ఆధారం వస్తుందని హెచ్చరిస్తున్నాను ఎప్పుడూ యీ పరిస్థితి యిలాగే వుండదు, ఇది మారుతుంది ఏ నిరుద్యోగులయితే వున్నారో, ఏ కష్టపడేవారైతే వున్నారో, యీ సమాజానికి సంపదనంతా కలగజేసినవారు-నిత్యం తిండిలేక మలమలమాడుతున్నవారు, సమాజానికి నిత్యం సేవ జేసినవ్వటికీ, భార్యాబిడ్డలను పోషించుకోలేకుండా వున్నవారెవరయితే వున్నారో వారు యీ పరిస్థితిని సరిదిద్దుకుంటారు వారిపై నాకు విశ్వాసం ఉంది ఈ ప్రభుత్వంపై నాకు విశ్వాసం లేదు వారు సరిదిద్దుతారు సమాజంలో ప్రతి మనిషి సుఖంగా వుండేటట్లు, సమాజాన్ని నూతన పంథాలో తీసుకువెడతారు ఆ విశ్వాసం నాకు ఉంది. అది మనం చూడవచ్చు, చూడలేకపోవచ్చు: కాని, మనజాతి చూస్తుందని హెచ్చరిస్తున్నాను అయితే, ఇప్పుడు నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే- ప్రజలు యిచ్చిన డబ్బు మీ చేతుల్లో వుంది, అది మీరు దుర్వినియోగం చేస్తున్నారు, నాకు తెలుసు కాని కనీసమైన యీ నిరుద్యోగభృతిని ఏర్పరచడంవల్ల ఒకవిధమైన సంస్కరణను కలుగజేసినవారవుతారు ఇది అసాధ్యం కాదు ఇటువంటి బిల్లు యిప్పుడు ప్రవేశపెట్టమని నేను కోరుతున్నాను ఫైనాన్స్ మినిష్టర్ గారు రు 20 లు యిస్తామన్నారు, దానికి సాక్ష్యం లేబర్ మినిష్టర్ గారు

శ్రీ టి అంజయ్య :—వారు మాట్లాడేటప్పుడు ఆలోచిస్తామన్నారుగాని యిస్తామనలేదు

శ్రీ సి వి కె రావు —ఆలోచిస్తామంటే బుర్ర పనిచేస్తున్నదన్నమాట. బుర్ర పనిచేసినంతవరకు ఆ మాటకు విలువ యివ్వవచ్చు. అందుచేత, కనీసం యాభై రూపాయిలు చేసినట్లయితే బాగుంటుంది ఆ పద్ధతిలో యీ సవరణకూడ నేను పెట్టవచ్చుననుకుంటాను సవరణ పెడుతున్నాను. ఏమైనప్పటికీ యీ నిరుద్యోగభృతిని ఏర్పాటుచేయాలని నేను కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వి సత్యనారాయణ —అధ్యక్షా, మన ఇండస్ట్రీస్ మినిష్టర్ గారు, లేబర్ మినిష్టరుగారు, పోలీసు మినిష్టరుగారు ముగ్గురూ దీనిని [illegible] బహుశా తప్పనిసరిగా యీ రిజల్యూషన్ కు పాజిటివ్ రెస్పాన్స్ వారిమంచి [illegible] నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా మన మంత్రులుగారి [illegible] రాజ్యాంగం చదివితే తెలుస్తుంది, డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ లో [illegible] డైరెక్షన్ ఉంది మాట్లాడితే ప్రజాస్వామిక సోషలిజం [illegible] వుంటారు ; ప్రజాస్వామిక సోషలిజానికి [illegible] షన్ లో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ లో నిరుద్యోగ [illegible]

డబ్బులేదు అని అంటే ఆ సమస్యల్లో వుండటం సుంపదికాదు. మాకు యివ్వండి, డబ్బు ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలో, ఎవరికి యివ్వాలో మేము చూస్తాం. ఇది కేవలం డబ్బులేదనే యాంగిల్ నుంచి గాకుండా, హ్యూమనిటేరియన్ కన్సిడరేషన్‌తో చూడడం అవసరం. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ అమలు జరిగేటట్లు చూడడం అవసరం. అసలు యీ విద్యావంతులైన నిరుద్యోగులను ఒక భాగంగా, విద్యావంతులుకాని నిరుద్యోగులను మరొక భాగంగా చూడాలి. విద్యావంతులలో అనేకమంది నిరుద్యోగులున్నారు. వారు పదివేలమంది నుంచి ఒకటి రెండు లక్షల రూపాయల వరకూ కూడ ఖర్చు పెట్టుకొని ఎం బి., బి.ఎస్.లుగా ఇంజనీర్సుగా, పోస్టు గ్రాడ్యుయేట్సుగా తయారై టెక్నికల్‌గా దేశానికి సేవ చేయటానికి తయారుగా ఉన్నవారు. వారు పెట్టుబడి పెట్టుకొని దేశ క్షేమకోసం, సేవచేయడం కోసం చదువుకొని ముందుకు వస్తే వారిని వినియోగించుకోలేని దుస్థితిలో భారతదేశ ఆర్థికవిధానం ఉన్నది. ప్రభుత్వం ఎవరినుంచైనా ఒకటి రెండెకరాల భూమి తీసుకుంటే వారికి నష్ట పరిహారం యిస్తుంది. లేకపోతే న్యాయం కాదని. పెద్దవారిని తీసుకుంటే ఎమౌంటు యిస్తామని హామీ యిచ్చినా కూడా సహరించుకోవడం జరిగింది. పది నుంచి లక్ష వేలవరకూ లక్ష రూపాయలవరకు కూడా ఖర్చుపెట్టి చదువుకున్నతరువాత ప్రభుత్వం వారికి ఉద్యోగాలు యివ్వనప్పుడు ఉద్యోగం వచ్చేవరకూ వారు డీమోరలైజు కాకుండా, వారిలో దేశభక్తి భావం నశించి పోకుండా. సమాజంమీద నమ్మకం లేకుండాపోకుండా, యింకొక దృక్పథంనుంచి వారు ఆలోచించకుండా ఉండాలంటే యీ యాస్పెక్టును సీరియస్‌గా తీసుకొని నిరుద్యోగులకూ, వారి కుటుంబాలకూ నిరుద్యోగ భృతి ఇవ్వవలసిన అవసరమున్నదా లేదా అది నేచురల్ జస్టిస్ అవుతుందా కాదా అనేది ఒకసారి వారు ఆలోచించాలని కోరుతున్నాను. గ్రామీణ జనాభాలో చాలామంది తక్కువ చదువుకున్నారు, వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వారియెడలకూడా హ్యూమానిటేరియన్ కన్సిడరేషనుతో చూచి సోషల్ జస్టిస్ సాధించడం కోసం ఆలోచించాలి. కనీసం ఎస్. ఎస్. సి. పాసై పోస్టు గ్రాడ్యుయేట్సువరకూ వున్నవారి విషయంలో 150 రూపాయలు ఇంజనీరుకు, 100 రూపాయలు గ్రాడ్యుయేటుకు, 200 రూపాయలు పోస్టు గ్రాడ్యుయేటుకు అని నిర్ణయించి ఆ విధంగా ఉద్యోగం వచ్చేవరకూయివ్వాలి. క్రిందివారికి 25–30 రూపాయలు ఇవ్వవచ్చు. చదువుకున్న వారు ఆస్తి అమ్ముకొని. ఎంతో పెట్టుబడి పెట్టి చదువుకున్నారు. వారికి ప్రభుత్వం ఉద్యోగాలివ్వలేకపోతున్నది. అటువంటప్పుడు ఆ యాస్పెక్టు ఆలోచించకపోతే యీ సమస్యను పరిష్కారం చేయలేము. సోషలిస్టు తరహా సమాజం అంటున్నారు. సోషలిజం వున్న ఏ దేశాలలోనైనా యీనాడు నిరుద్యోగ సమస్య ఉన్నదా ? సోవియట్ యూనియనుగానీ. తూర్పు యూరప్ దేశాలలోగానీ, చైనాలోగానీ సోషలిజం తమ ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న సోషలిస్టు దేశాలలో ఒక్కచోటనైనా నిరుద్యోగం ఉన్నదేమో చూపమనండి. మనది డెమొక్రాటిక్ సోషలిజం అంటున్నారు కాబట్టి నిరుద్యోగ భృతి యివ్వమనండి. కాపిటలిస్టు దేశాలలో—

ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్సు దేశాలలో కూడా నిరుద్యోగ భృతి ఉన్నది. సోషలిజం వైపు వెడుతున్నామంటున్నారు కాబట్టి యీ నిరుద్యోగ భృతితో ప్రారంభం చేయమని కోరుతున్నాను. ఆస్తులను సమాజపరం చేసేముందు ఎంతో పెట్టుబడి పెట్టుకొని దేశానికి ఉపయోగపడదామని కృషి చేసి ముందుకు వచ్చిన సాంకేతిక మేధావుల యెడల ప్రభుత్వ దృక్పథంలో యీ మార్పు రాకపోతే వారు చెప్పేదాని చేసేదానికీ పొందిక ఉండదు. వారిమీద ప్రజలకు నమ్మకం ఉండదని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రీస్ డెవలప్ అయితేనే గాని చదువుకున్న వారిలోని నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేము అంటే మన దగ్గర ఒకేసారి ఇండస్ట్రీస్ పెట్టే పరిస్థితికూడా లేదుకదా. ప్రతిదానికి డబ్బు కొరత అంటున్నారు. డబ్బు కావాలంటే—ఉన్న వారినుంచి తీసుకొంటే తప్ప యీ దేశం అభివృద్ధికి రాదు. ఉన్నవారు ఉన్నవారుగానే ఉండాలంటే ప్రజలలో సహనం వుండే స్థితిలేదు. సమాజంలో వస్తున్న మార్పులకు ప్రభుత్వం తీసుకున్న పొలిటికల్ డైరెక్షనుకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకొని నిరుద్యోగ సమస్య విషయంలో వారి దృక్పథాన్ని ప్రకటించాలని కోరుతున్నాను. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేసేలోగా యీ నిరుద్యోగులమీద ఆధారపడినవారి కుటుంబాలకు కొంత డబ్బు కేటాయించి వారికి భృతి ఏర్పాటుచేయడం న్యాయరీత్యా రాజ్యాంగ రీత్యా, నేచురల్ జస్టిస్ రీత్యా, సోషల్ జస్టిస్ రీత్యా కూడా కరెక్టు అని యీ నాలుగింటి దృష్ట్యా యీ రిజల్యూషనును ఆమోదించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

**Sri Ch. Parasuram Naidu** :–Mr. Chairman, Sir this problem is not a problem upon which the Opposition can alone claim any monopoly. It is a common problem of the nation. It is a big problem, a gigantic problem, a vast problem, a fundamental problem and a very explosive problem. The problem will have to be looked at in its biggest stride. Unfortunately, with the little knowledge that I have and with the little experience I possess, I say that the Ministry is functioning each in its own department, each is claiming the best expenditure having been incurred, but on the achievement side very little is spoken of and there is want of co-ordination also. No doubt, there is the collective responsibility but the collectivity of thought, the perfection of thinking has not been brought about to really understand the magnitude of the problem. The entire society is in danger; we have a population of 55 crores in India and in Andhra Pradesh, it has become 4½ crores. In the entire country the increase of population is 24%. Every year there is an increase of one crore of population and that brings with it an increase of 1 crore of unemployed people. Barring certain percentage of ladies who do not claim to be employed we can take it that at least 6 crores people will be asking for jobs within another 10 years. My friend Mr. Rao has spoken only of the unemployment in the Employment Exchange Registers, but the unemployment is much vaster. You all know that the unemployment is at least 3½ crores out of the 4½ crores of popu-

lation. How many of the rural people are fully employed in an year. They are only employed fully during the transplantation season or during the cutting season; for the rest of the period they half-employed How many people are living on the streets selling ground-nuts and selling buffalo milk. Look at all these people. So the question of poverty in this country, the question of unemployment inspite of the "Garibi Hatau" slogan is a very persistent one which has to be looked at and solved in all its gigantic strides. But our good frends are finding employment just by way of putting some people in office saying "Let there be 20 more peons in the Tauk or the Samithi office." I was one of the members of the Reforms Committee for the Panchayati Raj and at that time; I said "Why these ladies in the Panchayati Raj, they are not necessary and they are not of any use." Mr. C. Narasimbam who was the Chairman said "Well, where are we to put them; there wilt be unemployment." In this way unemployment cannot be solved. It will be like inflation-adding money into circulation and thereby raising the prices and the rise of prices will have an impact upon industrial production and then stagnation comes in a whirlpool of stagnation and downward trend comes in. Therefore you have to tackle this population problem; without solving that all your 24,000 crores of rupees which you have planned to spend will go waste into the gutters. It is family planning and population control that shall be its objective. But what a poor achievement and a pitiable waste of money. This problem has to be tackled at its base and there shall be a ratio between births and deaths. Otherwtse, I am sure you are inviting revolution. After all by these petty reforms and the socalled land reforms you may be pleased to satisfy about 50 lakhs of people but there are crores of people. You have to answer them· My good friends are suggesting unemployment dole; that may be possible in a small country like England; there are only a million or two million people on the rolls of unemployment. Whereas in this country in such a vast number, I rather prefer that money-put as 20 rupees or 30 rupees, but hundred rupees to be commuted into the employee for the purpose of equal remunerative return. There must be a scheme. All these 25 years we have planless plans. What is required is that you have to strike at the root of the problem.

There are ever so many disadvantages for these petty industries. This Rs. 20 crores may be for the purpose of relief. It can be invested in the cottage industries. We have the song of these Cottage Industries for decades. We have always been thinking politically· This cottage industry has become a them. But there is absolutely nothing if we go to the countryside. That shows poverty of thought· The time of the politicians is generally taken away by way of interest of political onslaughts. But we are free of all that. At least now, your collectivity of thinking can be stirred up to solve this problem and save this country and develop this country. Thank you Sir,

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నిరుద్యోగ సమస్య దేశంలో ఉన్న సమస్యలలో చాలా తీవ్రమైనది. డాక్టర్లుకాని ఇంజినీర్లుకాని గ్రాడ్యుయేట్సుకాని పోస్ట్‌గ్రాడ్యుయేట్సుకాని ట్రైనింగ్ ఐన టీచర్లు, కాని టీచర్లుకాని మొత్తం దేశంలో 40 లక్షల మంది వరకు నిరుద్యోగులున్నారు. మనం సోషలిస్టు పాటరన్ గురించి చెబుతున్నాము. నిరుద్యోగ సమస్య ఎట్లా పరిష్కారం చేయాలి అనేది ప్రశ్న. పెద్ద పరిశ్రమలు పెట్టినప్పుడే నిరుద్యోగం పరిష్కారం అవుతుంది పరిశ్రమల మంత్రిగారు జాగ్రత్తగా వినాలి. మన రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేవు. చదువుకున్న వారు ఉద్యోగాలలో చేరే అవకాశం లేక ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్న వారున్నారు. ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. భగవంతరావుగారు రు. 20 లు ఇస్తాము అన్నారట.

శ్రీ జె. వెంగళరావు :—ఎక్కడ అన్నారు ? అన్నారట అంటే ఎట్లా ? ఇక్కడ సభలో చెప్పారా ? బడ్జెటు ఉపన్యాసంలో చెప్పారా ? ఎక్కడ !

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వెంగళరావుగారు భయపడనక్కరలేదు. మీరు అన్నా అనకపోయినా, ఎవరు అన్నా అనకపోయినా, నిరుద్యోగులకు డోల్స్ ఇవ్వాలికదా. ఇతర దేశాలలో ఇంతగా నిరుద్యోగ సమస్య లేదు. ఇంత జనాభా కూడా లేదు. ప్రభుత్వానికి కష్టం అనిపించినా దీనిని కూడా ఆలోచించాలి. పెద్ద పరిశ్రమలు రాష్ట్రంలో వచ్చేవరకు ఈ సమస్యను పరిష్కారం చేయలేము. డాక్టరు కావాలంటే ఎంత ధనం ఖర్చుచేయాలి ? ఆరు సంవత్సరాలు చదివాడంటే ఎంత కాలం, ధనం ఖర్చు అవుతుందో ఆలోచించండి. అంత ఖర్చు చేసి చదువుకుని పనిపాటలు లేకుండా ఉన్నవారు ఎంతోమంది ఉన్నారు. రైతులు, కూలీలు కేటగరీ వేరుగా ఉంది. బ్లాక్‌మనీ బైటకు రావడంలేదు. దానిని రాబట్టి పరిశ్రమలు ఓపెన్ చేయండి. ఉద్యోగం దొరికే వరకు ప్రతిమనిషికి రూ. 50 లైనా నిరుద్యోగ డోల్ ఇవ్వాలని కోరుతున్నాను. నిరుద్యోగులు పెరుగుతుంటే వారే పెద్ద సమస్యగా అవుతారు. నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri A. Sriramulu (Eluru) :—Mr. Deputy Speaker Sir, the most striking feature of two decades of planning and development is the alarming growth of unemployment in this country. According to the calculations of our Planning Commission by the time we complete our Fourth Five Year Plan, we shall have a staggering figure of 15 million unemployed persons in this country. Then the question arises as to what is the concept of planning? What is it we have been able to do over the past two decades? If the Planning Commission and the rulers never took this important aspect of employment into consideration, what is the utility of planning, investing so much money over the past twenty years is a very pertinent point It is not a question of doling out charities to unemployed persons. It is an economic necessity. If millions and millions of people are to be kept idle, how should we increase the national cake? If the Government is not prepared to employ them for productive activity, there is

absolutely no possibility of increasing production, no possibility of increasing the national cake and all talk of socialism would body down to hypocracy, a deliberate lie on the part of the people who have been ruling this country uninterruptedly for the last 25 years.

Sri J. Vengal Rao :--Not only for the past 25 years but also another 25 years they will rule.

